అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
గురువారం 27 ఏప్రిల్ 2023





అభివృద్ధిని చూసి చేరికలు : ఎమ్మెల్యే గండ్ర



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని రాజుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలుసాని బాపూరావు, ప్రధాన కార్యదర్శి మునిపాక సూరయ్యలు ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా, పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజ్జెల రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అకాల వర్షాల్లో టార్పాలిన్‌లు ఏవి ?

కొనుగోలు కేంద్రాల్లో తడుస్తున్న ధాన్యం

రైతుల దైన్యం.. సరైన వసతులు లేని దుస్థితి





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ధర్మసాగర్ మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రం ఆరంభ శూరత్వంగానే మిగిలి పోయింది. గత శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ప్రారంభించినా గత వారం రోజులుగా రైతులు ధాన్యం తీసుకొచ్చి ఆరబెడుతున్నా, ఆ ధాన్యాన్ని తూకం వేసి మిల్లర్లకు తరలించాల్సివుండగా, తరలించకపోవడంతో గత మూడు రోజులుగా కేంద్రంలో తడుస్తున్న ధాన్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వర్షానికి తడవడం, ఉదయాన్నే రైతులు ఆ ధాన్యాన్ని ఆరబెట్టడమే సరిపోతుంది. సరైన టార్పలిన్‌లను సైతం అధికార యంత్రాంగం పంపిణీ చేయలేదు. రోజుకు ఒక్కోపరదాకు రూ.30-రూ.50 అద్దెతో రైతులు తెచ్చుకొని ధాన్యాన్ని తడవకుండా కాపాడుకుంటున్న దైన్యస్థితి.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరైన వసతులు లేక రైతులు తీవ్ర వ్యయప్రయాసాలకు గురవుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పలిన్‌లు, గన్నీస్ సంచులు, తాగునీరు, ప్యాడీ క్లీనర్లు, ఎలక్ట్రానిక్ వెయింగ్ మిషన్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించిన అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో మాత్రం ఏర్పాటు చేయడంలో విఫలమైంది. బుధవారం 'నవతెలంగాణ' హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలకేంద్రంలోని సొసైటీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించింది. ఈ కేంద్రంలో నేటికీ వర్షపు నీరు నిలిచివుంది. ఐకెపి కొనుగోలు కేంద్రంలోనూ వర్షపు నీరునిలిచి వుండడం గమనార్హం. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టడానికి తీవ్రంగా శ్రమిస్తున్న రైతులు కనిపించారు. టార్పలిన్‌లు అధికారులు పంపిణీ చేయలేదని, సొంత ఖర్చులతోఏర్పాటు చేసుకున్నట్లుచెప్పారు. వారం రోజులుగా ధాన్యం తెచ్చితంటాలు పడుతున్నా మిల్ల ర్లను ఖ రారు చేయకపోవడంతో కాంటాలుపెట్టడం లేదు. దీంతో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ధాన్యం నిత్యం తడుస్తుండడంతో వాటిని ఆరబెట్టడానికి రైతులు తంటాలు పడుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులను కల్పించడంలో అధికారయంత్రాంగం ఘోరంగా విఫలమైంది. వడగండ్ల వర్షాలు, అకాల వర్షాలు కురుస్తాయని తెలిసీ కూడా అధికారులు కొనుగోలు కేంద్రాల్లో టార్పలిన్‌లు అందించడంలో నిర్లక్ష్యం వహించడం విమర్శలకు తావిచ్చింది. వాతావరణశాఖ నాలుగురోజుల పాటు వడగండ్ల వర్షాలుంటాయని ప్రకటించినా అధికారులు అప్రమత్తం కాకపోవడం రైతులకు శాపంగా మారింది.

హన్మకొండ జిల్లాధర్మసాగర్ మండలకేంద్రంలో ధర్మసాగర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ప్రారంభించిన కొనుగోలు కేంద్రాన్ని గత శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ప్రారంభించారు. నాటినుండి నేటివరకు వారం రోజు లుగా రైతులు తమధాన్యాన్ని తీసుకువచ్చి కేంద్రంలో ఎండలకు ఆరబెట్టి కాంటాలకు సమాయత్తమవుతున్నా కాంటాలు పెట్టలేదు. ఈ సొసైటీ నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఏ మిల్లర్‌కు పంపాలో కేటాయించకపోవడంతో గత వారం రోజులుగా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం నిలిచిపోయింది. ఈలోపు వడగండ్ల వర్షాలు వరుసగా కురుస్తుండడంతో రాత్రి వర్షానికి ధాన్యం తడవడం, ఉదయం నుండి సాయంత్రం వరకు తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టడమే రైతులకు సరిపోతుంది.


టార్పాలిన్‌లు ఏవీ..?

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యం తడవకుండా టార్పలిన్‌లను అధికార యంత్రాంగం పంపిణీ చేయాల్సివుండగా, నేటికీ పంపిణీ చేయలేదు. దీంతో రైతులే టార్పలిన్‌లను (పరదాలు) అద్దెకు తీసుకువచ్చి ధాన్యాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఒక్కో టార్పలిన్‌కు రోజుకు రూ.30-రూ.50ల మేరకు అద్దెకు తెచ్చుకుంటున్న దుస్థితి వుంది. ధర్మసాగర్ మండలకేంద్రంలో బుధవారం 'నవతెలంగాణ' సందర్శించిన సందర్భంలో సొసైటీ కొనుగోలు కేంద్రంలో, ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో వర్షపు నీరు నిలిచివుండడం గమనించింది.

మిల్లర్ల కేటాయింపులో తీవ్ర జాప్యం

ధర్మసాగర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో జరుగుతున్న జాప్యానికి ఇక్కడి ధాన్యాన్ని ఏ మిల్లుకు తరలించాలో నిర్ణయించడంలో తీవ్ర జాప్యం జరిగింది. దీంతో గతవారం రోజులుగా సుమారు 50 మంది రైతుల ధాన్యం కొనుగోలుకేంద్రంలో వుంది. గతవారం రోజులుగా ఇక్కడ కాంటాలు పెట్టకపోవడం గమనార్హం. వారం రోజులుగా రైతులు పడిగాపులు పడుతున్న పరిస్థితి వుంది.

మిల్లులు కేటాయించలే : తోకల నర్సింహారెడ్డి, రైతు



ఇక్కడ కొన్న ధాన్యం ఏ మిల్లుకు పంపాలో ఆ మిల్లులను కేటాయించలే.. అందుకే కాంటాలయితలేవ్.. వారం రోజులైతానయ్.. వర్షాలకు తడుస్తానయ్.. ఎండలకు ఎండబెడుతానం.. ఇప్పటికీ కాంటాలయితలేవ్.. ఏంచేయాలో అర్థమైతలే దు.. ఈ కేంద్రం నుండి ఒక్కలారీ లోడుకూడా మిల్లుకు పంపలే.. ఇప్పటి వరకు మూడుసార్లు వర్షాలకు ధాన్యం తడిసినయ్..

టార్పలిన్‌లు ఇయ్యలే.. : మానుక రాజు, రైతు


వడగండ్ల వర్షాలొస్తయని తెలుసు అయినా టార్పలిన్‌లు ఇయ్యలే.. మీరే తెచ్చుకోవాలని చెప్పింద్రు.. వర్షాల కు గత మూడురోజులుగా ధాన్యం తడుస్తనేవున్నయ్.. పగలు ఎండకు ఎండబెడుతానం.. రాత్రి వర్షాలకు తడుస్తానయ్.. కాంటాలు లేటు చేసినా కొద్ది ధాన్యం తడిసి పాడుకాబట్టే.. టార్పాలిన్‌లను రోజుకు రూ.50లతో టార్పలిన్‌ను అద్దెకు తెచ్చి తడవకుండా కాపాడుకునే ప్రయత్నం చేస్తానం..

ఈసారి నష్టమే..: ఓర్సు సారయ్య, రైతు




ఈసారి వర్షాలతోపాటు మోగిపురుగు వచ్చి ధాన్యం దిగుబడి తగ్గిందని బాధపడుతాంటే ఈ పాడు వడగండ్ల వర్షాలతో ధాన్యం తడిసి నష్టాలబారినపడ్డం. వారంరోజులైన కాంటాలు పెట్టలే. మిల్లులు కేటాయించలేదన్నరు.. పరదలు కిరాయికి తెచ్చి కప్పుతానం.. 3 ఎకరాల్లో కోతలు పూర్తిచేసి ధాన్యం ఇక్కడికి తెచ్చినం.. మరో 3ఎకరాలు (కౌలుకు)లలో కోతలు పూర్తి చేయలే.. ఈ అకాల వర్షాలతో ధాన్యం పొలంలోనే సగం రాలిపోయింది.

పగలు ఆరుతానయ్.. రాత్రి తడుస్తానయ్.. : బంక పార్వతి



వారం రోజుల నుండి ఇక్కడనే ఆర పెట్టినం.. మూడ్రోజుల నుండి పగలు వడ్లు ఆరుతానయ్.. రాత్రి వర్షానికి తడుస్తానయ్.. పొద్దటి నుండి సాయంత్రం వరకు వడ్లు ఆరుబెట్టుడే సరిపోతాంది. ఈసారి వడ్లమ్మితే వచ్చే డబ్బులు కూలోళ్లకు, పెట్టుబడికే ఈసారి వచ్చే డబ్బులు సరిపోయేట్టున్నయ్..10 పరదాలు అరువు తెచ్చి తడువకుండా పెడుతానం.. అయినా తడుసానయ్..

10 టార్పలిన్‌లు వచ్చినయ్.. : వంశీ, సొసైటీ కేంద్రం ఇంఛార్జి



కేంద్రం ప్రారంభం కాకముందే రైతులు ఇక్కడ ధాన్యం ఆరబోసుకున్నరు.. 10 టార్పలిన్‌లు ఇచ్చింద్రు.. 50టార్పలిన్‌లు (పరదాలు) కావాలని ఇండెంట్ పెట్టినం.. 10 వస్తే, వాటిని రైతులకిచ్చినం..నిన్ననే మిల్లులు కేటాయించింద్రు.. సాయంత్రం నుండి కాంటాలు పెడుతం.. ప్యాడీ క్లీనర్ ఒక్కటే వుంది.

రైతులు ఆందోళన చెందవద్దు : కలెక్టర్

పంట నష్టం అంచనాలను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-కమలాపూర్

రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని అంబాల, శ్రీరాములపల్లె, గూడూరు గ్రామాల్లో పర్యటించారు. అనంతరం ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడారు. అధికారులు మండలంలో నష్టపోయిన పంట వివరాలను అంచనా వేస్తున్నారని రైతులు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సమగ్ర పంట పరిశీలనచేసిన అనంతరం నష్టపోయిన ప్రతీ రైతు కుటుంబానికి ప్రభుత్వ పక్షాన నష్టపరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రాబోయే రోజులలో వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు పలుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్ షీట్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి దామోదర్, తహశీల్దార్ రాణి, ఎంపీడీవో పల్లవి, వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేది ఎప్పుడు ?




నవతెలంగాణ-మట్టెవాడ

అకాల వడగండ్ల వర్షాలతో రైతాంగం అతలాకుతులమై ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారని ప్రభుత్వం ప్రకటించిన ఎకరాకు రూ.10వేలు నేటికీ అందించక పోవడం విడ్డూరంగా ఉందని తక్షణమే పరిహారాన్ని అందించాలని సామాజిక ఆర్థిక విశ్లేషకులు ప్రొఫెసర్ మరింగంటి యాదగిరాచార్యులు, ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ ఏఐకేఎంఎస్ జిల్లా నాయకుడు రాచర్ల బాలరాజు అన్నారు. బుధవారం ఏఐకెఎఫ్, ఏఐకేఎంఎస్, తెలంగాణ రైతు సంఘం, ఇతర ప్రజాసంఘాల సంయుక్త సమావేశం సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మార్చి, ఏప్రిల్ నెలలో కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానలతో రైతులు వేసిన పంటలు చేతికి వచ్చే దశలో పూర్తిగా దెబ్బతిని రైతాంగం తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి పర్యటించి ఎకరాకు రూ.10వేలు సహాయం అందిస్తామని ప్రకటించి నెలరోజులు దాటినా ఇంతవరకు ఏ ఒక్క రైతుకు అందించకపోవడం సిగ్గుచేటన్నారు. కానీ సహాయం అందిస్తున్నట్లు ప్రచార ఆర్భాటాన్ని చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇంకోవైపు రైతులు కోల్పోయిన పంటల నష్టపరిహారాన్ని అందించే బీమాపథకాన్ని రాష్ట్రంలో అమలు చేయకపోవడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దోబూచులాటే కారణమన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచార ఆర్భాటాన్నిమాని చిత్తశుద్ధితో రైతాంగాన్ని ఆదుకునేచర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎఫ్ రాష్ట్ర నాయకులు ఎన్‌రెడ్డి హంసారెడ్డి, వివిధ రైతు ప్రజా సంఘాల నాయకులు నర్ర ప్రతాప్ కంకణాల మల్లికార్జున్ కందికొండ కుమారస్వామి, గూడ సురేష్ , ఇనుముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బేవరేజస్ హమాలీలను పర్మినెంట్ చేయాలి


సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బేవరేజెస్ హమాలీలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 29న హైదరాబాద్‌లోని రాష్ట్ర లేబర్ కార్యాలయం ముందూ జరిగే ధర్నాలో హమాలీలు అందరు పాల్గొనాలని ఆల్‌హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండలోని గుండ్ల సింగారంలో గల బేవరేజెస్ రాంపూర్ ఐఎంఎల్ డిపోల్లో ఛలో హైదరాబాద్‌కు సంబంధించి న పోస్టర్లు కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో రాగుల రమేష్ మాట్లాడుతూ. హమాలీలకు 50 కేజీలకు మించిన బరువును నిషేధించాలని, పనిగంటలు, పని భద్రత, గుర్తింపు కార్డులు, కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం, పెన్షన్ వంటి చట్ట బద్ధ హక్కులు కల్పించాలని, ఐకేపీ హమాలీలకు ప్రభుత్వమే బిల్లులు చెల్లించాలని ప్రమాదబీమా, ఆరోగ్య భీమా కల్పించాలన్నారు ప్రభుత్వ గోదాం లో పని చేసే హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇల్లు నిర్మంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షలు మంది వివిధ రకాల ప్రభుత్వ, ప్రైవేట్ పరిశ్రమలలో పని చేసే హమాలీలు పనీ చేస్తూ కోట్లాది రూపాయల ఆదాయాన్ని తెస్తున్న కానీ హమాలీల సంక్షేమం గురించి పట్టి పట్టనట్లు పాలకులు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ గోదాములలో పనిచేస్తున్న ఎఫ్సిఐ బేవరేజెస్ ఎలక్ట్రిసిటీ స్టోర్ మార్కెట్లు సివిల్ సప్లై గోదాములలో పనిచేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు నాయకులు కే మహేందర్ ఎం సంపత్ కరుణాకర్ ధనంజయ లడ్డు బి దేవేందర్, కే. చందు, బి, రాజు, బి. రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత స్థాయికి ఎదగాలి : ఎమ్మెల్యే నరేందర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. బుధవారం కాశిబుగ్గలోని కెవిఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన స్టాండర్డ్ పబ్లిక్ స్కూల్ 37వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నరేందర్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశిబుగ్గ ప్రాంతంలో గత 37ఏళ్లుగా వేలాదిమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఘనత స్టాండర్డ్ పబ్లిక్ స్కూల్ కే దక్కుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ వహించి విద్యాబుద్ధులు, మంచి ఒరవడిని నేర్పించాలని కోరారు. కాగా వార్షికోత్సవ సందర్భంగా చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా విన్యాసాలు చూపరులను ఆకటుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ క్రిష్ణాకర్‌రాజు, ప్రముఖ సైకాలజిస్ట్ రమాదేవి, కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, ఓని స్వర్ణలత భాస్కర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేష్ బాబు, వివేకానంద విద్య కేంద్ర ప్రతినిధి విష్ణు, ఇండియన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ గోవింద రాజులు, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, ప్రముఖ వ్యాపారవేత్త మహమ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్



నవతెలంగాణ-ఐనవోలు

రైతు సంక్షేమమే లక్ష్యంగా, రైతును రాజును చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. నందనం రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో నందనం, రాంనగర్, రెడ్డిపాలెం గ్రామాల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల కోసం ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ సీఎం కేసీఆర్ దేశానికే ఆదర్శనంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. రైతుబంధు, రైతుభీమా, 24 గంటల ఉచిత విద్యుత్ అందించడంతో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిం దని తెలిపారు. రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన దాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. గ్రేడ్-ఎ క్వింటాలు 2,060, సాధారణ రకం గ్రేడ్-బి క్వింటాలు 2,040 చొప్పున కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసిబి చైర్మన్ మార్నెని రవీందర్ రావు, జడ్పి వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, నందనం సొసైటి వైస్ చైర్మన్ తక్కళ్లపల్లి చందర్ రావు, సర్పంచులు యాకర మంజులయాదగిరి,బోయినపల్లి శ్రీనివాస్, శ్యామల బాలరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, వ్యవసాయశాఖ అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కోరం లేక మండల సభ వాయిదా

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండల ప్రాదేశిక సభ్యులు హాజరు కాకపోవడంతో కోరం లేక మండల సభ వాయిదా వేసినట్లు ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యులు హాజరుకాకపోవడంతో, మండల సభను వాయిదా వేసి, అతి త్వరలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కష్ణమూర్తి తెలిపారు.

రైలు నుండి జారిపడి యువకుడు మృతి

నవతెలంగాణ-కాజీపేట

ప్రమాదవశాత్తు రైలు నుండి జారిపడి యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలో చోటుచేసుకుంది. కాజీపేట జీఆర్పి ఎస్సై సిహెచ్ పరశురాములు తెలిపిన పూర్తి వివరాల మేరకు విశాఖపట్నం-కాచిగూడ రైలు నుండి ప్రమాదవశాత్తు జారిపడి యువకుడు మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు మంగర శివనాగు (21) తూర్పుగోదావరి జిల్లా జగన్నాథపురం గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. మృతుడు 2022 జూన్ నుండి కాజీపేట ఎలక్ట్రికల్ లోకోషెడ్‌లో అప్రెంటిస్ ట్రైనీస్‌గా పనిచేస్తున్నారని, మంగళవారం రాజమండ్రిలో విశాఖపట్నం-కాచిగూడ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కి కాజీపేట వరకు ప్రయాణిస్తుండగా ఆదివారం ఉదయం 7గంటలకు కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలో మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నిరుపేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం : దాస్యం



నవతెలంగాణ-కాజీపేట

సంక్షేమం,అభివృద్ధితో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలుస్తోందనీ ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ భాస్కర్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజీపేట ఏఆర్‌ఆర్‌నగర్ గుడిసెప్రాంతాలలో వినయభాస్కర్ బుధవారం పలు శాఖల అధికారు లతో కలిసి పర్యటించారు. అనంతరం ప్రజల సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వే సుకొని నివసిస్తున్న ప్రాంతాల్లో పర్యటించడం జరి గిందని నిరుపేదలకు గూడు నీడ కల్పించాలనే ము ఖ్యమంత్రి కేసీఆర్ జీవో నెం.58ను ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. గుడిసెవాసుల 40 ఏళ్ల నిరీక్షణను కేసీఆర్ నెరవేర్చారు, అవగాహన లేక చాలా మంది గుడిసెవాసుల దరఖాస్తు చేసుకోవడం లేదనీ క్షేత్ర స్థాయిలో నిరుపేదలకు అవగాహన కల్పించేందుకే గుడిసెవాసుల ప్రాంతాల్లో పర్యటించడం జరిగిందన్నారు. 75 సంవత్సరాలు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పాలించినా నిరుపేదలను పట్టించుకోలేదని, రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కెసిఆర్ నిరుపేదలకు భద్రత భరోసా కల్పిస్తున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికి 58 జీవో పట్టాలను అందించడమే లక్ష్యంగా పేద ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. నిరుపేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసుచందర్, తహసిల్దార్ కిరణ్, రాజ్‌కుమార్, గిరిధవార్లు దశరథ రామిరెడ్డి, సురేందర్, ప్రసాద్, కార్పొరేటర్లు సంకు నార్సింగ్, ఏనుగుల మానస రాంప్రసాద్, డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజు, రంజిత్, సుగుణాకర్ రెడ్డి, సమద్, నాయకులు నార్ల గిరి రమేష్, సుంచు అశోక్, పాము రాజేష్, గబ్బెట శ్రీనివాస్, సోనీ, మహమ్మద్, సర్వర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వాలు : భట్టి




నవతెలంగాణ-ధర్మసాగర్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తున్నారని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. 41 వ రోజు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా విలేకరుల సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిర ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎల్పీ నేతలు బట్టి విక్రమార్క పాల్గొనగా విశిష్ట అతిథులుగా వి. హనుమంతరావు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మత రాజకీయాల్లోనూ రెచ్చగొడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అరచేతులు వైకుంఠం చూపిస్తూ ప్రజలను మభ్యపెడుతూ కుటుంబ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు చేసింది ఏమీ లేక, అనేక సంక్షేమ పథకాలను ఇస్తున్నట్లు బ్రహ్మ పెడుతూ ప్రజల పై అధిక భారాన్ని మోపి వారి నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు విషయాలను అర్థం చేసుకోలేక అయోమయ పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆరోపించారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని మళ్ళించడం రాష్ట్రంలోనే నాయకుల పరిపాలనకు అద్దం పడుతుందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం వాళ్ల కుటుంబ ప్రయోజనాల కోసమే చేసింది తప్ప, ఆ నీటి ద్వారా 10 ఎకరాల పారిన పాపానలేదని తెలిపారు. వారు ఖర్చు చేసిన ప్రతిపైసా ప్రతి పౌరునిపై పడుతుందని విషితపరిచారు.

వీరు పాలనలో ప్రజల కోరికిందేమీ లేదని ప్రజలందరూ దీనిని ఈ పీపుల్స్ మార్చులో పాదయాత్రలో వినతులతో వివరించడం ప్రత్యక్షంగా రైతులు పడుతున్న కష్ట, నష్టాలను చూస్తున్నామని అన్నారు. రైతు రాజ్యం ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమని ప్రజలు గుర్తిస్తున్నారని, వివిధ పార్టీలలో భ్రమ పడుతున్న ప్రజలు కూడా దీనిని గమనించి, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి ఇందిరమ్మ రాజ్యాన్ని తేవాలని ఈ సందర్భంగాకోరారు. ఈ కార్యక్రమంలో నాయిని రాజేందర్ రెడ్డి, గంగారపు అమత రావు, గుర్రపు ప్రసాద్, రోండి రాజు యాదవ్,కొలిపాక వనమాల,పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు



నవతెలంగాణ-మట్టెవాడ

పుట్టబోయే బిడ్డ ఎవరైనా సమానంగా ఆదరించే మంచిగుణం అందరిలో ఉండాలని, స్కానింగ్ సెంటర్‌లు, నర్సింగ్ హోంలకు వచ్చే గర్భిణీ స్త్రీలకు వారి బంధువులకు ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి కౌన్సెలింగ్ నిర్వహించాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.సాంబశివరావు సూచించారు. బుదవారం హనుమకొండ లోని అపర్ణ నర్సింగ్ హోంను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లకు వచ్చే గర్భిణి స్త్రీల విషయంలో వైద్యులు స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు బాధ్యతాయుతంగా నడుచుకోవాలని అన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ పూర్తి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని . సాధారణ ప్రసవలను ఎక్కువగా జరిగేలా చూడాలన్నారు. రికార్డులను రెండు సంవత్సరాలు పాటు భద్రపరచాలన్నారు అలాగే అవగాహన బోర్డులను అందరికీ కనిపించే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. పిసి పిఎన్‌డిటి, ఎం టి పి చట్టం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు.

గర్భస్థలింగ పిండనిర్ధారణ చట్టాన్ని అతిక్రమించినట్లు తేలితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీలో ఆయనతో పాటు జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్ రెడ్డి, డిప్యూటీ డెమో కె. ప్రసాద్ లు పాల్గొన్నారు.

స్వరాజ్య పాదయాత్రను విజయవంతం చేయాలి

డీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూరెల్ల రమేష్



నవతెలంగాణ- హన్మకొండ

తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల మంది బీసీ ఎస్సీ,ఎస్టీ,మైనారిటీల రాజ్య స్థాపనకై చేపట్టిన పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలని దళిత శక్తి ప్రోగ్రాం రాష్ట్ర కార్యదర్శి పూరెల్ల రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం డీఎస్పీ ఆధ్వర్యంలో వరంగల్ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేసామని 2022 మార్చ్ 15న నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో 1 సభతో ప్రారంభమైన స్వరాజ్య పాదయాత్ర స్వధర్మం, స్వశక్తి ,స్వరాజ్యం కోసం ఈ సుదీర్ఘ కాలినడక సాగుతూ ప్రజల్లో జీవిస్తూ లక్షలాదిమంది పీడిత ప్రజలని కలుసుకుంటూ 3000 గ్రామాలు, 300 మండలాలు , 33 జిల్లాలు దాటి 412 రోజులు పదివేల కిలోమీటర్ల సుదీర్ఘ కాలినడకగా ఈనెల 30 వరకు పూర్తి చేసుకుని హైదరాబాదులోని ఎల్బీనగర్ కాన్సిరాం రణస్థలం సరూర్నగర్ క్రీడామైతనంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ లోకి ప్రవేశించి మార్గదర్శకం చేసిన ఈ పాదయాత్ర ముగుస్తుందన్నారు. కావున ఈ భారీ బహిరంగ సభకు పదివేల మంది బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు గోల్కొండ రాజేష్ మహారాజ్ జిల్లా ఉపాధ్యక్షులు రాకేష్ మహారాజ్ ,జిల్లా నాయకులు కుమారస్వామి మహారాజ్, రవీందర్ మహారాజ్, రాహుల్ మహారాజ్ ,ఏసోబు మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

అనునిత్యం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
జయశంకర్ భూపాలపల్లి
గురువారం 27 ఏప్రిల్ 2023







రూ.2.50 లక్షల ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని దుబ్బపేట గ్రామానికి చెందిన అజ్మీరా సమ్మయ్య నాయక్ అనారోగ్యంతో ఇటీవల నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంథని నియోజకవర్గ టిఆర్ ఎస్ పార్టీ ఇంఛార్జి పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ కు తెలుపగా ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2,50,000 లక్షల ఎల్‌ఓసిని బుధవారం జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్ తనయుడు యువనాయకుడు పుట్ట శ్రీహర్ష్ అందజేశారు.



కుంట్లంటు క్వారీ భూములను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామం బల్లాపూర్ శివారులో కుంట్లంటూ ఇసుక క్వారీని బుధవారం పరిశీలించిన జాయింట్ కలెక్టర్ స్వర్ణలత క్వారీకి భూములు ఇచ్చిన రైతులు గత 15 రోజుల నుండి ఆందోళనలు చేస్తూ అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడంతో జాయింట్ కలెక్టర్ భూముల వద్దకు వచ్చి రైతులతో మాట్లాడారు రైతులు రెండు సంవత్సరాల నుంచి లీజు డబ్బులు ఇవ్వాలని జాయింట్ కలెక్టర్కు తెలుపగా వారం రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఆమె వెంటరు తహశీల్దార్ పీ మాధవిటీఎస్ఎండిసి పిఓటీఎస్ఎండిసిపిఓతారక్ రెడ్డి మద్దులపల్లి రైతులు ఉన్నారు.

సమస్యలు పరిష్కారానికే అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్

నవతెలంగాణ-గణపురం

రైతుల భూ సమస్యలు పరిష్కారం కోసమే జిల్లా న్యాయసేవ సంస్థ ఆధ్వర్యంలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేసి నట్లు జిల్లా సెషన్‌జడ్జి నారాయణ బాబు, సీనియర్ సివిల్ జడ్జి జయరాంరెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి రాం చందర్‌రావు అన్నారు. బుధవారం మం డల కేంద్రంలోని రైతువేదిక భవనంలో అగ్రిలీగల్ ఎయిడ్‌క్లినిక్‌ను ప్రారంభించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అగ్రిలీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా రైతులకు సంభందించిన భూమి సమస్యలు, వ్యవసాయనికి సంభందించిన సమస్యలు తెలుపవచ్చునన్నారు. తద్వారా సమస్యలు పరిష్యరించుకోవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, ఆదులపురం శ్రీనివాస్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, పి.ఆనందరావు, జనరల్ సెక్రటరీ బార్అసోసిషన్, పి సతీష్‌కుమార్, తహసిల్దార్ సతీష్ కుమార్, ఏఓ డి.ఐలయ్య, సొసైటీ చైర్మన్ పోరె డ్డి పూర్ణచంద్రారెడ్డి, ఎంపీటీసీ శివశంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్

నవతెలంగాణ-భూపాలపల్లి



ఈనెల 30న హైదరాబాదులోని సరూర్నగర్ లో జరిగే దళిత శక్తి ప్రోగ్రాం భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని దళిత శక్తి ప్రోగ్రాం జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గడ్డమీద 3 కోట్ల మంది బీసీ,ఎస్సీ,ఎస్టీల రాజ్య స్థాపనకై డాక్టర్ విశారదన్ మహరాజ్, వారితో 30 మంది బృంద సభ్యులతో చేస్తున్న 10వేల కిలోమీటర్ల స్వరాజ పాదయాత్ర మార్చి 15 2022 లో నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో ప్రారంభ సభ ప్రారంభించుకుని స్వధర్మంతో స్వశక్తితో 33 జిల్లాలు 3 వందల మండలాలు 3 వేల గ్రామాల నుండి నడుస్తూ నడుస్తూ 412 రోజులు పూర్తిచేసుకుంటు హైదరాబాద్ మహానగరంలో పాదయాత్ర జరుగుతుందన్నారు. పాదయాత్ర ఏప్రిల్ 30న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం ఓపెన్ గ్రౌండ్స్‌లో లక్షలాదిమంది బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ ప్రజలతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తూ ముగుస్తుందన్నారు. 90 శాతం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజలకు వారి కన్నీటి, కష్టాలకు ఆ వేదికపై శాశ్వత పరిష్కారం డాక్టర్ విశారదన్ మహరాజ్ ప్రకటించబోతున్నారన్నారు. కావున జిల్లా నుండి ప్రజలు 10వేల మందిగా తరలి వెళ్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ ,జిల్లా కార్యదర్శి చిట్యాల శ్రీనివాస్, కుమారస్వామి మహాముత్తారం మండలాధ్యక్షుడు హరీష్, భూపాలపల్లి టౌన్ కన్వీనర్ మహర్షి, దశరథ్, శివ, పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

నవతెలంగాణ-కాటారం

యాసాంగిలో రైతుల పండించిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులు ఇబ్బందులు తొలగించాలని కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య డిమాండ్ చేశారు. బుధవారం రేగుల గూడెం, ధన్వాడ గ్రామలలో ఎంపీపీ సమ్మయ్య పర్యటించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ వరి ధాన్యాన్ని కోసి రైతులు కళ్ళల్లో అరబోసుకొని 20 రోజులు అవుతున్న ప్రభుత్వ కొనుగోలు ప్రారంభించకపోవడం బాధాకరమని అన్నారు. రైతును రాజు చేస్తానన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోకపోవడం తో అకాల వర్షాలకు వరి ధాన్యం దెబ్బతిని కొండ తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, జిల్లా యంత్రాంగం రైతుల పట్ల స్పందించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఆత్మీయ సమ్మేళనాలు పార్టీ ఆవిర్భావ వేడుకలు టికెట్ కేటాయింపు పై ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేకపోవడం వారి నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. జాయింట్ కలెక్టర్, సివిల్‌సప్లై అధికారులు, మార్కెటింగ్ శాఖ అధికారులు వెంటనే స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి మిల్లర్లతో లారీ యజమానియాలతో మీటింగ్ ఏర్పాటు చేసి వెంటనే ప్రారంభించాలని. ఎంపీపీ సమయం వెంట శంకరంపల్లి సర్పంచ్ అంగజాల అశోక్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు జి శివ సాయి కష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ రావు, వంశవర్ధన్, అశోక్, కొమురయ్య, నారాయణ, సాగర్ తదితరులు ఉన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎడ్లపల్లి గ్రామ బాధితులకు మండల బిఆర్ఎస్ నాయకులు అందజేశారు. దుబాసి శ్రీకాంత్‌కు రూ.13వేలు, బోగే దుర్గ రూ.15వేల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి,మండల నాయకులు వాల యాదగిరి రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు పంతకానీ వెంకట్ రాజు,మండల సోషల్ మీడియా ఇంచార్జీ అక్కినవెని సుమన్ , వార్డు సభ్యులు తోట స్వరూప రమేష్, ఆక్కినవెని రాధ శ్రీనివాస్ , గ్రామ యూత్ అధ్యక్షులు తొకల సమ్మయ్య, నాయకులు పంతకని సురేష్, చెన్నవెని తిరుపతి, ఇంఢ్ల మహేందర్, శివ సారయ్య, మంథని బుచ్చయ్య, కొంతం తిరుపతి, లవుడియ రవి, కుక్కల రాజబాబు పాల్గొన్నారు.

షర్మిల దీక్షకు కిషన్ మద్దతు

నవతెలంగాణ-భూపాలపల్లి



వైయస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వా లని టీఎస్పీఎస్సీలో జరిగిన అక్రమాలపై సిట్ విచారణ వేగవంతం చేయాలని హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాచౌక్ లో వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిల బుధవారం నిరాహార దీక్ష చేయడం జరిగింది. ఈ దీక్షకు భూపాల పల్లి జిల్లా నిరుద్యోగుల పక్షాన జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ షర్మిలను కలిసి మ ద్దతు తెలిపారు. ఆయన వెంట వరంగల్ జిల్లా అధ్యక్షుడు నాడెం శాంతి కుమార్ జిల్లా నాయకులు కృష్ణ,సదయ్య,మధుకర్,రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లీం సోదరులను కలిసిన ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని మస్జిద్ నందు ఏర్పాటు చేసిన ముస్లిం సోదరీ సోదరుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో భూపాలపల్లి శాసన సభ సభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొని మాట్లాడారు. ముస్లింల సమస్యలు పరిష్కారానికై తన వంతు కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పొలుసాని లక్ష్మీ నరసింహారావు. సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్ర రెడ్డి. సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్. ఎంపిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్. చెల్పూర్ సర్పంచ్ నడిపల్లి మధుసూదన్ రావు. ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మోతే కరుణాకర్ రెడ్డి. నాయకులు పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీపై అవగాహన

నవ తెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో బుధవారం రెండో విడత గొర్రెల పంపిణీ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఎంపీపీ కావటి రజిత రవీందర్. అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి డి ఆర్ డి ఓ పురుషోత్తం హాజరై మాట్లాడారు రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి డాక్టర్ లెక్కల అరుంధతి .సర్పంచులు ఎంపీటీసీలు యాదవ సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామాభివృద్ధి పనులను పకడ్బంధీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

గ్రామ పంచాయతీలలో చేపట్టే అభివద్ధి పనులను నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, నూతన ఇంటి నిర్మాణ అనుమతుల, అక్రమ కట్టడాలు తదితర అంశాలపై మండల పంచాయతీ అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే ప్రతీఅభివృద్ధి పనికి సంబంధించి నిర్దేశించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ప్రతి అభివృద్ధి పనికి సంబంధించి గ్రామ సభలో తీర్మానం తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. గ్రామసభలో చేసే తీర్మానాలపై గ్రామంలో ఉన్న ఓటర్లలో కనీసం 33శాతం సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని కొన్ని గ్రామ పంచాయతీల పరిధిలో అక్రమనిర్మాణాలు జరుగుతున్నట్లు సమాచారం అందుతుందని, సంబంధిత ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి ఈఅంశాలపై అప్రమత్తంగా ఉంటూ వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా సంరక్షించాలని, అసైన్డ్ భూములు విక్రయం జరగవద్దని, చట్టం ప్రకారం అసైన్డ్ భూములు కొనుగోలు చేసిన వారికి ఇతర పట్టా భూములు ఉండవద్దని, ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు.జిల్లాలో నూతన ఇంటి నిర్మాణానికి అనుమతులు విషయంలో నిబంధనలు పాటించాలని దరఖాస్తుదారులకు సకాలంలో పారదర్శకంగా అనుమతులు జారీచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వానికి గ్రామపంచాయతీకి తగిన విధంగా ఆదాయం సమకూరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీలలో చేపట్టే అభివృద్ధి పనులు మొదలు పెట్టడానికి ముందు గూగుల్ షీట్ ప్రొఫార్మ ఏర్పాటు చేసి అందులో నమోదు చేసి సమాచారం అందించి అనుమతులు పొందాలన్నారు. గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత పెంచే విధంగా వినియోగించే ట్రాక్టర్ల నిర్వహణ, రుణ కిస్తీల చెల్లింపు వివరాలు కలెక్టర్ తెలుసుకున్నారు.

జిల్లాలో 11 గ్రామ పంచాయతీలు ట్రాక్టర్ల రుణ కిస్తీలు సకాలంలో చెల్లించడం లేదని, ఆ గ్రామాలు సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని గ్రామపంచాయతీలలో మిషన్ భగీరథ నీటిసరఫరా జరుగుతుందని, గ్రామాలో అనవసరంగా మోటర్ మరమ్మత్తు ఖర్చులు చేస్తున్నారని, అనవసరమైన ఖర్చులు నివారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామపంచాయతీలలో సిసి చార్జీల అంశం పెండింగ్లో లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివద్ధి పనులలో నాణ్యత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యత ప్రమాణాలు తనిఖీ చేయాలని, ప్రభుత్వం నిధులు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ టీఎస్ దివా కర, డిపిఓ. ఆశలత, డిఎల్‌పిఓ సుధీర్‌కుమార్, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతకు తిలోదకాలు



- కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం.... లబ్ధిదారులకు శాపం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఇండ్లు నిర్మించాలని మండలంలోని కొన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసింది మండల వ్యాప్తంగా ఏ గ్రామంలోను నేటికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తికాలేదు మండలంలోని జూకల్ గ్రామంలో 75ఇండ్లు మంజూరు కాగా దళితులకు 38 బీసీలకు 37 మంజూరయ్యాయి. ఐదుసంవత్సరాల నుండి నిర్మాణం చేపట్టకపోవడంతో గ్రామస్తులంతా కలిసి స్థానిక సర్పంచ్‌తో మాట్లాడి కాంట్రాక్టర్‌కు అప్ప చెప్పడం జరిగిందని తెలిపారు. నాణ్యతతో కడతానని అదనంగా లబ్దిదారుల వద్ద నుండి కాంట్రాక్టరుకు ఒక ఇంటికి రూ. 90 వేలు ఇవ్వడం జరిగిందని తెలిపారు అయినప్పటికీ నాసిరకంగా నాణ్యత లేకుండా నిర్మాణం చేస్తున్నాడని గ్రామానికి చెందిన లబ్దిదారులు పోచంపల్లి రవీందర్ ఆరోపించారు ప్రభుత్వం ఇచ్చే డబ్బులు కాకుండా తమ వద్ద అక్రమంగా రూ.90వేలు వసూలు చేశారని ఆరోపించారు. తాము డబ్బులు ఇచ్చినప్పటికీ తమ మాటలు పట్టించుకోకుండా నాసిరకంగా నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్ మైలారం చందుపై చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా లబ్దిదారులు పోచంపల్లి రవీందర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు నిర్మాణం చేసే పిల్లర్లును నాణ్యత లేకుండా నిర్మాణం చేశాడని తెలిపారు సిమెంటు కాంక్రీట్ సరిగ్గా వాడకపోవడంతో డస్ట్ఎక్కువ కలపడం వల్ల నిర్మించిన కొన్ని రోజులకే పిల్లర్లు బిచ్చులు బిచ్చులుగా ఊడుతూ చిన్నపాటి దెబ్బకి పూర్తిగా కూలి రాలిపోతున్నాయి అని పేర్కొన్నారు.

ఇలాగే నిర్మాణం చేస్తే కొన్ని రోజులకే ఇండ్లు కూలిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం నిర్మాణం చేపట్టే ఇండ్లు నాణ్యత లేకుండా నిర్మిస్తున్న కాంట్రాక్టర్ పై వెంటనే చర్య తీసుకోవాలన్నారు ఇలానే నిర్మాణం చేపడితే తమ ఇండ్లు నిర్మించిన కొద్ది రోజులకే కూలిపోవడం ఖాయమని లబ్దిదారులు లబోదిబోమంటున్నారు వెంటనే జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే స్పందించి నిర్మాణం చేపడుతున్న తమ ఇండ్లను పర్యవేక్షించాలని కోరారు.

మే మాసంలో కలెక్టరేట్ నిర్మాణం పూర్తి చేయాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో నిర్మిస్తున్న సమీకత కలెక్టరేట్ భవనం మే నెలాఖరు నాటికి పూర్తి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సంబంధిత అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా తో కలిసి ఎమ్మెల్యే నిర్మాణం అవుతున్న సమీకత కలెక్టరేట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమీకత కలెక్టరేట్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే, నిధులకు సమస్యలు లేనందున పనులలో వేగం పెంచాలని, అవసరమైన మేర అదనపు కార్మికులను ఏర్పాటు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. మే నెలాఖరు వరకు పనులు పూర్తి చేస్తే జూన్ లేదా జూలై మాసంలో సీఎం కేసీఆర్ సమయం తీసుకుని ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల పై ప్రతి వారం సమీక్ష సమావేశం నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సకాలంలో పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

కలెక్టరేట్ భవన నిర్మాణ పనులలో విద్యుత్ వైరింగ్ పనులు ఆడియో విజువల్ పనులు, పైప్లైన్ పనులు ఇతర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టరేట్ సమీపంలో రోడ్డు వాస్తు సమస్య పరిష్కారం కోసం త్వరలో వాస్తు కన్సల్టెన్ ను పిలిపించి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా మాట్లాడుతూ 15 ఎకరాలలో 59 కోట్ల 45 లక్షల వేముతో ప్రభుత్వం సమీకత కలెక్టరేట్ భవన నిర్మాణం చేపట్టిందని, ప్రస్తుతం దాదాపు 80శాతం పైగా పనులు పూర్తయ్యాయని, మే నెలాఖరు నాటికి పెండింగ్ ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేసి సన్నద్ధం చేసేందుకు పకడ్బందీ కార్యాచరణ అమలు చేస్తామని తెలిపారు. సమీకత కలెక్టరేట్ నిర్మాణ పనుల పర్యవేక్షణకు ఒక ప్రత్యేక అధికారిని నియమించిప్రతిరోజు పనుల పురోగతిపై పర్యవేక్షణ చేస్తామని, చిన్నచిన్న సమస్యలు ఏవైనా ఉంటే తన దష్టికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో దివ్యంగుల కో. ఓపరేటివ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ వాసు దేవరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట్రాణి సిద్ధు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి రమేష్, ఆర్‌అండ్‌బి ఎస్ఈ ఏ.నాగేందర్‌రావు, ఈఈ వెంకటేశ్వరరావు, డిఈ రమేష్, కాంట్రాక్టర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హైబ్రిడ్ వరి .. చేతికందేనా మరి ?



నవతెలంగాణ-మల్హర్‌రావు

ఆడ మగ హైబ్రిడ్‌సాగుచేసిన రైతులను అకాల వర్షాలు వెంటాడు తున్నాయి. సాధారణ వరికంటే హైబ్రిడ్ కాలపరిమితి ఎక్కువ కావడంతో కోతలకు మరో వారం పట్టనుంది.అయితే రెండురోజులుగా అకాలచిరుజల్లులు,ఈదురు బీభత్సం సృష్టించడంతో రైతులకు కంటిమీద కునుకు లేకుండా పోతుంది. సాధారణ వరితో పోలిస్తే పెట్టుబడి రెండింతలు కావడంతో కలవరపడుతున్నారు. మండల వ్యాప్తంగా ఆడ మగ 3,450 ఎకరాల్లో సాగు చేసినట్లుగా తెలుస్తోంది. మగ వరి కోతలు చేపడుతున్నప్పటికి ఆడ వరి కోతలు ఇంకా ప్రారంభం కాలేదు. ప్రస్తుతం చేలో బేరుకులు తీసే పనిలో రైతులు ఉన్నారు.

చిరు జల్లులకే నేలరాలుతున్న గింజలు-ఆందోళనలో రైతులు

మగ వడ్లను కంపెనీలు తీసుకోవు..

మగ వడ్లను కంపెనీలు కొనుగోలు చేయవు.ఆడ వడ్లను మాత్రమే తీసుకుంటాయి.మగ వడ్లను రైతులు ప్రయివేటుగా అమ్ముకోవాలసిందే.ఆడ వడ్లు చిరు జల్లులకే నెలరాలే స్వభావం ఉండటంతో అకాల వర్షాలు కొనసాగితే రైతులు తీవ్రంగా నష్టపోనున్నారు.ఈ నెల 28 వరకు వర్షాలు వస్తాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

రూ.40 వేల నుంచి రూ.50 వేల పెట్టుబడి..

సాధారణ వరి సాగు చేస్తే ఎకరాకు రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు, ఆడ ఆగ సాగు చేస్తే ఎకరాకు రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు పెట్టుబడి అవుతుంది.ఎకరం నాటు హైబ్రిడ్ కు 20 మంది, సాధారణ వరి 12 మంది కూలీలతో నాటు పూర్తి చేస్తారు.మండలంలో తాడిచెర్ల, మల్లారం,ఎడ్లపల్లి, రుద్రారం,కొయ్యూర్,ఆన్ సాన్ పల్లి, పెద్దతూండ్ల గ్రామాల్లో ఎక్కువగా హైబ్రిడ్ సాగు చేశారు.

20 శాతం నెలరాలిన గింజలు...

ఎకరాకు 14 క్వింటాళ్ల నుంచి 16 క్వింటాళ్లు దిగుబడి వస్తోందని ఆశించిన రైతులు మంగళ, బుధ వారాలు కురిసిన చిరు జల్లులు, ఈదురు గాలులతో నిరాశే మిగిలిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.8 క్వింటాళ్ల నుంచి 10 క్వింటాళు మాత్రమే దిగుబడి వస్తోందని పెట్టుబడులు మీద పడనున్నాయని రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

కంటివెలుగు ప్రారంభించిన సర్పంచ్

నవతెలంగాణ- కాటారం

మండలంలోని జాదురావుపేటలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం సర్పంచ్ ఆత్మకూరి రాజయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జాదురాపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఉన్న 18 ఏళ్ల నిండిన యువత అందరూ పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బతుకమ్మ ఎల్లయ్య, కంటి వెలుగు ఇంచార్జ్ రామ్మూర్తి, మధు, కార్యదర్శి శివకుమార్, వార్డు సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నాసిరంగా ఇళ్ల నిర్మాణాలు : బీజేపీ

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ ప్రభుత్వం నిర్మాణం చేస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నాణ్యత లేకుండా నాసిరకంగా నిర్మాణం చేస్తున్నారని బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆరోపించారు బుధవారం మండలంలోని జూకల్ గ్రామంలో చేపడుతున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్దిదారులతో కలిసి ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్ తమ ఇష్టారా జ్యంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మాణం చేస్తున్నారని తెలిపారు.కాంట్రాక్టర్లు తమ ఇష్టారాజ్యంగా నిర్మాణం చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారని వారు ప్రశ్నించారు వెంటనే సంబంధిత జిల్లా కలెక్ట ర్ స్పందించి కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల పనులు కట్టుదిట్టంగా పూర్తి చేయాలి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



నవతెలంగాణ-భూపాలపల్లి

నిబంధనల ప్రకారం నిర్దేశించిన ఎన్నికల పనులు కట్టుదిట్టంగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి. రవికిరణ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ లతో ఓటర్ జాబితా, పి.ఎస్.ఈ ఎంట్రీ ధవీకరణ, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ, తదితర అంశాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారుల నియమించేందుకు ప్రతిపాదనలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం, నిర్దేశించిన నమూనా లో 3 రోజులో పంపాలని ఆయన తెలిపారు. జూన్ మాసంలో ఈ.వి.ఎం, వి.వి.ప్యాట్ల ఎఫ్.ఎల్.సి నిర్వహించాలని, రాజకీయ పార్టీలకు ముందస్తు సమాచారం అందించి వీడియో రికార్డింగ్ నిర్వహిస్తూ ఎఫ్.ఎల్.సి పూర్తి చేయాలని అన్నారు. ఎఫ్.ఎల్.సి నిర్వహణ అవసరమైన సామాగ్రిని తీసుకునేందుకు ప్రతి జిల్లా నుంచి నోడల్ అధికారి ని నియమించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం ఉద్యోగులకు, సిబ్బంది శిక్షణ అందించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి మాస్టర్ ట్రయినర్ల నియామక ప్రతిపాదనలు ఏప్రిల్ నెలాఖరు వరకు అందించాలని అన్నారు. ఫోటో సిమిలర్ ఎంట్రీ కింద తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలన, ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలిన పురోగతి పై జిల్లాల వారీగా ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించి, మినెట్స్ ను ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఆయన సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఏప్రిల్ 01 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పిస్తూ సప్లిమెంటరీ ఓటరు జాబితా విడుదల చేయాలని, జిల్లా వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఓటరు గా నమోదు చేయాలని ఆయన తెలిపారు.జిల్లాలో గత అనుభవాలు దష్టిలో ఉంచుకుని ఓటింగ్ తక్కువ నమోదయిన ప్రాంతాల్లో ఓటరు ప్రాముఖ్యత కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహించేందుకు ప్రణాళిక తయారు చేసుకోవాలని, జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో స్వీప్ యాక్టివిటిస్ కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. స్వీప్ యాక్టివిటిస్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారి నియామకం చేయాలని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో ఎన్నికల వ్యవస్థ పై అనుమానాలు సష్టించే విధంగా సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు ప్రచారాలు సకాలంలో తిప్పికోట్టె విధంగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో సోషల్ మీడియా బందాలను నియమించాలని అన్నారు. గరుడ యాప్ లో ప్రతి బూత్ స్థాయి అధికారి తప్పనిసరిగా లాగిన్ అయ్యేలా ఈ.ఆర్.ఓ లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఆర్‌డిఓ శ్రీనివాస్ సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జెన్కో సీఎస్ఆర్ ద్వారా రూ.1కోటి మంజూరు

మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

భూపాలపల్లి జిల్లా కలెక్టర్, చిప్ ప్లానింగ్ అధికారి సహకారంతో మల్హర్ ,కాటారం మండలాలకు టిఎస్ జెన్కో సిఎస్ఆర్ నిధుల నుంచి రూ.1కోటి మంజురైనట్లుగా జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు మండల కేంద్రమైన తాడిచెర్లలో ఆర్వో వాటర్ ప్లాంట్ నిర్మానానికి రూ. 20 లక్షలు. మోడల్ బస్టాండ్ నిర్మాణం కోసం రూ.10 లక్షలు మంజూరైట్లుగా చెప్పారు.కాటారం మండలంలో సెంట్రల్ లైటింగ్స్ ధన్వాడలో మెయిన్ రోడ్డు వద్ద రూ. 20 లక్షలు, అంబేద్కర్ విగ్రహం నుండి మంథని రోడ్డుకు వైపుకు విత్ డివైడర్ తో -రూ.20 లక్షలు, అలాగే రూ.30 లక్షలతో కొయ్యూరు, బయ్యారం , గంగారం,మల్లంపల్లి గ్రామాల్లో సీసీరోడ్లు, చింతకానిలో మాడల్ బస్టాండ్ కు నిధులు మంజూరైనట్లుగా వెల్లడించారు.నిధులు మంజూరుకు కషి చేసిన ఎమ్మెల్యే శ్రీదర్ బాబుకు మండల ఎంపిపి మల్హర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, భూపాలపల్లి జిల్లా ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలిపారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-చిట్యాల


ప్రభుత్వ ఆదేశాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని సీఐ వేణు చందర్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని చైన్ పాక గ్రామ శివారులో వాహన తనిఖీ చేయుచుండగా కాల్వపల్లి వైపు నుండి వస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లు ను ఆపి పరిశీలించగా ఎలాంటి అనుమతి పత్రాలు లేవని తెలిసింది దీంతో అక్రమంగా తరలిస్తున్నా ట్రాక్టర్ల ను స్వాధీనపరచుకొని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గుర్రం కష్ణ ప్రసాద్ తెలిపారు. వారి వివరాలు పరిశీలించగా మండలంలోని గిద్దె ముత్తారం తండాకు చెందిన1 భూక్య రాజ నాయక్, 2) హాట్కర్ రాకేష్ అందుకు తండా 3) బాయి రమణ కుమార్ గిద్ద ముత్తారం అని తెలుపగా వ్యక్తులను అదుపులోకి తీసుకొని, ట్రాక్టర్లను స్వాధీన పరచుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఈ తనిఖీల్లో సీఐ వేణు చందర్ తో పాటు ఎస్సై గుర్రం కష్ణ ప్రసాద్ కానిస్టేబుల్ సిద్ధార్థ, లాల్ సింగ్ పాల్గొన్నారు.

వర్షానికి తడిసి ముద్దైన వరి ధాన్యం

నవతెలంగాణ-చిట్యాల

మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షం కారణంగా రైతులు ఆరబోసిన వరిధాన్యం వర్షానికి తడిసి ముద్దైందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. చిట్యాల మండలంలో గత రాత్రి కురిసిన వర్షానికి గత పది రోజుల క్రితం రైతులు ఆరబోసిన వారి ధాన్యం వర్షానికి పూర్తిగా తడిసి ముద్దయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు కట్టగాని రామచందర్ ఆకుల సాంబయ్య మాట్లాడుతూ గత పది రోజుల క్రితం మార్కెట్ యార్డులో తమ వరిధాన్యాన్ని ఆరబోశామని తెలిపారు. ఇప్పటివరకు కొనుగోలు చేసేందుకు అధికారులు ఎవరు రాలేదని తమ గోడు వెళ్ళబుచ్చారు అధికారులు పాలకులు పట్టించుకున్న నాథుడే లేడని తెలిపారు. రాత్రి కురిసిన వర్షానికి ధాన్యంపై పట్టాలు కప్పినప్పటికీ వర్షానికి తమ వరి ధాన్యం నేలపాలు అయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అకాల వర్షంతో తమకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. రైతు కొట్టగొని రాంచందర్ మాట్లాడుతూ గత పది రోజుల క్రితం వరి ధాన్యాన్ని మార్కెట్ యార్డులో ఆర్యవైశ్యమని తెలిపారు ఇప్పటివరకు కొనుగోలు చేయడం కోసం అధికారులు ఎవరూ రాలేదని వాపోయారు వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తడిసిన వరి ధాన్యమైన కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.




అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక


3
జనగామ, మహబూబాబాద్, ములుగు
గురువారం 27.04.2023

చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ లో బుడియా బాపు సీత్యా నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం తాహసిల్దార్ రమేష్, ఎంపీడీవో చలపతిరావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెంటాల బుచ్చిరెడ్డి, వనం రామారావు, వాసిరెడ్డి మన్మధరావు, పట్టాభి రామయ్య, కొండూరి రవి, బానోత్ నవీన్, మేకల రాజు, ఎలమర్తి వెంకటేశ్వర్లు, కళింగ రెడ్డి, కైరంకొండా గణేష్, గోధుల శివరాం, నందగిరి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల కార్డెన్‌సెర్చ్



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని గోవిందాపురం, జంగు తండా గ్రామాలలో బుధవారం ఉదయం గూడూరు సిఐ యాసిన్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్‌సెర్చ్‌లో గ్రామాల్లోని ప్రతి ఇల్లు సోదాలు నిర్వహించగా మద్యం బాటిళ్ల, నల్లబెల్లం,పట్టిక, గుడుంబా, స్వాధీనం చేసుకొని పదిహేను వందల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. అలాగే 16 ద్విచక్ర వాహనాలకు సరైన పత్రాలు లేకపోవడంతో సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ యాసిన్ మాట్లాడుతూ ప్రజలకు అవగాహన పెంపొందించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎస్ఐలు రాణా ప్రతాప్, దిలీప్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలను తిప్పి కొట్టాలి

సీఐటీయూ మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూరు

కార్మిక హక్కుల చట్టాలను నిర్వీర్యం చేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలను తిప్పి కొట్టి... కార్మిక దినోత్సవం మేడే ఉద్యమ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ తొర్రూరు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో మార్బుల్స్ వర్కర్స్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ మార్బుల్ వర్కర్స్ అందరికీ చట్ట ప్రకారం లేబర్ కార్యాలయం నుండి లేబర్ కార్డులు మంజూరు చేసి, ప్రమాదానికి గురైన కార్మికులందరికీ బీమా వర్తింప చేయాలని కోరారు. లేబర్ కార్యాలయం నుండి మంజూరయ్యే బీమాను ఆ కండిషన్... ఈ కండిషన్ల పేరుతో కార్యాలయాల చుట్టూ తిప్పు కోకుండా ప్రతి కార్మికుడికి ప్రమాద బీమా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను నిర్వీర్యం చేయకుండా కార్మికుల కోసం కార్మిక బోర్డుకు అధిక నిధులు పెంచి కార్మికులను ఆదుకోవాలన్నారు. ప్రతి కార్మికుడి కి ప్రమాద బీమాతో పాటు ఉచిత వైద్యం అందించే దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. కార్మిక దినోత్సవం మేడేను వాడవాడనా జరుపుకొని జయప్రదం చేయాలని శ్రీనివాస్ మార్బుల్స్ వర్కర్స్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, పండిత్ శర్మ, రాములు, యాకూబ్, సాయి, పాష, ముస్తఫా, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఎకరాకు యాభై వేల నష్టపరిహారం ఇవ్వాలి



నవతెలంగాణ-లింగాలఘనపురం

పంట నష్టపోయిన రైతులను పంటలకు నష్టాలను యుద్ధ ప్రాతిపదికన వెంటనే సర్వే చేసి ఎకరాకు 50 వేలు ఇవ్వాలి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగలపల్లి జనార్దన్ డిమాండ్ చేశారు.మండలంలోని నెల్లుట్ల గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు సర్వే చేసి యుద్ధ ప్రాతిపదికన నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. నిన్నసాయంత్రం అకాల వర్షాలతో చేతికోచిన పంటలు నేల పాలైయ్యాయి. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫీషర్స్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా పిట్టల రాజు

నవతెలంగాణ-లింగాలఘనపురం

కాంగ్రెస్ పార్టీ ఫీషర్స్ మండల అధ్యక్షుడిగా కొత్తపల్లి గ్రామనికి చెందిన పిట్టల రాజును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు సాయి నియామక పత్రాన్ని జారీ చేయగా బుధవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఇందిర అందజేశారు. నమ్మకంతో మండల అధ్యక్షుడు భాధ్యతను అప్పగించిన వారికి సహకరించిన మండల, జిల్లా, రాష్ట్ర నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా శ్రీలతారెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం

కాంగ్రెస్ పార్టీ మహిళ మండల అధ్యక్షురాలిగా మండల కేంద్రానికి చెందిన బుట్టేడ్డి శ్రీలతరెడ్డిని నియమిస్తూ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర నియామక పత్రం బుధవారం నియోజకవర్గ ఇంచార్జి ఇందిర చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. తన పై నమ్మకంతో మండల స్థాయి భాధ్యత అప్పగించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి నుంచి బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్, యూత్ రాష్ట్ర కార్యదర్శి దీలిప్ రెడ్డి, సుజాత, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన పంటలు పరిశీలించిన హుస్సేన్ నాయక్

నవతెలంగాణ-గూడూరు

అకాల వర్షంతో మండలంలోని నష్టపోయిన పంటలను బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోతు హుస్సేన్ నాయక్ బుధవారం పరిశీలించారు. గూడూరు మండలంలో బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు వల్లకొండ యాకయ్య ఆధ్వర్యంలో పంటపొలాలకు పరిశీలించి రైతులను కలిసి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోతు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రతిసారి మోసం చేస్తుందని,ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన సీఎం రైతులకు నష్టపరిహారం అందిస్తామని చెప్పి ఎప్పటి వరకు ఎటువంటి నష్టపరిహారం చెల్లించకపోవడం చాలా బాధాకరం అని, నిజంగా కెసిఆర్‌కి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా నష్ట పరిహారం చెల్లించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెల్పూరి వెంకన్న, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రాంబాబు,జిల్లా సీనియర్ నాయకులు మెరుగు మల్లయ్య గౌడ్, నాగరాజు, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి భానోత్ భాస్కర్, మండల అధికార ప్రతినిధి బోడ శరత్, వాంకుడోత్ శ్రీను, వెంకన్న, సుమన్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సరైన వసతులు కల్పించాలి

ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి



నవతెలంగాణ-పెద్దవంగర

ఉపాధి పనుల కూలీలకు నీరు, నీడ, మందులు అందుబాటులో ఉండేలా చూడడంతో పాటుగా, వేసవిని తట్టుకునేలా సరైన వసతులు కల్పించాలని ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలో కొనసాగుతున్న 'ఉపాధి హామీ పనులపై' ఎంపీఓ సత్యనారాయణతో కలిసిసమీక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి సమయంలో సమయపాలన పాటించి రోజుకు సుమారు 4గంటలు పని చేయాలన్నారు. ఈ విధంగా పని చేయించడం ద్వారా రోజువారి వేతనం 272 రూపాయలు జమ అవుతుందని చెప్పారు. వేసవి దృష్ట్యా అందుబాటులో త్రాగు నీరు తప్పనిసరిగా ఉండాలన్నారు. కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలన్నారు. గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఈసీ సురేష్, టీఏలు యాకయ్య, సుమన్, ఫీల్డ్ అసిస్టెంట్లు మహేష్, హరీష్, శ్రీనివాస్, విజయ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

సాంకేతిక 'సర్వేను' సద్వినియోగం చేసుకోవాలి

తహసీల్దార్ రమేష్ బాబు, ఎస్సై రాజు

నవతెలంగాణ-పెద్దవంగర

సాంకేతికతతో కూడిన 'సర్వేను' రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ రమేష్ బాబు అన్నారు. పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన కందుల బుచ్చన్నకు చెందిన 'డిఫరెన్షియల్ జీపీఎస్' భూ సర్వే డిజిటల్ యంత్రాన్ని బుధవారం స్థానిక ఎస్సై రాజు తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డీజీపీఎస్ పద్ధతిలో భూములు సర్వే చేయాలంటే అందులో కీలకమైన బేస్‌ను ఒకచోట అమర్చి, రోవర్ అనే మరో పరికరం సహాయంతో సర్వే చేస్తారని తెలిపారు. సర్వేయర్ రైతు భూమి సరిహద్దుల చుట్టూ తిరుగుతూ రిమోట్‌ను క్లిక్ చేయడం ద్వారా ఆ సరిహద్దుల రికార్డులన్నీ పక్కాగా నమోదు అవుతాయన్నారు. డీజీపీఎస్ సర్వేతో భూములను సులభంగా, వేగంగా, ఖచ్చితంగా కొలువచ్చునని తెలిపారు. కొండలు,దట్టమైన అడవిప్రాంతాల్లోను అక్షాంశాలు, రేఖాంశాలను పక్కాగా కొలిచి, మ్యాపింగ్ ఇవ్వడానికి ఈ డిజిటల్ సర్వే ఎంతో ఉపకరిస్తుందని పేర్కొన్నారు. యువత స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించుకోవాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సన్మార్గం వైపు ప్రయాణించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కందుల సుమాంజలి, మాన్విక్ తేజ్, అద్విత, చంద్రమ్మ, మహేంద్ర, జ్యోతి, మానస, సురేష్, వేణు, కృష్ణ, ప్రవీణ్, అనిల్, సాయి, రాజేష్, ఎల్లయ్య, రైతులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఏకపక్ష నిర్ణయాలకు వ్యతిరేకంగా....

కౌన్సిలర్ల నిరసన

ప్రతీ వార్డుకు కోటి రూపాయలు నిధులివ్వాలి - కౌన్సిలర్లను అవమానించడం సమంజసం కాదు - మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీ జోక్యం చేసుకోవాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన కౌన్సిలర్లను ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అవమానించేలా వ్యవహరిస్తూ వార్డుఅభివృద్ధి పనుల కేటాయింపులో ప్రోటోకాల్ పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించడంసమంజసంకాదని మానుకోట మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడరు వెన్నం లక్ష్మారెడ్డి, సిపిఎం ఫ్లోర్ లీడర్ సూర్లపు సోమయ్య, సిపిఐ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి, టిఆర్ఎస్ కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్ విమర్శించారు. ఎమ్మెల్యే వైఖరికి నిరసనగా బుధవారం మానుకోట మున్సిపల్ కార్యాలయం ముందు టెంట్‌వేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజలకు సేవ చేయాలని వార్డులకు సంక్షేమ అభివృద్ధి పథకాలు అందించాలని ఎంతో ఆశతో రాజకీయాలకు వచ్చేమని, ఎన్నికైన గత మూడున్నర ఏండ్లగా నిధులు లేక అభివృద్ధి పనులు చేయలేక ప్రజలకు ముఖం చూపలేక నానా అవస్థలు పడుతున్నామన్నారు. జిల్లా కేంద్రమైన మహబూబాబాద్ పట్టణం అన్ని రంగాలుగా వెనుకబడిపోయిందఅన్నారు. మానుకోట అభివృద్ధి చేయడం కోసం మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీంద్రరావు ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఒత్తిడి మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ మానుకోటకు కలెక్టరేట్ భవన సముదాయం ప్రారంభోత్సవానికివచ్చిన సందర్భంలో మానుకోట పట్టణ అభివృద్ధి కోసం 50 కోట్లు కేటాయించారన్నారు. అదే సభలో కెసిఆర్ ఈ నిధులను ఎంపీ, ఎమ్మెల్యే మంత్రి కలెక్టర్ సమన్వయంతో కౌన్సిలర్ల ఆధ్వర్యంలో చేపట్టాలని సూచించారని తెలిపారు. మానుకోట మున్సిపాలిటీలో 36 వార్డులు ఉండగా ఒక వార్డు కోటి రూపాయలు ఇచ్చిన ఇంకా 14 కోట్లు మిగులుతాయి అన్నారు. అలా కాకుండా ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఏకపక్షంగా కేవలం ఒక్కొక్క వార్డుకు 50 లక్షలు మాత్రమే కేటాయించారని ఆ నిధులను కూడా కౌన్సిలర్ల జోక్యం లేకుండా కౌన్సిలర్లను పిలవకుండా కౌన్సిలర్ల ప్రతి ప్రతిపాదన పట్టించుకోకుండ ప్రజల చైత్యారానికి గురైన వారిని ఓడిపోయిన వారిని ఇతర గ్రామాలకు చెందిన వారిని తీసుకొచ్చి మానుకోట వార్డులలో పనులు కేటాయించడం ఎంపిక చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. నిత్యం ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటూ ప్రజల సాధకబాదకాలు పట్టించుకున్న కౌన్సిలర్‌లను విస్మరించి ప్రోటాకాల్ పట్టించుకోకుండా అనామకులు సూచించిన అవసరం లేని చోట పనులు ఎంపిక చేయడం సమంజసం కాదన్నారు. మున్సిపల్ చైర్మన్ అధికారులు కమిషనర్ కూడా పనుల ఎంపికలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ



పనుల ఎంపికకు మంత్రి, కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, కౌన్సిలర్ కూర్చుని ఎంపిక చేయాల్సి ఉండగా ఎవరికి సంబంధం లేకుండా వ్యక్తిగతంగా పనులు నిర్ణయించడం కౌన్సిలర్లను అవమానించడం కాదా అని ప్రశ్నించారు. ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన డబ్బులను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సంక్షేమ పథకాలకు ఇస్తున్నాడని అది ఎమ్మెల్యే సొంత డబ్బుకాదని తెలిపారు.ఎమ్మెల్యే ఇష్టారాజ్యాంగవ్యవహరిస్తుండగా మునిసిపల్ అధికారులు కూడా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. అంతేగాక పూర్తిగా వెనుకబడిన విలీన గ్రామాలకు అధిక నిధులు కేటాయించవలసి ఉన్నప్పటికీ పట్టించుకోవడంలేదన్నారు. కౌన్సిలర్ల ప్రతిపాదనలు పరిగణలోకి తీసుకోవడంలేదని, కనీస మర్యాద ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీంద్రరావు జోక్యం చేసుకోవాలని విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. మానుకోటకు వార్డులకు నిధులు కేటాయింపు విషయంలో సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీవార్డుకు కోటి రూపాయలు నిధులు ఇవ్వాలని కౌన్సిలర్ల ప్రతిపాదన అంగీకరించాలని కోరారు. లేదంటే ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ సిపిఎం, సిపిఐ, టిఆర్ఎస్ కౌన్సిలర్లు బుజ్జి వెంకన్న, బానోత్ పద్మ సీతారాం నాయక్, కోడి నాగలక్ష్మి శ్రీనివాస్, నీరజా రెడ్డి ధర్మన్న, పోతురాజు, భూక్య శ్రీను, హరిసింగ్, తాళ్లపల్లి జగన్, భూక్యా సునీత రవికుమార్, ఆర్ఎంపిల విజయ, నిమ్మల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నష్టపోయిన పంటలను పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-గూడూరు

అకాల వర్షంతో నష్టపోయిన పంటలను తహసిల్దార్ అన్న అశోక్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి ఏ రాకేష్ లు మంగళవారం సందర్శించారు.మరిమిట్ట గ్రామపంచాయతీ బంధాలగడ్డలో పంట నష్టాన్ని పరిశీలించడం జరిగింది. కలెక్టర్ ఆదేశాలతో పంటలను పరిశీలిస్తున్న అధికారులు అంచనా వేస్తున్నారు.సర్వే పూర్తయినా అనంతరం నివేదికపై అధికారులకు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. తహసిల్దార్ ఎమ్ అశోక్ కుమార్ ఉదయం పిఏసిఎస్ ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని, గూడూరులోని పాకాల వాగు ఉద్రిక్తతను పరిశీలించడం జరిగింది.

పోలీసులకు ప్రోత్సాహక అవార్డులు



నవతెలంగాణ-మహబూబాబాద్

మానుకోట జిల్లాలో మార్చ్‌నెలలో విధి నిర్వహణలో ప్రతిభకనపరిచిన పోలీస్ అధికారులకు సిబ్బందికి ఎస్పీ శరత్చంద్రభవ అవార్డులు అందజేశారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా పరిధిలో ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన పోలీస్ అధికారులకు సిబ్బందికి కేపీ అవార్డులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. ప్రతిభ కనబరిచే సిబ్బందిని అధికారులను గుర్తించి ప్రతీనెల అధికారులను, సిబ్బందిని ప్రోత్సహించే విధంగా రివార్డులు, అవార్డులు, ఇవ్వడం జరుగుతుందన్నారు. కష్టపడి అంకితభావంతో విధులు నిర్వహించే వారికి డిపార్ట్మెంట్లో కచ్చితంగా గుర్తింపు ఉంటుందని తెలిపారు. కెపిఐ రివార్డ్స్ మొత్తం (45) మంది పోలీస్ అధికారులకు సిబ్బందికి అందజేయడం జరిగింది. అహర్నిశలు శ్రమిస్తూ ప్రజలకు పూర్తి రక్షణ పూర్తి భద్రత కల్పించుటకు వినూత్నమైన, సంస్థాగతమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి వర్టికల్ వారిగా విధులు విభజించడం, వారి పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలకు మరింత వేగవంత మైన, నాణ్యమైన సేవలు అందించే ప్రయత్నం చేస్తున్నారు.

ఘనంగా ఆదిశంకరాచార్య జయంతి వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆదిశంకరాచార్య జయంతి వేడుకలను మానుకోటలోని శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించినట్లు ఆలయ పూజారి ధర్మకర్త రంగావజ్ఝల సుధాకర్ శాస్త్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ పంచమి నాడు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో 50 సంవత్సరాల నుంచి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదిశంకరాచార్యులు కారణజన్ములు అని ఎనిమిదవ సంవత్సరంలోనే చతుర్వేదాలను ఆవపోసన పట్టినటువంటి అష్టావర్ష చతుర్వేదులు అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు నిర్వాహకులు రంగా వర్జల సుధాకర్ శాస్త్రి సునీత, చిట్టా శ్రీకాంత్ శాస్త్రి గాయత్రి దంపతులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం పుప్పాల రాజశేఖర్, జంగాల సత్యవతి, తల్లాడ విజయ్ కుమార్, పుల్లూర్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు బెనిఫిట్స్ చెల్లించాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి



నవతెలంగాణ-మహబూబాబాద్

అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు, మినీ వర్కర్లకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాట్యూవిటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరుతూ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా సంక్షేమ అధికారిని వరలక్ష్మికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, యూనియన్ జిల్లా కార్యదర్శి గుగులోత్ సరోజాలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగులకు గ్రాట్యూవిటీ వారి సమస్యల పైన 2022 ఏప్రిల్ 25వ తేదీన సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును ఇచ్చిందని ఆ తీర్పు ప్రకారం అంగన్వాడీలకు పారితోషకాన్ని మార్చి వేతనంగా పరిగణించాలని వారికి మెరుగైన పని పరిస్థితులు కల్పించాలని అందుకు అనుగుణంగా విధివిధానాలు రూపొందించాలని కోర్టు తీర్పులో తెలియజేసింది అని అన్నారు.దశాబ్దాల తరబడి అంకితభావంతో సేవలందిస్తున్న అంగన్వాడీ ఉద్యోగులను పదవి విరమణ ప్రయోజనం లేదా రిటైర్మెంట్ పెన్షన్ లేకుండా బలవంతంగా సర్వీసు నుండి తొలగిస్తున్నారని అంగన్వాడీ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేసి కనీస వేతనాలు సామాజిక భద్రత, పెన్షన్ తదితర సౌకర్యాలను అమలు చేయాలని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొందని, సుప్రీంకోర్టు చేసిన సిఫార్సులను అమలు చేయాలని ఈ సందర్భంగా వినతి పత్రంలో వారు కోరారు. కర్ణాటక ప్రభుత్వం అంగన్వాడీలకు గ్రేట్విటీ చెల్లించడానికి అంగీకరించిందని ఆ ప్రభుత్వం మాదిరిగానే తెలంగాణ ప్రభుత్వం కూడా అంగన్వాడీల పట్ల శ్రద్ధ పెట్టాలని కోరారు. అంగన్వాడీలకు గ్రేట్విటి, రిటైర్మెంట్ బెనిఫిట్స్, కనీస వేతనాలు, పెన్షన్స్ సౌకర్యం వీటితోపాటు పెండింగ్ బిల్లులు, అదనపు పనులు తగ్గించాలని, వేసవి సెలవులను కూడా ప్రకటించాలని ఈ సందర్భంగా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు తిరుపతమ్మ, స్నేహ బిందు, దారా సుజాత, మల్లికాంబ, అనురాధ, సరస్వతి, శివకుమారి, శాంతి, పద్మలు పాల్గొన్నారు.

రోడ్లు ఊడ్చి వీవోఏల నిరసన





నవతెలంగాణ-మహబూబాబాద్

తమ న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని వివోఏలు చేపట్టిన సమ్మె బుధవారం 10వ రోజుకు చేరింది.సమ్మెలో భాగంగా వివోఏలు చీపిరి చేత పట్టి తహసిల్దార్ కార్యాలయం సెంటర్లో రోడ్లు ఊడ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు నీలం కృష్ణవేణి మాట్లాడారు. వీవోఏల సమస్యలు పరిష్కరించాలని నేలకు 26 వేల వేతనం ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో వీఓఏలు పవన్, లలిత, రోజా, అక్బర్, వీరన్న, రమేష్, నారాయణ సింగ్, శోభ, అరుణ, కవిత, అనిత పాల్గొన్నారు.

బయ్యారం : గత 10రోజులుగా న్యాయమైన నిరవధిక సమ్మె చేస్తున్న ఐకేపీ విఓఏలు ఎలాంటి బెదిరింపులకు భయపడేదే లేదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఐకెపి వివోఏల సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విఓఏలు రోడ్లు ఊడ్చి ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఉపేందర్ మాట్లాడుతూ సమ్మె 10వ రోజుకు చేరుకుందని అనేకమందిపెద్దలు, రాజకీయ పార్టీలు, ఉపాధ్యాయ, ప్రజా, సామాజిక సంఘాలు పెద్ద ఎత్తున వివోఏల సమ్మెకు సంఘీభావం ప్రకటించి మద్దతు తెలియజేస్తూన్నారన్నారు. న్యాయమైన డిమాండ్ల సాధనకు జరుగుతున్న సమ్మె కాబట్టే ఇంత పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుందని, ఇలాంటి న్యాయమైన సమ్మెను తోటి విఓఏలుగా ఉండి సమ్మెను విచ్చిన్నానికి పూనుకోవటం, వ్యతిరేకంగా మాట్లాడటం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో ఐకెపి వివోఏ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెలిశాల సుధాకర్, జిల్లా కన్వీనర్ చింతా మౌనిక, సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, కో-కన్వీనర్ వెన్నుమోహన్, వివోఏ యూనియన్ మండల అధ్యక్షకార్యదర్శులువసంత, కృష్ణకుమారి, శ్రీను, లలిత, మహేశ్వరి, సుజాత, శ్రీదేవి, జయశ్రీ, జానకి, మంజుల, ఉపేంద్ర ఆరిఫా, భారతి, పార్వతి పాల్గొన్నారు.

గూడూరు : వివోఏలు చేపట్టిన సమ్మె 10వ రోజుకు చేరింది. రోడ్లు ఊడ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సమ్మెలో గూడూరు మండల వివోఏలు యూనియన్ అధ్యక్షురాలు దారం శ్రీలత, కార్యదర్శి నానబాల పురుషోత్తం, క్లస్టర్ బాధ్యులు కళ్యాణ్, లక్ష్మయ్య, సుగుణ, మల్లేష్, వెంకటలక్ష్మి, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నెల్లికుదురు : వివోఎల సమస్యలు పరిష్కరించాలని రోడ్లన్నీ వివోఏలు చీపిరి కట్టలు పట్టుకొని ఊడుస్తూ వినూత్నమైన నిరసన కార్యక్రమాలను నిర్వహించినట్లు సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు తెలిపారు వివోఎల సమ్మె బుధవారం రోజుకి 10వ రోజు చేరుకుంది. దీనికి ఇప్పటివరకు వివిధ పార్టీల నేతలు సంఘీభావం తెలిపారు. వివోఎల సమస్యలు పరిష్కరించకుంటే మహిళలు అంత ఏకమై ప్రభుత్వాన్ని గద్దె దింపడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వివోఏలు యాకయ్య, గుగులోతు హనుమంతు, నాసిహతు బేగం, రాధిక, ఇందిరా, స్వప్న, శ్వేత, విజయలక్ష్మి, ఆదిలక్ష్మి, ఉష, రాము, బాలాజీ, ఉపేందర్, అశోక్, సరిత, యాకమ్మ, హైమావతి శ్రీను వివిధ గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మిగొప్ప వరం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-రఘునాథపల్లి

కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ లాంటి పథకాలు యావత్ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ డిప్యూటీ సిఎం, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. బుధవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో 44 మంది లబ్దిదారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడక ముందు పేదలు తమ ఆడపిల్లల పెళ్ళిళ్ళ కోసం అప్పులు చేసి అనేక ఇబ్బందులు పడేవారని, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ వచ్చిన తరువాత ఆ పరిస్థితుల్లో మార్పులు వచ్చాయన్నారు. 24 గంటల పాటు నిరంతరంగా కరెంటును సరఫరా చేస్తున్న రాష్ట్ర తెలంగాణ ఒక్కటేనని, వృద్ధులకు, పేదలకు ఆసరా పెన్షన్‌లు, మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలు కేసీఆర్ అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అన్వర్, మార్కెట్ వైస్ చైర్మెన్ ముంపట్ల విజయ్, మాజీ ఎంపిపి వై.కుమార్ గౌడ్, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ మహిళా సమన్వయకర్తలు మట్టపల్లి సునీతరాజు, తిప్పారపు రమ్య బాబురావు, తిప్పారపు మమత, మండల కార్యరద్ధి ముసిపట్ల అశోక్, అధికారులు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో కమిటీలు : ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు అభిగౌడ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు త్వరలోనే క్షేత్ర స్థాయిలో ఎన్ఎస్‌యుఐ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కొత్త కమిటీల కోసం ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. కళాశాలలు, గ్రామ మండల స్థాయి కమిటీల్లో ఉండేందుకు ఉత్సాహవంతులైన విద్యార్థులు ముందుకు రావాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను, విద్యార్థులకు, యువతకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించి గళమెత్తడానికి, నిజమైన బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావడానికి 9676450777లో సంప్రదించాలని ఆయన కోరారు.

టామ్‌కామ్ ద్వారా విదేశాల్లో ఉద్యోగావకాశాలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లాలోని నిరుద్యోగ యువతీయువకులకు తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) ద్వారా విదేశాల్లో ఉద్యోగాలు పొందే అవకాశముందని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఉమారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గల్ఫ్ దేశాలతో పాటు ఆస్ట్రేలియా, హంగేరి, రొమేనియా, కెనడా, జర్మనీ, జపాన్, యు.కె. వంటి దేశాల్లో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ రిజిస్టర్ ఏజెన్సీలతో టామ్‌కామ్ భాగస్వామ్యాన్ని కుదుర్చుకుందని పేర్కొన్నారు. ప్రస్తుతం జర్మనీలో ఐ.టి., సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, సిస్టం అడ్మినిస్ట్రేటర్స్, నెట్ వర్క్ అడ్మినిస్ట్రేటర్, ప్రాజెక్టు మేనేజర్, కన్సల్టెంట్స్ తదతర ఉద్యోగాలకు ఐ.టి. డిగ్రీ కలిగి, సంబంధిత రంగంలో 3 నుండి 5 సంవత్సరాల అనుభవం కలిగి ఉన్న వారు టామ్‌కామ్ వెబ్‌సైట్‌లో సంప్రదించాలని ఆమె సూచించారు. మిగతా వివరాల కొరకు 9849639539, 7893566493 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

హైకోర్టును ఆశ్రయించిన ఉప సర్పంచ్

అవిశ్వాసం పై హైకోర్టు స్టే



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని శ్రీరామగిరి ఉప సర్పంచ్ పై ఈనెల 3న కొంతమంది వార్డ్ సభ్యులు కలిసి అవిశ్వాసానికి ఫిర్యాదు చేసిన నేపథ్యంలోఈ నెల 27న అవిశ్వాస తీర్మానం జరగవలసి ఉండగా,ఉప సర్పంచ్ గంజి గోవర్ధన్ హై కోర్ట్‌ను ఆశ్రయించగా ఉత్తర్వులు జారీ చేస్తూ స్టే విధించినట్లు ఉప సర్పంచ్ గంజి గోవర్ధన్ బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని కొంతమంది వార్డు సభ్యులు అవిశ్వాసం పెట్టాలని ఫిర్యాదు చేయగా నేను హైకోర్టును ఆశ్రయించి నాకు న్యాయం చేయాలని కోరగా కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని నాకు స్టే ఇచ్చిందని తెలిపారు. అట్టి స్టే కాపీని నేనే స్వయాన వెళ్లి జిల్లా కార్యాలయంలో డివిజన్ కార్యాలయంలో మండల కార్యాలయంలో అధికారులకు అందజేసినట్లు తెలిపారు. స్టేకాపీ కోర్టు ఉత్తర్వుల ప్రకారం జూన్ 2కు కేసును వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. తొర్రూరు ఆర్డీవో రమేష్‌ను వివరణ కోరగా హై కోర్టు స్టే వాస్తవమే, తానే స్వయంగా అందించాడు, దానిపై వివరాలు వెల్లడిస్తాం.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రామవరం గ్రామంలో అనారోగ్యానికి గురికాగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కృషితో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ధరయ్య 17,500, బి.నర్సయ్య 15,000, బి.చిలకమ్మకు 25 వేల రూపాయల చెక్కులను మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మందుల శిరీష మల్లేష్, ఎంపీటీసీ చెంచు మన్నెమ్మ రాజిరెడ్డి, ఎఫ్ఎస్‌సిఎస్ వైస్ చైర్మన్ నేటి సోమరాములు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-రఘునాథపల్లి

రెండు మూడు రోజులుగా కురుస్తున్న వడగండ్ల వర్షాలకు నష్టపోయిన పంటలను బుధవారం జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మండలంలోని ఖిలాషాపురంలో కొత్తగూడ తదితర ఏరియాల్లో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి కలియ తిరిగారు. నష్టపోయిన పంటల వివరాలు, చనిపోయిన పశువుల వివరాలను సేకరించారు. ఆస్తి నష్టం అంచనా కోసం ప్రత్యేకంగా అధికారులను నియమించామని, సమగ్ర నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. రైతులు మనోధైర్యంగా ఉండాలని కోరారు. మళ్ళీ వడగండ్ల వాన వచ్చే అవకాశమున్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం చూసుకొని కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులతో ఉదయం, సాయంతం టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. ఆయనతో పాటు జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్, తహసీల్దార్ అన్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

నేలరాలిన పంటల పరిశీలన



నవతెలంగాణ-కొత్తగూడ

గత రెండు రోజులుగా వడగండ్ల వర్షాలు కురవడంతో మండలంలోని పంట పొలాలు నేలరాలాయి. దీంతో బుధవారం మండలంలోని గుండంపల్లి, పోగుళ్లపల్లి, ఓటాయి గ్రామాలలో నేలరాలిన పంటలను తహసీల్దార్ చందా నరేష్, మండల వ్యవసాయధికారి జక్కుల ఉదయ్‌లు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి 1095 ఎకరాలు, మొక్కజొన్న 50 ఎకరాలలకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. సంబంధిత గ్రామాలలో ఏఈఓలు, వీఆర్ఏలతో టీములను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో సర్వే చేయించడం జరుగుతుందన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేలా పంట నష్టం వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. వారి వెంట ఏఈవోలు, వీఆర్ఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టం సర్వే చేసిన అధికారులు



నవతెలంగాణ-చిన్నగూడూరు

అకాల వర్షంతో నేలకొరిగిన వరి పంటను ఏడీఏ శోభన్ బాబు, ఎమ్మార్వో రామకృష్ణ బుధవారం మండలంలోని ఉగ్గంపల్లి, జయ్యారం, చిన్నగూడూరు గ్రామాలలోని వరి పంటను పరిశీలించారు. మరో రెండు రోజుల పాటు మండల వ్యాప్తంగా జరిగిన వరి పంట నష్టాన్ని సర్వే చేసి ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్యాంసుందర్, ఏఓ వీరా సింగ్, ఏఈఓ విష్ణు, ఆర్ఐ వెంకన్న ఉన్నారు.



అంగన్వాడీ సెంటర్లలో ఘనంగా ఈసీసీఈ డే

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర, దుంపలగూడెం అంగన్వాడి సెంటర్లలో బుధవారం ఈసీసీ ఈ డేను ఘనంగా నిర్వహించారు. ముందుగా అభ్యుదయ కాలనీ పసర సెంటర్లో ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి ఆధ్వర్యంలో ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని పిల్లలకు తల్లులకు వివరించి తెలిపారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి మాట్లాడుతూ విద్యతోపాటు ఆటపాటల వలన పిల్లలలో శారీరక ఎదుగుదల అభివృద్ధి చెందుతుందన్నారు. ఏడబ్ల్యూటి సరిత ఆయా కొమరమ్మలు పాల్గొన్నారు. అదేవిధంగా పసర 4 సెంటర్లో ఏడబ్ల్యూటీ టీ పద్మారాణి, ఏడబ్ల్యు హెచ్ రాజ్యం ఆధ్వర్యంలో ఈసీసీఈ డేను నిర్వహించారు. మండలంలోని దుంపలగూడెం 1 సెంటర్లో ఏడబ్ల్యూటీ చింత ఆధ్వర్యంలో స్కూల్ డే ప్రోగ్రాంను సర్పంచ్ భూక్యవాణి, వైస్ ఎంపీపీ సూది రెడ్డి స్వప్న లక్ష్మారెడ్డిలు హాజరు కాగా పిల్లలు బాలింతలు తల్లులు అందరికీ అవగాహన కల్పించారు. మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు అసెస్మెంట్ కార్డులు 7 నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు ప్రీ స్కూల్ ప్రోగ్రామ్స్ నిర్వహించారు.

అభివృద్ధి పనులలో వేగం పెంచాలి : కలెక్టర్

నవతెలంగాణ-ములుగు

జిల్లాలో మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా మంజూరైన పాఠశాలల అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. కృష్ణ ఆదిత్య సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్. కృష్ణ ఆదిత్య ఐటీడీపీ అంకిత్‌లతో కలిసి మన ఊరు మనబడి అభివృద్ధి పనులపై సంబంధిత ఇంజనీర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు పూర్తయిన మన ఊరు మనబడి కేంద్ర మంజూరైన పాఠశాలల వివరాలను తెలుసుకున్నారు. గ్రీన్ చార్ట్ బోర్డ్ పూర్తి చేసుకున్న పాఠశాల భవనాలు పెయింటింగ్ పూర్తి చేసుకున్న పాఠశాలలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. వివిధ దశలో ఉన్న పాఠశాలల భవనాలను పనుల్లో వేగం పెంచాలని సూచించారు. కన్నాయిగూడెం, గోవిందరావుపేట, మంగపేట, తాడువాయి, వెంకటాపురం, వాజేడు, ములుగు మండలాల్లో పూర్తయిన మన ఊరు మనబడి కింద మంజూరైన పాఠశాలలు త్వరగా ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు.ఈ సమావేశంలో డీఈఓ జి పానిని, ట్రైబల్ వెల్ఫేర్ హేమలత, పిఆర్ ఈఈ దిలీప్, ఈడియం దేవేందర్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే ఖరీదు చేయాలి



నవతెలంగాణ-గోవిందరావుపేట

తడిసి రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే ఖరీదు చేయాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి సామ చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను దాన్యం రాశులను తెలంగాణ రైతు సంఘం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ గత పది రోజులుగా ధాన్యం కోసి రైతులు ఆరబోసి కొనుగోలు కేంద్రాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి తడిసి రంగు మారిన ధాన్యాన్ని ఖరీదు చేసి రైతులకు ఊరట కల్పించాలన్నారు. వర్షాలు ఇంకా ఉన్నాయన్న వాతావరణ శాఖ ప్రకటనలతో ధాన్యం కోసి ఆరబోసిన రైతాంగానికి ధాన్యం తడవకుండా ఉండేవిధంగా టర్పాలిన్లు కవర్లు అందించాలన్నారు. అదే విధంగా గతంలో అకాల వర్షాలతో పంట నష్టం పోతే వ్యవసాయ అధికారులు ఉదాసీనంగా వ్యవహరించి సర్వేను సరిగా నిర్వహించలేదన్నారు. ఇప్పటికీ పంట నష్టం కలుగుతున్నందున ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మళ్లీ సర్వే నిర్వహించి రైతులకు న్యాయం జరిగే విధంగా నివేదికలు పంపాలని అన్నారు. తెలంగాణ రైతు సంఘం పరిశీలనలో మండల అధ్యక్షులు గుండు రామస్వామి, కాపు కోటేశ్వరరావు, గుండు లెనిన్, కడారి నాగరాజు, రైతులు పొన్నం మల్లయ్య, కూన వెంకన్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.

వేలం పాటలతో 7 లక్షల ఆదాయం

నవతెలంగాణ-మంగపేట

శ్రీహేమాచల లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 25 నుండి మే 25 వరకు నిర్వహించు కొబ్బరికాయల, పూజా సామాగ్రి అమ్ముకునే హక్కు, తలనీలాలు పోగు చేసుకునే హక్కు, కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్కు, వేలం పాటల ద్వార ఆలయానికి 7 లక్షల 1 వెయ్యి 16 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఈవో శ్రవణం సత్యనారాయణ తెలిపారు. ఈ నెల 17, 24 తేదీలలో నిర్వహించిన వేలం పాటలలో సరైన ధర రానందున పాటలను వాయిదా వేసిన విషయం తెలిసిందే బుధవారం 3వ సారి నిర్వహించిన వేలం పాటలో కొబ్బరి కాయలు, పూజా సామాగ్రి అమ్ముకునే హక్కును మల్లూరుకు చెందిన ఆకరామకృష్ణ లక్షల 85 వేల 5 వందలకు, తలనీలాలు పోగు చేసుకునే హక్కును జగిత్యాలకు చెందిన ప్రసాదం రాంబాబు 4 లక్షల 516 రూపాయలకు, కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్కును మల్లూరుకు చెందిన గడ్డం చిరంజీవి 15 వేలకు దక్కించుకున్నట్లు ఈవో తెలిపారు. వేలంలో దేవాదాయ ధర్మదాయశాఖ పరకాల డివిజన్ పర్యవేక్షణాధికారి అనిల్ కుమార్, చైర్మన్ నూతులకంటి ముకుంధం, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘాలను బలోపేతం చేయాలి

నవతెలంగాణ-మంగపేట

మండలంలో గ్రామ గ్రామాన అంబేద్కర్ యువజన సంఘాలను బలోపేతం చేసేందుకు యువత పెద్ద ఎత్తున ముందుకు రావాలని మండల అంబేద్కర్ యువజన సంఘం ప్రధానకార్యదర్శి బసారికారి హరికృష్ణ అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని కమలాపురం గ్రామంలో సమావేశం నిర్వహించి సంఘం బలోపేతంలో పని చేయాలని చర్చించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి దీకొండ కాంతారావు, గోలి రమణ మనోహర్రావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎంపెల్లి సమ్మయ్య, చిట్టిమల్ల సమ్మయ్య, ముత్యాలు, గుగ్గిల్ల సురేష్, మేడిపల్లి శశికుమర్, తాలూకా సంపత్, పల్లే నాగరాజు, గాజర్ల రాజు, గోలి విజయ శేఖర్, మహేష్,వెంకటేశ్వర్లు, గద్దల సురేష్, రమేష్ పాల్గొన్నారు.

ఏజెన్సీలో విస్తరిస్తున్న తపాల శాఖ సేవలు



నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని బంధాల గ్రామ పంచాయతీ పరిధిలో బొల్లెపల్లి, అల్లిగూడెం, బంధాల ఏజెన్సీ గ్రామాల్లో బుధవారం హనుమకొండ పోస్టల్ సూపరింటెండెంట్ బానోతు నంద, ములుగు సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రామ్మూర్తిలు స్థానిక సర్పంచ్ ఊకే మోహన్‌రావు ఆధ్వర్యంలో మూడు నూతన బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లను ఏర్పాటు చేయడం వల్ల గ్రామీణ ప్రజలకు నేరుగా బ్యాంకింగ్ సేవలు తపాలా శాఖ అందించనుందని తెలిపారు. తపాలా శాఖలో సేవింగ్, రికరింగ్, పాలసీలు, సుకన్య సమృద్ధి యోజన, ఉపాధి హామీ నిధులు, ఆధార్ పేమెంట్ సేవలు మొదలగు అన్ని నేరుగా అందుబాటులోకి రావడంతో గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒకప్పుడు ప్రజలు పోస్ట్ ఆఫీస్ సేవల కోసం కార్యాలయాలకు వెళ్లే వారిని, ప్రస్తుతం గడపగడపకు పోస్ట్ ఆఫీస్ సేవలు అందిస్తుందన్నారు. ఎలాంటి వాహన సదుపాయాలు, బస్సు సదుపాయం లేని ఈ మూడు గ్రామాలకు పోస్ట్ ఆఫీసులు ప్రారంభించడం ద్వారా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఊకే మోహన్‌రావు, ఎంఓలు అశోక్, చంద్రకాంత్, బిపిఎంలు సందీప్, నాగేశ్వరరావు, ప్రణతి, పాషా, సాహితీ, రవి గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు ప్రతిపాదనలు రూపొందించాలి

కలెక్టర్ ఎస్.కృష్ణ ఆదిత్య





నవతెలంగాణ-ములుగు

మేడారం అభివృద్ధి పనులు ముందస్తు ప్రతిపాదనలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎస్. కృష్ణ ఆదిత్య వివిధ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య, ఐటిడిఏ పిఓ అంకిత్‌లతో కలిసి ట్రైబల్ వెల్ఫేర్, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, పోలీస్, ఆర్టీసీ, ఆర్ అండ్ బి సంబంధిత శాఖ అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించారు. 2024లో జరిగే జాతర అభివృద్ధి కార్యకలాపాలు పనులపై ముందస్తు ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ అన్నారు. వరదల ప్రభావం వల్ల జంపన్న వాగు కట్టపై నల్లాలు, దుస్తులు మార్చుకునే గదులు పూర్తిగా నూతన నిర్మాణం కోసం ప్రతిపాదనలు రూపొందించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఆర్అండ్బి శాఖ ద్వారా మంజూరైన రోడ్డు పనులు పెండింగ్లో లేకుండా పూర్తి చేయాలన్నారు. కొత్త పనులకు ప్రతిపాదనలు పంపాలన్నారు.పంచాయతీరాజ్ శాఖ ద్వారా మంజూరైన రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గెస్ట్ హౌస్ పూర్తి చేయాలని కొత్త పనులకు ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. మెడికల్ క్యాంపు కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదన రూపొందించాలన్నారు. జాతర సమయంలో తాగునీరు సమస్యలు తలెత్తకుండా ఆర్‌డబ్లుఎస్ శాఖ ద్వారా నూతన ఓహెచ్ఆర్సి పైప్ లైన్లకు ప్రతిపాదనలు పంపించాలన్నారు.సమీక్షా సమావేశంలో వివిధ శాఖల అధికారులతో నూతన ప్రతిపాదనలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు.ఫైర్, ఆర్టిసి, ఎలక్ట్రిసిటీ దేవదాయ శాఖ సంబంధించిన పనులు వాటి ప్రతిపాదనలు రూపొందించి అంచనా విలువ తెలుపాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే.రమాదేవి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ మాణిక్యరావు, పంచాయతీరాజ్ ఈఈ దిలీప్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హేమలత, డిడబ్ల్యూఓ ప్రేమలత, పనులు మత్స్యశాఖ అధికారి శ్రీపతి, మేడారం పోలీస్ సీఐ ఎస్సై వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వడగండ్ల వానతో అన్నదాత అయోమయం

50 వేల ఎకరాలకు పైగా పంట నష్టం - ఎకరాకు 50 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్





నవతెలంగాణ-జనగామ

వడగళ్ల వాన రైతన్నకు కన్నీళ్లు మిగిల్చాయి.గత మూడు రోజులుగా వరుసగా కురుస్తున్న వడగళ్ల వానతో పంటలు పూర్తిగాదెబ్బతిన్నాయి.దీంతో రైతులు అయోమయ స్థితిలో పడిపోయారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈదురు గాలులతో వడగళ్ల వర్షం కురిసింది. జిల్లాలో వరి పంట 100శాతం దెబ్బతింది. ఇంటికి రూపాయి తెచ్చుకోలేని దయనీయస్థితిలో రైతులు ఉన్నారు. మార్చిలో రెండుసార్లు, ఏప్రిల్‌లో కురిసిన వడగళ్ల వానతో రైతులు పూర్తిగా నష్టపోయారు. సోమవారం గత మూడు రోజులుగా కురుస్తున్న వడగండ్ల వర్షానికి బచ్చన్నపేట, జనగామ, నర్మెట్ట, తరిగొప్పుల, చిల్పూర్, రఘునాథ్‌పల్లి, లింగాలఘనపూర్ తదితర మండలాల్లో వడగళ్ల వర్షం ప్రభావం అధికంగా ఉంది. ఈ మండలాల్లో ఇప్పటివరకు 50 వేల ఎకరాలకు పైగా రైతులకు పంట నష్టం కలిగింది. ఇదే కాకుండా ఈదురు గాలులతో కురిసిన వడగళ్ల వానకు దాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడిసి ముద్దయింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీళ్ల పాలు కావడంతో రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. వడగళ్ళ వానతో ఇప్పటివరకు జిల్లాలో 22 వేలకు పైగా మంది రైతులు వరి 48 వేల 92 ఎకరాలు దెబ్బ తిన్నది. ఇందులో ఏప్రిల్ 18వ తేదీన 4612 ఎకరాలు, ఏప్రిల్ 22న 22731, ఏప్రిల్ 24న 9243 ఎకరాలు, 25వ తేదీన 11506 ఎకరాల్లో పంట దెబ్బ తిన్నదని వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అంచనాలు వేశారు. ఇదే కాకుండా పూర్తిస్థాయిలో సర్వే పూర్తయ్యాక మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.గత మూడు రోజులుగా కురుస్తున్న వడగళ్ల వర్షానికి ప్రధానంగా బచ్చన్నపేట జనగామ తరిగొప్పుల, నర్మేట మండలాలలోని అన్ని గ్రామాల్లో వరి, మక్కా, మామిడి తోటలు కూరగాయల తోటలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయి.

ఎకరాకు 50 వేలు నష్టపరిహారం చెల్లించాలని రైతుల ఆందోళనలు...

అకాల వడగళ్ల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. ఈ మండలాల్లో ఎక్కడికక్కడ రహదారులపై రైతులు బయట నుంచి ఆందోళనలు చేపడుతున్నారు. బుధవారం జనగాం మండలంలోని వడ్లకొండ, వెంకిర్యాల, అడవికేశవాపూర్,మర్రిబాయి వద్ద రైతులు ఆందోళనలో ధర్నాలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఏకంగా నర్మెట్ట మండలం కేంద్రంలో రైతులు నిర్వహిస్తున్న ఆందోళన ధర్నాలో స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట నష్టానికి పదివేల రూపాయలు అందిస్తుందని, కేంద్ర బిజెపి ప్రభుత్వం 30,000 అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

పార్టీలకతీతంగా రైతులకు రాజకీయ పార్టీల మద్దతు...

వడగళ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ పార్టీలకతీతంగా రాజకీయ పార్టీలు మద్దతు నిలిచాయి. వడ్లకొండ గ్రామంలో చేస్తున్న రైతుల ఆందోళనకు సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, బిజెపి పార్టీలు సంఘీభావం తెలిపాయి. నర్మేట, మచ్చుపహాడ్, బచ్చన్నపేట,కొడవటూరు తదితర గ్రామాల్లో పార్టీల కతీతంగా రైతులు రోడ్డుపైకి ఎక్కి ఆందోళన చేశారు.

రోడ్డుపై రైతుల ధర్నా...

గత మూడు రోజులుగా కురుస్తున్న వడగళ్ల వర్షానికి నష్టపోయిన పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. మండలంలోని అడవికి షాపూర్ గ్రామానికి చెందిన రైతులు బుధవారం జనగామ హుస్నాబాద్ రోడ్డు పైన బైఠాయించి ధర్నా ఆందోళన చేశారు.

ఈ ఆందోళనకు ఎస్ఎఫ్ఐ మద్దతు తెలిపి ఆ సంఘం జిల్లా కార్యదర్శి ధర్మబిక్షం మాట్లాడుతూ జిల్లాలో రైతులు పూర్తిగా నష్టపోయారు అన్నారు. వీరికి ఎకరానికి రూ. 50,000 నష్టపరిహారం చెల్లించాలంటే డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో పంటల నష్టాన్ని అంచనా వేసి రైతులు నష్టపోకుండా ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు బిరయ్య, తుకారాం, భాస్కర్, నరేందర్, గోపాల్, నిఖిల్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డుల నిర్వాహణపై అదనపు కలెక్టర్ ఆగ్రహం

12 మంది పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు

తిమ్మంపేట పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్..?



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని 25 గ్రామపంచాయతీలలో ప్రభుత్వం, ఎస్ఆర్ఈజీఎస్ నుండి జరిగే అభివృద్ధి పనులకు సంబందించి పంచాయతీ కార్యదర్శుల రికార్డుల నిర్వాహణ అస్తవ్యస్తంగా ఉందని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) ఇలా త్రిపాఠి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల ప్రత్యేక అధికారి తుల రవి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉదయం 11 గంటల నుండి 3 గంటల వరకు మండలంలోని 25 గ్రామ పంచాయతీలలో జరిగిన అభివృద్ధి పనులు, ఎస్ఆర్ఈజీఎస్ పనులపై గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రత్యేక అధికారులు, ఎస్ఆర్ఈజీఎస్ టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల రికార్డ్స్, ఖాతా పుస్తకాలను తనఖీలు నిర్వహించి వారి నుండి వివరణలు తీసుకుంటూ సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలలో చేపట్టిన పనులకు సంబంధించి రికార్డులను సక్రమంగా నిర్వహించలేదని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రివ్యూను దృష్టిలో పెట్టుకుని రాత్రికి రాత్రి రికార్డులు తయారు చేశారని పంచాయతీ కార్యదర్శులపై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఉన్న పంచాయతీరాజ్ చట్టం మంగపేట పంచాయతీ కార్యదర్శులకు వర్తించదా..? ఇక్కడ కొత్త రాజ్యాంగం ఉందా..? అంటూ వారిని మందలించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించని కోమటిపల్లి, బ్రాహ్మణపల్లి, కత్తిగూడెం, నర్సాయిగూడెం, రమణక్కపేట, వాడగూడెం, నర్సింహసాగర్, దోమెడ, నిమ్మగూడెం, తిమ్మంపేట, కొత్తూరు మొట్లగూడెం గ్రామపంచాయతి కార్యదర్శులకు వెంటనే షోకాజ్ నోటీసులు ఇవ్వాలని జిల్లా పంచాయతి అధికారి కొండా వెంకయ్యను ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, ఎస్ఆర్ఈజీఎస్ టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లపై ఎంపీడీఓ, ఎంపీవోలు శాఖపరమైన నిఘా లేకుండా ఉదాసీనంగా వ్యవహరించడంతోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోనే ప్రజాప్రతినిధులు లేని మండలంగా ఉన్న మంగపేట మండలంలో ప్రభుత్వ నిధులు అధికారుల నిర్లక్ష్యంతో దుర్వినియోగం అవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనుల్లో లేబర్ శాతం చాల తక్కువ ఉన్న కార్యదర్శులపై, టెక్నికల్ సిబ్బంది పై ఇలా త్రిపాఠి ఆగ్రహం వ్యక్తం చేశారు. తిమ్మంపేట గ్రామపంచాయతీలో ఎలాంటి తీర్మాణాలు లేకుండా ఫీల్డ్ అసిస్టెంట్ పేరుతో 16 వేలు డ్రా చేయడంతో పంచాయతీ కార్యదర్శి తాటి దేవిప్రియను సస్పెండ్ చేయాలని డిపీవో వెంకయ్యను ఆదేశించి సమావేశం ముగిసేవరకు బయటకు పంపారు. ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శులు అభివృద్ధి పనులకు సంబందించి రికార్డుల నిర్వాహణ పక్రమంగా చేయాలని ఇది మొదటి చాన్స్‌గా షోకాజు నోటీసులతో వదిలేస్తున్నామని మరోసారి ఇలా జరిగితే సస్పెండ్ తప్పదని హెచ్చరించారు. రివ్యూలో జిల్లా పంచాయతీ అధికారి కొండా వెంకయ్య, మండల పరిషత్ అధికారి పి.శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీధర్, గ్రామ పంచాయతిల కార్యదర్శులు, గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారులు, కారోబార్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ తీరుపై మీడియా నిరసన

బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతిల కార్యదర్శులు, గ్రామపంచాయతి ప్రత్యేక అధికారులు, కారోబార్లు, ఉపాధి హామీఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్, ఉపాధి హామీ సిబ్బందితో జిల్లా ఉన్నతాధికారుల రివ్యూ సమావేశానికి హాజరుకావాలంటూ మండల పరిషత్ అధికారులు మంగళవారం మీడియాకు సమాచారం ఇచ్చారు. కాగ బుదవారం జరిగిన రివ్యూ సమావేశానికి హాజరైన జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) ఇలా త్రిపాఠి సమావేశం ప్రారంభం కాగానే మీడియా ఫోటోలు తీసుకోని బయటకు వెల్లాలని ఆదేశించడంతో అవాక్కయ్యారు. రివ్యూలో చాలా సీరియస్‌గా వ్యవహరించిన అదనపు కలెక్టర్ తిమ్మంపేట గ్రామపంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలంటూ ఆమెను బయటకు పంపడంతో మీడియా లోపల ఏంజరుగుతుందోనని కిటికీల వెంట సమాచారం తెలుసుకోవాల్సి వచ్చింది. దీంతో రివ్యూకు ఆహ్వానించి బయటకు పంపడంలో ఉద్దేశ్యం ఏంటని మండల ప్రత్యేక అధికారి తుల రవి, ఎంపీడీఓ శ్రీధర్, ఎంపీవో శ్రీనివాస్‌లను నిలదీయడంతో పాటు తమ నిరసన వ్యక్తం చేశారు. రివ్యూలకు పిలిచి అవమానించడం సరైంది కాదని అలాంటపుడు సమాచారం ముందే ఇవ్వకుండా ఉండాల్సిందని అదనపు కలెక్టర్ తీరుపై మీడియా ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల ప్రత్యేక అధికారి తుల రవి, ఎంపీడీవో శ్రీదర్ మీడియాతో మాట్లాడి జరిగిన పొరపాటుకు క్షమించాలని చెప్పడంతో మీడియా మిత్రులు శాంతించారు.

పిడుగుపడి పశువులు మృతి



నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని లింగాల గ్రామంలో నిన్న మంగళవారం సాయంత్రం పిడుగు పడి మృతి చెందిన పది పశువులను బుధవారం డిప్యూటీ తహసిల్దార్ సురేష్ బాబు, ఎంఆర్ఐ సాంబయ్య, తాడ్వాయి పశువైద్యాధికారి విజయలక్ష్మి, వెటర్నరీ అసిస్టెంట్ రాజులు సంఘటన స్థలాన్ని సందర్శించి మృతి చెందిన పశువులను పరిశీలించారు. ఆ గ్రామానికి అధికారులు చేరుకోగానే బాధిత ఆదివాసి కుటుంబ సభ్యులు బోరున విలపించారు. రెవెన్యూ అధికారులు, వెటర్నరీ అధికారులు పంచినామా నిర్వహించి, పిడుగుపాటుకు మతి చెందిన పశువుల యజమానులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు జెడ్పీ వైస్ చైర్మన్ నాగజ్యోతి పరామర్శ

పిడుగుపాటుకుగురై మృతి చెందిన పశువుల యజమానులు చాపల సుధాకర్, చాపల కాంతారావు, పూసంనారాయణ,పునెంరామయ్య కుటుంబాలను ములుగు జడ్పీ వైస్ చైర్మన్ నాగజ్యోతి, కలిసి పరామర్శించి ఓదార్చారు. మంత్రితో పాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మృతి చెందిన కుటుంబాలకు నష్టపరిహారం అందేలా, న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

10వ రోజుకు వీవోఏల సమ్మె

నవతెలంగాణ-దంతాలపల్లి

మండల కేంద్రంలో రోడ్లు ఊడ్చడం ఐకెపి వివోఏల డిమాండ్ల సాధనకై చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం 10వ రోజుకు చేరుకున్నది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 10వ రోజున రోడ్లు ఊడ్చినిరసన తెలియజేయడం జరిగింది. విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ సంఘం మండల చేర్మెన్ పులు గుజ్జ మధు సుధన్, వివోఏలకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్ల బాలరాజు, తోట వెంకన్న, ప్రసాన్న వివోఏ సంఘంమండల అధ్యక్షుడు చిల్లనిరంజన్, కార్యదర్శి రమ, కోశాధికారి మంజుల, శ్రీదేవి, కరుణ, రమణమ్మ, సోమశేఖర్, వెంకన్న, అనిత, పద్మ, రజిత, రాము పాల్గొన్నారు.



సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్తా : ఎంపీపీ

నవతెలంగాణ-పాలకుర్తి

గత నాలుగేళ్లగా గ్రామాభివృద్ధి కోసం పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యలను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దష్టికి తీసుకువెళ్తానని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం పంచాయతీ కార్యదర్శులు ఎంపీపీ నల్ల నాగిరెడ్డితో పాటు చెన్నూరు ఎంపీటీసీ పుస్కూరి కళింగరావు, శాతాపురం రైతుబంధు సమితి కోఆర్డినేటర్ పసులాది వెంకటేష్‌లకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శులకు పని భారం అన్నారు. పంచాయతీ కార్యదర్శుల మండల నాయకులు లింగయ్య, యుగంధర్‌లు మాట్లాడుతూ గత నాలుగేళ్లగా గ్రామాల అభివద్ధి కోసం విధులను నిర్వహిస్తూ ప్రొఫెషనరీ కాలాన్ని పూర్తి చేశామని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, ఔట్సోర్సింగ్‌లో నియామాకమైన పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ని ప్రభుత్వం నిర్ధారించాలని అన్నారు. అర్హులైన పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలని, ప్రమాదవశాత్తు మతి చెందిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబాల్లో కారుణ్య కారుణ్య నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. 317 జీవోతో పంచాయతీ కార్యదర్శులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పరస్పర బదిలీలతో పాటు, స్పౌస్ బదిలీలకు ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులకు అవకాశం ఇవ్వాలన్నారు.ఈకార్యక్రమంలో గూడ రమ్య, మహేష్, చంద్రశేఖర్, శ్రీకాంత్, వెంకటేష్, విద్యాసాగర్, అనూష, శిరీష, కవిత, ప్రియాంక, సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : బీజేపీ

నవతెలంగాణ-కొడకండ్ల

అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పాలకుర్తి నియోజకవర్గం బిజెపి కాంటెస్ట్ అభ్యర్థి సోమయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో బిజెపి కొడకండ్ల మండల శాఖ అధ్యక్షుడు పులిగిల్ల ఉపేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ అకాల వర్షానికి వరి పంట బాగా దెబ్బతిన్న నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు వడ్లు పోసి 15 రోజులు కావస్తున్న నేటికీ కాంట్రాక్ట్ నిర్వహించడం లేదని మళ్లీ వర్షాలు పడితే రైతులు ఇంకా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నందున వెంటనే ధాన్యం కొనుగోలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెల రోజుల క్రితం వడగండ్ల వానకు వరి పంట తీవ్రంగా దెబ్బతినడంతో ముఖ్యమంత్రి పర్యటించి వారం రోజుల్లో రైతుల అకౌంట్లో నష్టపరిహారం చెల్లిస్తానని ఇప్పటివరకు చెల్లించకుండా సమ్మేళనాల పేరుతో ప్లీనరీ సమావేశాల పేరుతో ప్రభుత్వం జాప్యం చేస్తుందని వెంటనే రైతుల పండించిన వరి ధాన్యానికి కొనుగోలు చేయాలని నష్టపరిహారం తొందరనే వాళ్ళ అకౌంట్లో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు శ్రీమన్ కోటేశ్వరరావు, మండల నాయకులు సోమయ్య, శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలలో తూకాలు జరిపించాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

యాసంగి వరి,మొక్కజొన్న తదితర పంటలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా వెంటనే తూకాలు నిర్వహించాలని సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్నలు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కొమ్మనపల్లి, నాంచారి మడూరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా హాజరైన రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెప్పేదొకటి చేసేదొకటి అంటూ విమర్శించారు. రైతులు అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోతుంటే వేడుకలలో మునిగి ఉండటం సరికాదని అన్నారు.గత వారం పది రోజుల నుండి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రాశులు పోసుకొని రైతులు హరిగోశపడుతున్నారని అన్నారు. గత మూడు, నాలుగు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలు గాలి దుమ్ము రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తూకాలు చేపట్టకుండా అధికారులు మీనా మేషాలు లెక్కబెట్టడం రైతుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఇప్పటికే రైతుల వద్ద దళారీలు ఇష్టానుసారంగా కొనుగోలు చేశారని ఇంకా తూకాలు ఆలస్యం చేయటం వల్ల దళారీలకే లబ్ధి చేకూరుతుందని రైతు నిలువు దోపిడీ గురవు తున్నాడన్నారు. జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు జోక్యం చేసుకొని యుద్ధ ప్రాతిపదికన తూకాలు జరిపించాలని, తేమ పేరుతో తాలు పేరుతో రైతులను ఇబ్బందికి గురి చేయకుండా చూడాలన్నారు.అదేవిధంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు నీడ మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. భవిష్యత్తును దష్టిలో పెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు శాశ్వతమైన స్థలాన్ని శాశ్వత నిర్మాణాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి షరీఫ్, లకావత్ బీమా, సురేందర్ ,పీకు, వెంకన్న, సోమయ్య పాల్గొన్నారు.

అకాల వర్షంతో తీవ్ర నష్టం





నవతెలంగాణ-కొత్తగూడ

అకాల వర్షం రైతుకు తీవ్ర నష్టంకలిగించింది. యాసంగి పంటలపై వరుణుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. కొత్తగూడ మండలంలో గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాల కారణంగా ఓటాయి, గుండంపల్లి, మొండ్రయిగూడెం మోకాళ్లపల్లి గ్రామాలలో వందల ఎకరాలు నేలరాలి రైతులకు తీవ్ర నష్టాన్ని తెచ్చి పెట్టింది. అంతేకాకుండా మండలంలోని మోకాలపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి భూపతి రమేష్ రైతు నివాసం పూర్తిగా నేలమట్టమైంది. దీంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో బిక్కు బిక్కు మంటూ ఉన్న గూడు కూలిపోయిందని ఎక్కడ ఉండాలి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఇల్లు నేలమట్టమైన రమేష్ కుటుంబానికి అండగా నిలవాలని గ్రామస్తులు,ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : ఎమ్మెల్యే సీతక్క

50 వేల రూపాయలు ప్రతీ రైతుకు అందించాలి

నవతెలంగాణ-ములుగు

గత నాలుగు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా ములుగు నియోజక వర్గంలో వరి, మొక్క జొన్న, మిర్చితో పాటు ఇతర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయినీ జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించి నష్ట పరిహారం ఎకరాకు 50 వేలు ప్రతి రైతుకు అందించాలని ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క డిమాండ్ చేశారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టం వాటిల్లుతుందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్ట నివారణ చర్యలు తీసుకొని రైతుల ను ఆదుకోవాలని ఎమ్మెల్యే సీతక్క డిమాండ్ చేశారు.

ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-నల్లబెల్లి

మహాత్మా గాంధీజాతీయ ఉపాధిహామీ పథకంతో అదనపు ఆదాయం పొందాలని ఎంపీఓ కూచన ప్రకాష్ తెలిపారు. మండలంలోని బుచ్చిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులను పరిశీలించి నిర్ణీత కొలతల ప్రకారం పనులు పూర్తిచేసి అదనపు ఆదాయం పొందాలని ఎంపీఓ కూచన ప్రకాష్ కూలీలకు తెలిపారు. ఉపాధి హామీని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మొరం తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్న 4 ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు తహసిల్దార్ చలమల్ల రాజు తెలిపారు. శాయంపేట విద్యుత్ సబ్‌స్టేషన్ సమీప ప్రాంతంలో రెవెన్యూ శాఖ నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్నారని ఫిర్యాదు మేరకు బుధవారం ఏఆర్ఐ హుస్సేన్, వీఆర్ఏలు వెళ్ళగా రెండు ట్రాక్టర్లలో నింపి ఉన్న మొరం ట్రాక్టర్లను, మరో రెండు ఖాళీ ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి తాసిల్దార్ కార్యాలయానికి తరలించారు. అనుమతులు లేకుండా మొరం తరలించినందుకు జరిమానా విధిస్తామని తహసిల్దార్ రాజు తెలిపారు.

ఆర్‌పీఐ రాష్ట్ర కార్యదర్శిగా రాంచందర్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా కేంద్ర మంత్రి అతవాలె ఆదేశాల మేరకు కొత్తగూడెం, భద్రాద్రి పట్టణానికి చెందిన ఉప్పరి రాం చందర్ (కమల్)ను రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు పసునూరి రవి కుమార్ తెలిపారు. హన్మకొండ గల రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రవికుమార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రజల అభివద్ధి, సంక్షేమాన్ని విస్మరించి ఇతర రాష్ట్రాలలో తెలంగాణ నిధులు ఖర్చు చేయడం సరికాదని అన్నారు. రానున్న ఎలక్షన్ ల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంకు తగిన గుణపాఠం ప్రజలే చెబుతారన్నారు. అనంతరం ఉప్పరి రాం చందర్ మాట్లాడారు. తన పై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం సంతోషంగా ఉందని, పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ అధ్యక్షులు స్నేహలత, బుల్లెట్ వెంకన్న, శైలజ రెడ్డి, భాస్కర్, రజినికుమార్ పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర, శివ మార్కండేయ ఆలయ సముదాయాలలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం పరిసమాప్తి అయ్యాయి. వరంగల్ పట్టణంలోని భద్రకాళి దేవస్థాన ప్రధాన అర్చకులు శేషు శిష్య బందం గుమ్మడవెల్లి గణేష్ ఆత్రేయ శర్మ, వడ్లకొండ శివకుమార్ శర్మ, తూర్లపాటి సాయి చరణ్ శర్మ, ఖమ్మంపెట్టు సంతోష శర్మ, పర్చా సాయి కష్ణ ప్రసాద శర్మ, డెబ్బట రామానుజ చార్య శర్మ, దుర్గా సాయి శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య షష్టి సుదర్శన హెూమం, చండీ హెూమం, పూర్ణాహుతి, ధ్వజవరోహనం, పండిత సన్మాన కార్యక్రమంతో ఉత్సవాలు పరిసమాప్తి అయ్యాయి. హైదరాబాదులోని వివేక్ నగర్ ఆంజనేయ దేవస్థానం ఎండోమెంట్ సూపరిండెంట్ ఆచార్య శేషభట్టర్, ఈవో దేవనాదం, ప్రధానార్చకులు బుగ్గ లక్ష్మీపతి శర్మ పాల్గొని ఆలయ కమిటీ చైర్మన్ బాసాని పద్మ సూర్య ప్రకాష్ దంపతులను స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించారు. ఈ ఉత్సవాలలో మాజీ ఎంపీపీ, ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్, గ్రామస్తులు బాసాని చంద్రమౌళి, రాజు, నాగభూషణం, బాల్నే తిలక్ బాబు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'సహారా' పొదుపు సంఘం కార్యవర్గం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని చింత నెక్కొండ లో సహారా యూత్ అసోసియేషన్ పొదుపు సంఘం నూతన కార్యవర్గం ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడుగా సూర్నేని లక్ష్మణ్‌రావు,అధ్యక్షుడుగా డా.ముద్రబోయిన వాసు, ఉపాధ్యక్షుడుగా తౌడోజు సాంబయ్య,ప్రధాన కార్యదర్శి గా నల్లపు నరేందర్, కోశాధికారిగా కుడికాల అశోక్,ముఖ్య సలహాదారులుగా బోనాల సాంబయ్య,సూర్నేని సుధీర్ రావు, తౌడోజు రమేష్,ఆడిట్ కమిటీ సభ్యులు గా వీరారపు మహేందర్ రెడ్డి, బత్తిని దేవేందర్ లు ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘం అభివద్ధికి, సభ్యుల సహకారం తో కషి చేస్తామని చెప్పారు.

పిడుగుపాటుతో పాడి గేదె మృతి

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని దేవీలాల్ తండాకు చెందిన రైతు బానోతు చక్రు చెందిన పాడి గేదే (ఆవు) బుధవారం అకాల వర్షం తో పిడుగు పడి మతి చెందింది. దీంతో రైతు సుమారు లక్ష రూపాయల విలువ గల గేదె మతి చెందగా జీవనోపాధి కోల్పోయామని ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతు వేడుకున్నారు.

వాహనదారులకు పోలీసుల అవగాహన సదస్సు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో ఎండాకాలం లో వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం ఏఎస్ఐ యాదగిరి వాహనదారులకు అవగాహన కల్పించారు. ఎండల్లో వాహనాలు పార్క్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలు, వాహనాల్లో పెట్రోల్, డీజిల్ పోసుకునేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. వాహనాల పై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా తాగునీరు వెంట తీ సుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ చిన్న రాజు, హెూంగార్డులు గౌరీ శంకర్, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డీఎఫ్‌లో ఆర్చరీ వేసవి శిక్షణ శిబిరం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఆర్డిఎఫ్ వనితా అచ్యుతాపాయ్ జూనియర్ కాలేజి లో వేసవి కాలం దష్ట్యా ఖాళీగా ఉన్న ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఇందుకుగాను ఆర్చరీ శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్ తెలిపారు.మే ఒకటి నుండి జూన్ 10 వరకు వుంటాయని, పది సంవత్సరాల పై బడిన బాల బాలికల కోసం ప్రతీ రోజు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు, సాయంత్రం 4.30 గంటల నుండి 6.30 గంటల వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకుగాను వెయ్యి రూపాయలు అడ్మిషన్ ఫీజు, హాస్టల్ వసతి కోసం రూ.లు 3 వేలు చెల్లించాలని తెలిపారు. ఆసక్తి గలవారు వివరాల కోసం 8374434196 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

కబ్జాకు గురైన స్థలాన్ని వెంటనే స్వాధీనం చేసుకోవాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలోనిలోని సర్వేనెంబర్ 294లో కబ్జాకు గురైన తమ స్థలాన్ని వెంటనే అధికారులు స్వాధీనం చేసుకుని తమకు అప్పగించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు కొమ్మిడి మల్లారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ప్రెస్ క్లబ్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, విశ్రాంత ఉద్యోగుల భవన సముదాయం కోసం 2006లో ప్రభుత్వం తొమ్మిది గుంటల భూమిని తమకు కేటాయించిందని, ఇందులో కమ్యూనిటీ భవనం, ఓల్డ్ ఏజ్ హెూమ్, ఆదర్శ విద్యాలయాల సముదాయాల నిర్మాణాలను చేపట్టమన్నారు. ఇందుకుగాను అప్పటి ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి రూ. 2 లక్షలు కేటాయించారని, దీంతో భవన నిర్మాణాలను చేపట్టామని చెప్పారు. ప్రస్తుత ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ సైతం రూ. 4 లక్షల 60 వేలను కేటాయించారని పేర్కొన్నారు. అయితే ఇటీవల కొందరు వ్యక్తులు మా భవనం పక్కన ఉన్న విశ్రాంత ఉద్యోగుల బోర్డు తొలగించి, ఖాళీ స్థలాన్ని పూర్తిగా ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు.

ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఏసీపీ, తహసిల్దార్, ఎస్సైలకు ఫిర్యాదు చేశామని చెప్పారు. కబ్జాకు గురైన తమ స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలని పైఅధికారులు చెప్పినప్పటికీ ఇంకా ఫలితం లేదన్నారు. వెంటనే మండల అధికారులు, పోలీసులు స్పందించి కబ్జాకు గురైన తమ స్థలాన్ని తమకు అప్పగించాలని, లేనియెడల ప్రభుత్వం దృష్టికి సైతం ఈ సమస్యను తీసుకెళ్లే వరకు పోరాడుతామని చెప్పారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు కొత్తకొండ వెంకటయ్య, పిట్టలరమేష్, పి.కిషన్‌రెడ్డి, డి.శ్రీనివాసరావు, జి తిరుపతయ్య, పి.రామస్వామి, మోహన్‌రెడ్డి, శశికళ, నిరంజన్‌రావు పాల్గొన్నారు.

నెలాఖరు వరకు కోమటిపల్లి రైల్వే గేట్ మూసివేత

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట రైల్వే జంక్షన్ హసన్పర్తి రైల్వే స్టేషన్ లో మధ్యగల కోమటిపల్లి రైల్వే గేట్ 2 నెలాఖరు వరకు మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. రైల్వే గేట్ మరమ్మతుల కారణంగా ఏప్రిల్ 21నుండి 27 వరకు వారం రోజులపాటు గేటును మూసివేయగా, రైల్వే గేట్ మరమ్మతులు పూర్తి కాకపోవడంతో ఏప్రిల్ నెల వరకు రైల్వే గేటును మూసి వేయడం జరుగుతుందని, రైల్వేగేటు మీద ప్రయాణాలు సాగించే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లాలని, మే 1న రైల్వే గేటు మీదుగా రాకపోకలు సాగించడం జరుగుతుందని తెలిపారు.

నాణ్యమైన గొర్రెల ఎంపిక బాధ్యత లబ్ధిదారులదే



జిల్లా పశువైద్యాధికారి వెంకటనారాయణ

నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రభుత్వం గొర్రెల,మేకల పెంపకం దారులకు అందిస్తున్న పథకంలో అనువైన గొర్రెలను ఎంపిక చేసుకునే బాధ్యత లబ్ధిదారులదే అని జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ వెంకట్‌నారాయణ అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆత్మకూరు పశువైద్య అధికారి డాక్టర్ ధర్మానాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రెండోవ విడత గొర్రెల పంపిణీ పథకంపై లబ్ధిదారుల అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకట్ నారాయణ మాట్లాడుతుండగా లబ్ధిదారులు మొదటి విడతలోనే ఎన్నో అక్రమాలు జరిగాయని ప్రభుత్వం ఇచ్చిన పథకం ద్వారా మాకు ఎలాంటి లబ్ది చేకూరలే దని అన్నారు.పలుగ్రామాల గొర్రెల పెంపకం దారులు అధికారులను నిలదీశారు. చౌళ్లపల్లి సర్పంచ్ కంచ రవికుమార్ మాట్లాడుతూ మొదటి విడతలోనే నాసిరకం గొర్రెలు ఇప్పించడం వళ్ల అవిఇక్కడి వాతావరణానికి చనిపోయాయి కనీసం ఇన్సూరెన్స్ కూడా రాలేదని అయన అన్నారు. నేరుగా ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ లబ్దిదారుల అకౌంట్లో జమచేసి నాణ్యమైన తెలంగాణ ప్రాంతానికి చెందిన గొర్రెలనే ఇప్పించాలని లేనిపక్షంలో లబిదారునికే మొత్తం అమౌంట్ ఇస్తే తనకు నచ్చిన 21 గొర్రెలను కొనుగోలు చేస్తారని అన్నారు.మళ్ళీ ఇప్పుడు అనంతపురం,కడప జిల్లాలలోని గొర్రెలను కొనుగోలు చేస్తే మాకు ఒద్దంటూ లబ్దిదారులు మూకుమ్మడిగా అధికారులకు మొరపెట్టుకున్నారు. మీఅభ్యంతరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మీకు నాణ్యమైన ఇష్టమైన గొర్రెలను అందేవిదంగా చూస్తామని హామీ ఇచ్చారు. అలాగే పశువుల ధన అందుబాటులో వైద్య సేవలు అందిస్తామని అన్నారు.

ఈ అవగాహన సదస్సులో జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్‌లు రవికుమార్, శ్రీనివాస్,ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు నగనబోయిన సాంబయ్య, చౌళ్లపల్లి సర్పంచ్ కంచ రవి కుమార్,రెవిన్యూ అధికా రులు భూలక్ష్మి గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం నాయకులు కాడబోయిన రమేష్, మొగిలి, కోరే రమేష్, జిల్లపెల్లి రాజు,చిట్టి రవి 390 లబ్దిదారులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు గుణపాఠం చెప్పాలి

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క





నవతెలంగాణ-ధర్మసాగర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి,ఇరు పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని సీఎల్పీ నేత బట్టి విక్రమార్క మండల ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలో 41వ రోజు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా సారథ్యంలో నిర్వహించగా,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు యామిని ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతాన్ని పలికారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ హైవే బ్రిడ్జి నుంచి ప్రధాన రహదారుల పైన కళాకారులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలచే పాదయాత్రను ఎల్కుర్తి క్రాస్ రోడ్, సాయిపేట క్రాస్‌రోడ్, ముప్పారం గ్రామం, నారాయణగిరి క్రాస్ రోడ్ వరకు కొనసాగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంపదను దోపిడీ చేస్తున్న ఇది పార్టీలకు ప్రజలు తమ విలువైన ఓటుతో తగిన బుద్ధి చెప్పాలనికోరారు. తెలంగాణ లక్ష్యాలు నెరవేరక ఇబ్బందులు పడుతున్న ప్రజలకుఅధికారంలోకి రాగానే ఇంటికో ఉద్యోగం ఇస్తామని, వారితో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతు రాజ్యంగా తీర్చిదిద్దామన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 54 శాతం ఉన్న బీసీల అభ్యున్నతి కోసం బీసీసబ్‌ప్లాన్ చట్టం తీసుకువచ్చి బీసీ బంధు పథకం తీసుకురావడానికి ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూటిఆర్ఎస్ప్రజల మనోభావాలతో ప్రలోభపెట్టి తీసుకొచ్చిన తెలంగాణను కుటుంబ పాలన కింద తీర్చిదిద్దుకున్నారని మండిపడ్డారు. నిరాశ నిస్పృహతో ఉన్న ప్రజలకు ఓదార్పును ఇచ్చే ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యపడు తుందని లక్ష్యంతో తెలంగాణ ప్రజలకు భరోసా కల్పించడానికే ఈ పాదయాత్ర చేస్తున్నామన్నారు. 41 రోజులుగా కొనసాగుతున్న ఈ యాత్రకు నియోజకవర్గ,మండల ప్రజల మనోభావాలను ఒక్కొక్కటిగా చెప్పుకునే ప్రజలకు వారి సమస్యలను తీర్చేందుకు వారికి తగిన ఓదార్పునిస్తానని హామీ ఇచ్చారు.అటవీ హక్కుల చట్టాన్ని తుంగలో తొక్కుతూ గత ప్రభుత్వాలు ఇచ్చిన భూములను బలవంతంగా గుంజుకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దతింపుతామని హెచ్చరిం చారు. సింగరేణి ప్రైవేటీకరణతో ఉద్యోగాలను కొల్లగొట్టడమే కాకుండా రిజర్వేషన్లు తుంగలో తొక్కు తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో బొగ్గు బావిలో బొంద కార్మికులు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా హెచ్చరించారు.

మన సంపద మనకే, మన కొలువులు మనకే, అని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో 9 సంవత్సరాల నుంచి నోటిఫికేషన్ వెయ్యకపోగా, ఇచ్చిన ఒక నోటిఫికేషన్ కు సంబంధించిన పరీక్ష ప్రశ్న పత్రాన్ని లీకేజీ చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వంపై విద్యార్థులు జీవితాలతో మాట్లాడుతున్నదని హెచ్చరించారు. నియోజకవర్గంలోకి రాగానే వచ్చే 2023 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మొట్టమొదటిగా గెలిచేది స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్లను ఇస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, భద్రాచలం ఎమ్మెల్యే పోదేం వీరయ్య, డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఇన్చార్జి బంద్రు శోభారాణి, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి దొమ్మాటి సాంబయ్య, పీసీసీ ప్రధాన కార్యదర్శి గంగారపు అమతరావు, ఎంపీటీసీలు రోండి రాజుయాదవ్, జాలిగపు వనమాల, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు యామిని సురేష్, మాజీ ఎంపిటీసీ జాలిగపు లక్ష్మీదుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలి



డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు

నవతెలంగాణ-మట్టెవాడ

వైద్యాధికారులు తమ పరిధిలోని అన్ని ఆరోగ్య కార్యక్రమాల అమలు ను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవలని హన్మకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు వైద్య సిబ్బందిని ఆదేశించారు. బుదవారం జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ కార్యాలయంలోఆయన అధ్యక్షతన వైద్యాధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాధి నిరోధక టీకాల వారోత్సవం సందర్భంగా పిల్లలకు, విద్యార్థులకు, పెద్దవారికి అందుబాటు లో ఉన్న వ్యాక్సిన్‌ల గురించి, వాటివలన కలిగే లాభాలను గురించి తెలియ చేయాలన్నారు. పాక్షికంగా లేదా అసలు టీకాలు వేసుకొని వారిని గుర్తించి వారికి షెడ్యూలు ప్రకారము టీకాలు వేయించాలన్నారు. ఉప కేంద్రాల వారిగా సమీక్షించి పురోగతి తక్కువగా ఉన్న వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అన్ని కార్యక్రమాలను ఆన్‌లైన్‌లో ప్రతిరోజు అప్ డేట్ చేయాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీని మొదటి త్రైమాసికంలో నే నమోదు చేయాలని, మూడవ నాలుగవ చెకప్ లు తప్పనిసరిగా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి హనుమకొండలో జరిగేలా చూడాలని, 102 వాహనంలో ఆశతోపంపించి వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఆసుపత్రిలో ప్రసవాలు ఎక్కువగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రసూతి దవాఖాన హనుమకొండ నందు టిఫా స్కాను ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ప్రమాదకర లక్షణాలున్న గర్భిణీ స్త్రీల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.100 శాతం ప్రసవాలు హాస్పటల్లో జరుగుతున్నప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలను ప్రోత్సహించాలని అలాగే సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు.

63 హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లలో వైద్యాధికారులు అందుబాటులో ఉన్నందున ఆరోగ్య కార్యక్రమాలతో పాటు ఆరోగ్యపర సంరక్షణకు సంబంధించిన యోగా, నడక, సైక్లింగ్ వంటి అంశాలపై ప్రజలలో అవగాహన కలిగించాలన్నారు. డిఎంహెచ్ఓ తో పాటు ప్రోగ్రాం అధికారులు మాతా శిశు సంరక్షణ, కంటి వెలుగు, వ్యాధి నిరోధక టీకాలు, ఎన్‌సిడి, ఆరోగ్య మహిళ, పిసిఎన్‌డిటి చట్టం అమలు, కీటక జనిత వ్యాధుల పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా సమీక్షా నిర్వహించడం జరిగింది.

ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ ఓ డాక్టర్ యాకుబ్ పాషా, ప్రోగ్రాం అధికారులు, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ ఉమాశ్రీ, డాక్టర్ గీతా లక్ష్మి, జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్ రెడ్డి, డిప్యూటీ డెమో కె.ప్రసాద్, పిహెచ్‌సి యూపిహెచ్‌సి వైద్య అధికారులు, సిహెచ్ఓ మాధవరెడ్డి, డిడిఎం ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

ఘనంగా భద్రకాళి కళ్యాణ బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-మట్టెవాడ

ఓరుగల్లు భద్రకాళి ఆలయంలో అంగరంగ వైభవంగా జరిగుతున్న భద్రకాళీ భద్రేశ్వరులు శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఐదవ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి నిత్యాహ్నికం నిర్వహించిన తరువాత చతుస్థానార్చన జరిపి ఉదయం అమ్మవారిని సూర్యప్రభవాహనంపైన సాయంకాలం హంస వాహనంపైన ఊరేగింపు జరిపారు. బుధవారం నాటి ఉత్సవానికి దాతలుగా వరంగల్ ,హనుమ కొండ పద్మశాలి సంఘం వ్యవహరించింది. పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, సుధారాణి వరంగల్ మేయర్ దంపతులకు ఆలయ ఈ.ఓ శ్రీమతి శేషుభారతి, ముఖ్య అర్చకులు చెప్పెల వెంకటనాగరాజ శర్మలు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించిన అనంతరం స్నపన మండపంలో జపహెూమార్చ నాబి . షేకములు నిర్వ హించిన పిమ్మట బలి హరణ జరిపి వాహన సేవలు నిర్వహించారు . ఆలయానికి విచ్చేసిన భక్తులకి పద్మశాలి సంఘంవారు మహా అన్నదాన ప్రసాద వితరణ జరిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి ప్రముఖులలో మాజీ ఎంఎల్ఏ శ్రీ వన్నాల శ్రీరాములు, సాంబారి సమ్మారావు, వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆడెపు రవీందర్, వొడ్నాల నరేందర్, కుసుమ సతీష్, ఈగమల్లేశం, గోరంటల రాజు, బేతి అశోక్, గుండు శ్రీనివాస్, బచ్చు ఆనందం, చిప్ప వెంకటేశ్వర్లు, వేముల నాగరాజు, రమేష్, గడ్డం వెంకన్న, కూచన హరినాథ్, యెలుగం సత్యనారాయణ, పరపతి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి : కొండేటి



నవతెలంగాణ-హసన్‌పర్తి

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం అందజేసి రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని మడిపల్లి, అనంతసాగర్, హసన్‌పర్తి గ్రామాలలో పంట నష్టపోయిన రైతు కల్లాలను, పైర్లను సందర్శించి రైతులను పంట నష్టం అంచనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో వరితో పాటు ఇంతర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలనుసకాలంలో ఏర్పాటు చేయకపోవడం వల్ల కల్లాలలో ఆరబోసిన ధాన్యం తడిసి మొలకెలెత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. ఇప్పటికైనపంటనష్టపోయిన రైతుల వివరాలను సేకరించి పంట నష్టాన్ని అంచ నావేసిన రైతులకు పరిహారంచెల్లించి ఆదుకోవాలని లేనిపక్షంలో దశలవారిగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హె చ్చరించారు. ఈ సందర్భంగా కొండేటి శ్రీధర్‌వెంట కార్పోరేటర్ గురుమూర్తి శివ కుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు కడిపికొండ సంతోష్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, మారపల్లి రాంచంద్రారెడ్డి, రైతులు కోమల రాజిరెడ్డి, గంట వెంకట్ రెడ్డి, మంద అంజయ్య, గౌడరాజయ్య, గుండం సుధాకర్, మారేపల్లి వెంకట్రెడ్డి, ఎడ్ల సుధాకర్, ఆకుతోట వేణు, సాయినిరాజు, మారపల్లి నరసింహారెడ్డి రైతులున్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ బండి బజారుకు చెందిన ప్రముఖ హెూటల్ ఖుర్షీద్ సోదరుడు మహ్మద్ జావీద్ కుమార్తె గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొన్న వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ బుధవారం ఎల్బీనగర్‌లోని ఖుర్షీద్ స్వగృహానికి వెళ్లినారు. కుర్షిత్ సోదరిని కూతురు పార్థివదేహం వద్ద నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. భగవంతుడు ఖుర్షద్ కుటుంబ సభ్యులు ఈ బాధ నుండి త్వరగా కోలుకొనే విధంగా మనోధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థించారు. పరామర్శించిన వారిలో ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్లు మహమ్మద్ పురా?న్,సురేష్ జోషి, వ్యాపారవేత్త మహమ్మద్ అలీ తదితరులు ఉన్నారు.

ఫెర్టి లైజర్ అండ్ ఫెస్టిసైడ్ యజమానుల కమిటీ

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండల ఫెర్టి లైజర్ అండ్ పెస్టిసైడ్ నూతన కమిటీ అధ్యక్షులు అర్శం కుమారస్వామిని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుదవారం ఆత్మకూర్ మండల కేంద్రంలోనూతన కమిటీని మండలంలోని ఫెర్టిలైజర్‌అండ్ పెస్టిసైడ్ షాపుల యజమానులు ఎన్ను కున్నారు. నూతన కమిటీ ఉపాధ్యక్షులు సిరంశెట్టి సుమన్, బైరి సూర్యప్రకాష్. ప్రధాన కార్యదర్శి పోతరాజు రాము, కోశాధికారి నర్మెట్టి రవితేజ, సహాయ కార్యదర్శి కంచ రవీందర్, ముఖ్యసలహా దారులు రేవూరి దేవేందర్ రెడ్డి,ముద్దం మల్లికార్జున్, తాటిపెళ్లి రవీందర్,ఆర్గనైజర్స్ మిరియాల రాజు, బలవంతుల రాజు,కార్యవర్గ సభ్యులు కొండగని ప్రసాద్, కీత రజినీకాంత్, బైరీ ప్రేమ్ కుమార్,వేల్దే రాజు ను ఎన్నుకున్నారు.

కార్యదర్శుల సమ్మెకు అనుమతించాలి



నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగాలు క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 28 నుండి సమ్మెకు వెళ్తున్న విషయము విధితమే. మండలంలో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఈనెల 28 తలపెడుతున్న సమ్మెకు అనుమతించాలని కోరుతూ స్థానిక ఎస్సై పిట్టల తిరుపతికి అనుమతిపత్రం అందజేసి సమాచారం అందించారు. ఎస్సై సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసుల రాంబాబు, పోశాల యుగేందర్, మహమ్మద్ హుస్సేన్, లాకావత్ దేవేందర్, అంబటి వరుణ్ కుమార్, బొడబాలు, చిట్టేహైమా, బైరి సోనీ, ఆబేదా బేగం పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని రావూరు గ్రామానికి చెందిన బండి ఎల్లగౌడ్ ఇటీవల తాటిచెట్టు పైనుండి పడి మతి చెందగా వారి కుటుంబాన్ని కౌండిన్య గౌడ పరపతి సంఘం పర్వతగిరి తరపున పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బండి సంతోష్ కుమార్, కౌండిన్య గౌడ పరపతి సంఘం అధ్యక్షులు, రంగు కుమార్, ఏ ఎం సి డైరెక్టర్ ఏకాంతం, తెలంగాణ గౌడ సంఘం మండల అధ్యక్షులు రంగు జనార్ధన్,మాజీ జడ్పీటిసి లూనావత్ పంతులు నాయక్, వీరగాని సాంబయ్య, బాల్య వెంకట్ రాజు, బూర శ్యామ్, మెరుగు వెంకన్న, గంధం సంపత్, దొమ్మటి లక్ష్మీనారాయణ, పుల్లూరి సారయ్య, రంగు కుమారస్వామి, కర్ణాటక నర్సింగం, శ్రీధర్, సాయిలు, బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పంట క్షేత్రాలను పరిశీలించిన ఏఈఓలు

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని గ్రామాలలో ఇటీవల కురిసిన అకాల ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షాలకు మొక్కజొన్న, వరి, పుచ్చ, మామిడి, మిర్చి పంటలు దెబ్బతిన్నాయి. బుధవారం వ్యవసాయ విస్తరణ అధికారులు అహ్మద్ రజా, రాకేష్, స్టెల్లాలు వర్షాలతో నేల వాలిన పంట క్షేత్రాలను వారు సందర్శించి పరిశీలించారు. మండల పరిధిలోని గ్రామాల్లో ఏ పంట ఎంత నష్టం వాటిల్లిందో క్లస్టర్ల వారీగా నివేదిక తయారు చేసి ఉన్నతాధికాలకు సమర్పిస్తామని తెలిపారు.

అకాల వర్షంతో తడిసిన ధాన్యం




నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లో మంగళవారం కురిసిన ఆకాల వర్షం కారణంగా రైతులు ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. దీంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటలు చేతి కొచ్చే సమయంలో ప్రకతి వైపరీత్యాల కారణంగా దెబ్బతింటున్నాయని దీంతో రైతు కుటుంబాలు రోడ్డునపడి దీనస్థితిలో వుండాల్సిన దుస్థితి నెలకొందని రైతులు విచారం వ్యక్తం చేశారు.ప్రభుత్వం గ్రామాల్లో సకాలం లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడమే ప్రధాన కారణం అంటున్నారు. ప్రతీ ఏటా వేసవి కాలం లో పంటలు చేతికొచ్చే సమయంలో ప్రకతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలతో దిక్కుతోచని స్థితిలో వుండాల్సిన దుస్థితి దాపురించిందంటు న్నారు. ఇప్పటికైనా రైతులు పండించే ప్రతీ గింజను ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి తగిన మద్దతు ధర కల్పించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారు.లేని పక్షంలో రైతులకు ఆత్మ హత్యలే శరణ్యం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనితరామకృష్ణ




నవతెలంగాణ-పరకాల

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు సద్వినిగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకష్ణ అన్నారు. బుధవారం పట్టణ పరిధి లోని 20వ వార్డు స్థానిక ఎస్ఆర్ స్కూల్లో ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్ కమిషనర్ శేషు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత- రామకష్ణ ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నీ ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నిరుపేదల అభివద్ధి ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తున్నారని అన్నారు .అందులో భాగంగా ఉచిత కంటి వెలుగు కార్యక్రమం ఒకటి అని ఈ ఉచిత కంటి వెలుగు కార్యక్రమం నిరుపేద ప్రజలకు ఎంతో దహత పడుతుందని అన్నారు .ప్రైవేట్ ఆస్పత్రిలో కంటి పరీక్షలు చేయించుకోలేని వారు ఈ ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని నిరుపేదలతో పాటు పట్టణ ప్రజలు ఈనెల 26, 27 మే 1 ,2 తేదీలలో ఏర్పాటుచేసిన క్యాంపు ను సద్వినిగం చేసుకోవాలన్నారు.

కంటి చూపు సక్రమంగా కనపడకపోయినా ,కంటికి పొరలు వచ్చిన ఉచిత కంటి వెలుగు కార్యక్రమం కి వచ్చి పరీక్షలు చేయించుకొని కంటి అద్దాలు తీసుకోవాలని ,కంటి ఆపరేషన్లకు సైతం పరీక్షలు నిర్వహించడం ఉచితంగానే ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురు జైపాల్ రెడ్డి ,స్థానిక వార్డు కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నాయకులు ,తదితరులు పాల్గొనగా అనంతరం స్థానిక 12వ వార్డు కౌన్సిలర్ బండి రమ-సదానందం ల వివాహ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.







జన సురక్ష పథకాల పై అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-బయ్యారం

నాబార్డు ఆర్థిక సౌజన్యంతో ఏపీజీవీబీ మండల బ్రాంచ్ ఆధ్వర్యంలో బుధవారం జన సురక్ష పథకాల పై ఖాతాదారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎఫ్ఎల్‌సి కౌన్సిలర్ ఎం. ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడు జన సురక్ష పథకంలో చేరి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలన్నారు. 18 నుంచి 50 సంవత్సరాలు ఉన్న ఖాతాదారుడు పీఎం జీవన జ్యోతి భీమా సంవత్సరానికి 436 రూపాయలతో రెండు లక్షలు సహజ మరణం ద్వారా, సురక్ష బీమా యోజన సంవత్సరానికి 20 రూపాయలతో భీమా చేసుకుంటే రెండు లక్షల భీమా ఉంటుందని తెలిపారు. ఏపీజీవీబీ అందించే సేవలు వ్యవసాయ పంటరుణాలు,ఎస్‌హెచ్‌కె రుణాలు సకాలంలో చెల్లిస్తే తక్కువ వడ్డీ వర్తిస్తుందన్నారు. బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీకి రుణాలు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ విజయ్ కుమార్, బ్యాంకు మిత్ర భాగ్యలక్ష్మి, ఖాతాదారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ లక్ష్మీ రాజీనామా

నవతెలంగాణ-గార్ల

బీఆర్ఎస్ పార్టీకి మండలానికి చెందిన జడ్పీటిసి జాటోత్ ఝాన్సీ లక్ష్మి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.మండల కేంద్రంలోని పొంగులేటి-కోరం కనకయ్యల క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇటీవల మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,మాజీఎమ్మెల్యే కోరం కనకయ్యలను పార్టీ నుండి సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తూ తనతో పాటు మరో 30 మంది మండల నాయకులు, వార్డు సభ్యులు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఝాన్సీ లక్ష్మి రాజీనామా అ పార్టీకి ఎంతటి ప్రభావం చూపిస్తుందోనని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.రాజీనామా చేసిన వారిలో గుండా వెంకటరెడ్డి, మిరా పఠాన్, బానోత్ సురేష్, కె.కుమార్ గౌడ్,అడెపు వెంకటేశ్వర్లు, బాదావత్ రవి, వెంకటేశ్వర్లు,శంకర్ తదితరులు ఉన్నారు.

దేశానికి ఆదర్శంగా బీఆర్ఎస్ పథకాలు : జెడ్పీటీసీ

నవతెలంగాణ-పెద్దవంగర

ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని జడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్ అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో 'కంటి వెలుగు' శిబిరాన్ని సర్పంచ్ దుంపల జమున సమ్మయ్యతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న 'కంటి వెలుగు' కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఓరుగంటి చిన్న యకయ్య, పాశం పరశురాములు, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నీలం సోమయ్య, సీనియర్ నాయకులు బొమ్మర బోయిన రాజు యాదవ్, మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్, వైద్యురాలు ఝాన్సీ, పంచాయతీ కార్యదర్శి హేమలత, ఏఎన్ఎంలు నాగజ్యోతి, హరిత, అంగన్వాడీ టీచర్ రేణుక, ఆశావర్కర్లు ముస్కు వసంత, కట్బోజు పద్మ పాల్గొన్నారు.

తెలంగాణ విభజన హామీలు నెరవేర్చాలి

మునిసిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్ర విభజనలో కేంద్రం ఇచ్చిన బయ్యారం కేంద్రంగా ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని మానుకోటలో నిర్వహించిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో తీర్మానించినట్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అన్యాయం చేస్తుంది అన్నారు. మానుకోటలో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రతినిధుల సభలో 18 తీర్మానాలు ఆమోదించినట్లు తెలిపారు. మానుకోట మున్సిపాలిటీలో కౌన్సిలర్లు ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఏకపక్ష నిర్ణయాలంటూ ఆరోపణ చేయడం సమంజసం కాదన్నారు. సిపిఎం, సిపిఐ కౌన్సిలర్లు సహకరించాలని అభివృద్ధిలో కలిసి రావాలని కాంగ్రెస్ ఉచ్చులో పడవద్దు అని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కౌన్సిలర్లు మరినేని వెంకన్న, ఎండి ఫరీద్, గోగుల రాజు, సలీం, గద్దె రవి, మారినేని రఘు, గంగాధర్, రాజు, ఖలీల్, శంకర్, కర్పూరపు గోపి పాల్గొన్నారు.

ముస్లిం రిజర్వేషన్ రద్దు రాజ్యాంగ వ్యతిరేకం

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణలో పర్యటించిన కేంద్ర మంత్రి అమిత్ షా ముస్లిం రిజర్వేషన్ రద్దు చేస్తామని ప్రకటించడం రాజ్యాంగ వ్యతిరేకమని కాంగ్రెస్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు తేజావత్ బెల్లయనాయక్ విమర్శించారు. బుధవారం మానుకోటలో ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బెల్లయ్య నాయక్ మాట్లాడారు.అమీత్‌షా వ్యాఖ్యలపైముస్లింల రిజర్వేషన్లపై సీఎం కేసీఆర్ స్పందించాలని కోరారు.ఈసమావేశంలో పట్టణఅధ్యక్షులు పోతురాజు, కౌన్సిలర్లు తాళ్లపల్లి జగన్, భూక్య సునీత, శ్రీను, భూక్య రవి, పెరుమాండ్ల గట్టయ్య, జిన్నా రెడ్డి వెంకటేశ్వర్లు, సిహెచ్ వెంకటేశ్వర్లు, గూగుల్ వెంకట్, లింగాల వీరభద్రం, సంపతి రామచంద్రు, నాగేష్, కొత్త యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.

కుట్టు మిషన్ శిక్షణలో నైపుణ్యాన్ని పొందాలి

నవతెలంగాణ-తొర్రూరు

మహిళలు కుట్టు మిషన్ శిక్షణలో నైపుణ్యాని పొందాలని చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ సురేందర్ రెడ్డిలు అన్నారు. బుధవారం రెండో విడత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ సహాయకురాలు పంజా కల్పనతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఏన్నమనేని శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్ కర్నే నాగజ్యోతి నాగరాజ్, కౌన్సిలర్లు గజానంద్, గుగులోత్ శంకర్, కొలుపుల శంకర్, కో ఆప్షన్స్ సభ్యులు మహమ్మద్ జలీల్, నాయకులు బిజ్జల అనిల్, కుర్ర శ్రీనివాస్, మహిళా సంఘం అధ్యక్షురాలు బంధు విజయ పాల్గొన్నారు.

తుఫాను నుండి పంటలను ఎలా కాపాడుకోవాలి

నవతెలంగాణ కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం ఇనుగుర్తి మండల గ్రామాలలో,తుఫాన్ హెచ్చరికలు ఉన్న దృష్ట్యా మహమూద్ పట్నం, కోమటిపల్లి గ్రామాల రైతుల పంట క్షేత్రాలు, వడ్ల కొనుగోలు సెంటర్లను సందర్శించి రైతులకు పంటలను కాపాడుకునే విషయంలో పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. మరో రెండు రోజుల వరకు తుఫాన్ హెచ్చరికలు ఉన్న దృష్ట్యా రైతు సోదరులు పంట ఉత్పత్తులను కోయకూడదని, వారు సూచించారు. కోసిన వరి మెదల మీద గాని, వరి పొలం కోతకు వచ్చి అడ్డం పడిపోయినట్లయితే రెండు శాతం ఉప్పు ద్రావణాన్ని (50 గ్రాముల ఉప్పు ఒక లీటర్ నీటికి) పై పాటుగా పిచికారి చేయడం వలన, పంటలలో మొలక శాతం 20 రోజుల వరకు రాకుండా ఆగుతుందని, అలాగే వరి గింజ రంగు మారదని వారు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతు సోదరులు తాటి పత్రిలు కప్పి అకాల వర్షాల నుంచి ధాన్యాన్ని కాపాడుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, రైతుబంధు సమితి సభ్యులు, వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులు పాల్గొన్నారు.

కంటి వెలుగుతో జీవితాలలో వెలుగులు : వనాకర్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

కంటి వెలుగు జీవితాలలో వెలుగు నింపడానికి చేపట్టిన కార్యక్రమం అని డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి అన్నారు. బుధవారం ఖానాపురం గ్రామంలో కంటి వెలుగు శిబిరం కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడుతూ బీద వారికి, వృద్ధులకు కంటి వెలుగు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది డాక్టర్ శృతి, విజయ్ కుమార్ కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్, నుతి కృష్ణ రాజారామ్, నరేష్, రామాంజలిదేవి, సునీత, పద్మ, రజిత అంగన్వాడీ సిబ్బంది, రాజేశ్వరి పాల్గొన్నారు.

బిల్లులు రాక చేపల వేటకు కూలీగా వెళ్లిన సర్పంచ్

నవతెలంగాణ-గార్ల

తెలంగాణ ప్రభుత్వం పంచాయతీలకు నిధులు కేటాయించకపోవడంతో బిల్లులు రాక సర్పంచుల పరిస్థితి అధ్వానంగా తయారైంది. పంచాయతీలలో చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో మండలంలోని మద్దివంచ గ్రామ పంచాయతీ సర్పంచ్ కుసిని బాబురావు చేపలు పట్టడానికి వెళ్తున్నాడు. చేసిన పనులకు బిల్లులు రాక ఇటు రోజు వారి పంచాయతీ మెయింటన్స్ చేయడానికి పెట్టుబడి పెట్టడానికి ఆర్థిక ఇబ్బందులు తాళ్ళ లేక చేపల వేటకు వెళ్తున్నట్లు సర్పంచ్ బాబురావు తెలిపారు. ఇకనైనా పంచాయతీలకు బిల్లులు చెల్లించాలని కోరారు.

హమాలీల ఛలో హైదరాబాదు గోడ పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-గార్ల/డోర్నకల్



హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేసి హమాలీ కార్మికులకు అందరికీ సంక్షేమ పథకాలను అందించాలని సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశం డిమాండ్ చేశారు. డోర్నకల్ మండల కేంద్రంలోని హమాలీల అడ్డ సెంటర్‌లో ఈ నెల 29న హమాలీలు తలపెట్టిన ఛలో హైదరాబాద్ గోడ పత్రికను బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. హమాలీలకు భారంగా మారిన 50కేజీలకు మించి బరువును నిషేధించాలని, 55 సంవత్సరాల వయస్సు దాటిన హమాలీలకు 6 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, వివిధ రంగాలలో పని చేస్తున్న హమాలీ లకు పని ఉద్యోగ భద్రత, కనీస వేతనం,ప్రభుత్వ గుర్తింపు కార్డులు, యూనిఫాం, ప్రమాద భీమా, ఇనూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. 29 న హైదరాబాదులో జరిగే హమాలీల అందోళన కార్యక్రమానికి హమాలీలు అధిక సంఖ్యలో హజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు కొత్త నర్సింహ, మల్లయ్య,కొమరయ్య, లింగస్వామి, నరసింహరావు, యం.వెంకటనారాయణ, అన్వర్, కృష్ణ, షబ్బీర్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-రఘునాథపల్లి

రఘునాథపల్లి మండల కేంద్రం సీఐటీయూ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం బుధవారం జరిగింది. సమావేశానికి సీఐటీయూ మండల నాయకులు బైరగొని బాలయ్య అధ్యక్షతన సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని, కాబట్టి బిజెపి ప్రభుత్వాన్ని బొందపెటాలంటే అన్ని రంగాల కార్మికులు ఎకమై పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా గ్రామ గ్రామాన మేడే రోజు ఎర్ర జెండా ఎగురవేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మండల కన్వీనర్ పొదల నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, కాడరి ఆంజనేయులు, వారాల రాజు, షాడ వెంకటయ్య, మల్లేష్, అంజయ్య, ఆవులు కాజా, వెంకటయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓటరు జాబితా : కలెక్టర్

నవతెలంగాణ-ములుగు



ఎన్నికల కమిషన్ నిబంధనలు పకడ్బందీగా పాటిస్తూ సకాలంలో నిర్దేశిత ఎన్నికల పనులు పూర్తి చేయాలని కలెక్టర్ యస్ క్రిష్ణ ఆదిత్య తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి. రవికిరణ్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌లతో ఓటర్ జాబితాలో ఎఫ్ఎల్సి, పిఈటీ తొలగింపు, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారులను నియమించేందుకు ప్రతిపాదనలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం, నిర్దేశించిన నమూనాలో మూడు రోజులలో పంపాలని ఆయన తెలిపారు. జూన్ మాసంలో ఈవిఎం, వివిప్యాట్ల ఎఫ్ఎల్సి నిర్వహించాలని, రాజకీయ పార్టీలకు ముందస్తు సమాచారం అందించి వీడియో రికార్డింగ్ నిర్వహిస్తూ ఎఫ్ఎల్‌సి పూర్తి చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం ఉద్యోగులకు, సిబ్బంది శిక్షణ అందించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి మాస్టర్ ట్రయినర్ల నియామక ప్రతిపాదనలు ఏప్రిల్ నెలాఖరు వరకు అందించాలన్నారు. జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించి, మినెట్స్‌ను ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఆయన సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఏప్రిల్ ఒకటి నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పిస్తూ సప్లిమెంటరీ ఓటరు జాబితా విడుదల చేయాలని, జిల్లాలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఓటరుగా నమోదు చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో గత అనుభవాలు దృష్టిలో ఉంచుకుని ఓటింగ్ తక్కువనమోదైన ప్రాంతాల్లో ఓటరు ప్రాముఖ్యత కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహించేందుకు ప్రణాళిక తయారు చేసుకోవాలని, జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో స్వీప్ యాక్టివిటిస్ కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు.గరుడ యాప్‌లో ప్రతి బూత్‌స్థాయి అధికారి తప్పనిసరిగా లాగిన్ అయ్యేలా ఈఆర్‌ఓలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య మాట్లాడుతూ ప్రతి శుక్రవారం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించి ఓటరు జాబితాలో వచ్చే మార్పులు, ఎన్నికల కమిషన్ సూచనలు వివరించాలని కలెక్టర్ తెలిపారు.ఈ వీడియో సమావేశంలో డిఆర్‌ఓ రమాదేవి, ఎలక్షన్ సెల్‌డిటి విజయ్ పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ పాలన బొంద పెట్టాలి : కొమురయ్య

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాల పాలనను బొంద పెట్టేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల వలె పనిచేయాలని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఈర్ల కొమురయ్య కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం పాలకుర్తిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అధ్యక్షతన నియోజకవర్గస్థాయి సమావేశాన్ని ఏర్పాటుచేశారు.ఈసందర్భంగా టిపిసిసి సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్‌తో కలిసి కొమరయ్య మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని బలమైన కాంగ్రెస్ కార్యకర్తల అభిప్రాయం మేరకు పాలకుర్తి నియోజకవర్గంలో బలమైన ఎమ్మెల్యే నాయకుడిని పంపించేందుకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ కార్యకర్తలు విభేదాలను విడనాడి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చక్రాల రఘు, అనుములమల్లారెడ్డి, నల్లశ్రీరాములు, జాటోత్ హమ్యా నాయక్, గిరగాని కుమారస్వామి గౌడ్, పెద్ది కృష్ణమూర్తి, ధరావత్ సురేష్ నాయక్, జక్కుల రామ్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్, ముద్దసాని సురేష్ పాల్గొన్నారు.

మహాత్మా హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని మల్లంపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గంగారపు మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో బుధవారం మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ ఆర్థిక సహాయాన్ని ప్రకటించడంతో మహాత్మ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు జిలుకర తిరుమల్ మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

టీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు అన్నారు. బుధవారం జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్‌తో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని హరిపిరాల వెంకటాపురం ఎంపిటిసిల పరిధిలో కర్కాల అమర్‌సింగ్‌తండా దుబ్బతండ గ్రామాల ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని ఐదు గ్రామపంచాయతీలకు చెందిన సుమారు 1500 మంది పార్టీ ప్రతినిధులు హాజరవుతారని ఈ సమ్మేళనాన్ని అరిపిరాల గ్రామంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానంపై మంత్రి దయాకర్ రావు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారని ప్రధానంగా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు సమీక్షించడం పార్టీని పటిష్ట పరచడం పెండింగ్ పనులు పూర్తి చేయడం లాంటి కార్యక్రమాలు సమీక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ రాష్ట్ర డైరెక్టర్ వెంకట నారాయణగౌడ్, సర్పంచ్ రావుల మమతా జగదీష్ రెడ్డి, రావుల సురేష్ చందర్ రెడ్డి, ఎర్ర సంపత్, వల్లపు మల్లయ్య, గద్దల బిక్షపతి, సెగ్యమ్ సురేందర్, సర్పంచ్ విజయకుమార్, ఐలయ్య, రాజు, పసులారి వెంకన్న, కొండ వెంకన్న, రాజ లింగారెడ్డి, కొదుమునూరు సుధాకర్, సురేష్, నాయక్ విజయ్ కుమార్, సుధాకర్, వల్లపు రాఘవులు, సింగిల్ విండో డైరెక్టర్ ఐలయ్య సైదులు, రాజయ్య, పాష,మురళి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గద్దె కూల్చిన గుర్తు తెలియని వ్యక్తులు

నవతెలంగాణ-పెద్దవంగర



మహబూబాబాద్ జిల్లా, పెద్ద వంగర మండలం, బొమ్మకల్ గ్రామంలోని బీజేపీ పార్టీ గద్దెను మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కూల్చి వేశారు. విషయం తెలుసుకున్న ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య, లేగ రామ్మోహన్ రెడ్డిలు దుండగులు కూల్చిన పార్టీ గద్దెను జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ కలిసి బుధవారం పరిశీలించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ పూసల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు పరిపాటి రామ్మోహన్ రెడ్డి, మేడేపల్లి సోమన్న, జిల్లా అధికార ప్రతినిధి చింత సజన్, మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్, దళితమోర్చా జిల్లా కార్యదర్శి తలారి సోమన్న, సోషల్ మీడియా ఇంచార్జ్ సాయిని రవి, మండల ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, బీజేవైఎం జిల్లా నాయకులు నూకల నవీన్, కొడకండ్ల మండల అధ్యక్షుడు పులిగిల్ల ఉపేందర్, దేవరుప్పుల మండల అధ్యక్షుడు భాగాల నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థికి బంగారు పతకం

నవతెలంగాణ-మహబూబాబాద్

ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్లో శ్రీ చైతన్య విద్యార్థి పిల్లి శ్రీహస్యకు డిఇఓ రామారావు బంగారు పతకం ప్రశంసా పత్రం ట్యాబ్ బహుమతిగా అందజేశారు.బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఏడాది ఫిబ్రవరిలో జరిగిన సెకండ్ లెవెల్ పరీక్షలో ఆరో తరగతి విద్యార్థిని శ్రీహర్షకు బహుమతి వచ్చినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ దాసరి మధు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే తమ పాఠశాల నుండి సుమారు 400 మంది విద్యార్థులు మొదటి దశలో పాల్గొనగా 188 మందికి విద్యార్థులకు ఎంపిక అయ్యారని తెలిపారు. సెకండ్ లెవెల్ పరీక్షలో పిల్లి శ్రీహస్య ట్యాబ్ బహుమతిగా సాధించిందని తెలిపారు. ట్యాబ్ బహుమతిగా పొందడం మానుకోట చరిత్రలో మొదటిసారి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం చేతన్, ఆర్ఐ జయప్రకాష్, నాగేంద్ర, వైస్ ప్రిన్సిపాల్ భార్గవి, ఏవో సుధాకర్, శ్రీ హర్ష తల్లిదండ్రులు కమల్ కిషోర్ దంపతులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాల అకౌంటెంట్ తొలగింపు

నవతెలంగాణ-గూడూర్

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాలలో అక్రమాలపై నివేదిక ఆధారంగా జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు పాఠశాల అకౌంటెంట్‌ను విధుల నుండి తొలగిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం స్పెషల్ ఆఫీసర్లు సస్పెండ్ చేయగా బుధవారం అకౌంటెంట్‌ను విధుల నుండి తొలగించడం జరిగింది.

హనుమాన్ భక్తులకు బియ్యం అందజేత

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం స్టేషన్‌కు చెందిన హనుమాన్ భక్తులకు 50 కేజీల బియ్యంను గోపా డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ అందజేశారు.ఈ హనుమాన్ భక్తులు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలతో 41 రోజులు గడిపి కొండగట్టులో దీక్ష విరమణ చేస్తారు.సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ హనుమాన్ భక్తులకు బియ్యం అందజేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని, దీక్ష తీసుకున్న స్వాములు భక్తి,శ్రద్ధలతో దీక్షను పూర్తి చేసుకొని ఆయూర్, ఆరోగ్యాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దామారకొండ ప్రవీణ్, స్వాములు సుధాకర్ స్వామి, కిషన్ స్వామి, రాజు స్వామి, సందీప్,స్వామి, శ్రీ హర్ష స్వామి, సుధాకర్ స్వామి, శ్రీకాంత్ స్వామి, కుమారస్వామి స్వామి వినోద్ స్వామి, శ్రీను స్వామి, రవి స్వామి,లు పాల్గొన్నారు.

రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో ఎన్నికైన నాయకులు

నవతెలంగాణ-బయ్యారం



అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో మండలానికి చెందిన నాయకులు ఎన్నికయ్యారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 24, 25 తేదీలలో జరిగిన అఖిల భారత రైతుకూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో రాష్ట్ర నాయకులుగా మహబూబాబాద్ జిల్లా నుండి మండలానికి చెందిన నాయకులు రాష్ట్ర కోశాధికారిగా నందగిరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులుగా జి.సక్రు, ఎస్.పుల్లయ్యలు ఎన్నికయ్యారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర నాయకులుగా మా బాధ్యతను కొనసాగిస్తూ రాబోయే కాలంలో రాష్ట్రంలో జిల్లాలో బలోపేతమైన ఉద్యమాన్ని తయారుచేసి ప్రభుత్వ రైతువ్యతిరేక విధానాల పై ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

వేసవిలో పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-తొర్రూరు

వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని తొర్రూరు ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు. బుధవారం తొర్రూరు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడారు. ఎండ వేడి నుంచి సేద తీరడానికి సరదా కోసం తోటి స్నేహితులతో కలిసి సమీపంలోని చెరువులు, కుంటలు, బావుల వద్దకు ఈతకు వెళ్ళకుండా చూసుకోవాలని సూచించారు. మైనర్ పిల్లలు ద్విచక్రవాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహన యాజమానిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటమని హెచ్చరించారు. పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే వరకు పిల్లల మేధాశక్తికి ఉపయోగపడేలా సాంకేతిక పరిజ్ఞానంతో పిల్లలకు కాలక్షేపం అయ్యేలా చూడాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు.

అకాల వర్షానికి తడిసి ముద్దైన వరి ధాన్యం

నవతెలంగాణ-పెద్దవంగర

మండల పరిధిలోని పలు గ్రామాలలో ఐకేపీ, పీఏసీఎస్ సెంటర్ల వద్ద వరి ధాన్యాన్ని ఆరబెట్టగా మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి పరుదాలలో ఆరబెట్టి ఉన్న వడ్లు తడిసి ముద్దైంది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందే సమయంలోనే వర్షం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని వెంటనే సేకరించాలన్నారు. అలాగే రైతులు పండించిన వరి ధాన్యం అకాల వర్షానికి తడిసిన ఎలాంటి తరుగులేకుండా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. అకాల వర్షానికి నేల వాలిన వరి పొలంలోనే వడ్లు రాలి తీవ్ర నష్టం వాటిల్లిందని, రైతులు ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నష్టపోయిన రైతుల పూర్తి వివరాలు సేకరించి, రైతుకు నష్ట పరిహారం చెల్లించాలని రైతులు కోరారు. కాగా మండలంలోని కొరిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని తహశీల్దార్ రమేష్ బాబు పరిశీలించారు. ఆయన వెంట ఆర్ఐ భూక్య లష్కర్, రైతులు ఉన్నారు.

చిన్నారికి బారసాల చేసిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

నవతెలంగాణ-ములుగు

దివ్యాంగుల చిన్నారికి సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ బారసాల చేసి ఆశీర్వదించారు.ములుగు జిల్లా కేంద్రానికి చెందిన దివ్యాంగులైన తూముల శోభ- శ్రీనివాస్ దంపతుల బాబుకు (21 రోజులు) బారసాలకు వెళ్లిన తస్లీమా బుధవారం చిన్నారి బాబుకు బారసాల చేసి, ప్రత్యూష్ అనే పేరు నామకరణం చేశారు. తస్లీమా చిన్నారి బాబుకు నూతన వస్త్రాలు అందించి ఆశీర్వదించారు.

ములుగు డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రవీందర్

నవతెలంగాణ-ములుగు

ములుగు నూతన డిఎస్పిగా నాలువాలా రవీందర్ బుధవారం బాధలు స్వీకరించారు. ముందుగా జిల్లా ఎస్పీ గౌస్ ఆలంను ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. 2009 సబ్ ఇన్స్పెక్టర్ బ్యాచ్‌కి చెందిన రవీందర్ ఇంటలిజెన్స్ విభాగంలో డిఎస్పిగా విధులు నిర్వహించి బదిలీ పై ములుగు జిల్లా కేంద్రం డిఎస్పిగా వచ్చారు. కాగా గతంలో అప్పటి ఖమ్మం జిల్లా, ప్రస్తుత ములుగు జిల్లా వెంకటాపురం సిఐగా విధులు నిర్వహించారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన హమాలి కార్మికుడు గోరిగే గట్టయ్య మరణించారు. బుధవారం భౌతికాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల కుమార్, మొటికె యాదగిరి, పెరబోయిన వీరస్వామి, బర్ల అంజయ్య, కోమరయ్య, రవి, రాంనర్సయ్య, శ్రీను, గోరిగే సోమయ్య, వెంకన్న, పర్శ రాములు, వెంకట్రామిరెడ్డి, వల్లల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పరామర్శ....

మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన గొరిగే గట్టయ్య బుధవారం అకాల మరణానికి చింతిస్తు వారి ఆత్మ కు శాంతి కలగాలని కోరుకుంటూ వారికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో నెల్లుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు కొయ్యడ రామ లింగం, కడకంచి గట్టయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్సింగ, రమేష్, అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింగ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ వాసుదేవ్‌కు బీజేపీ నేతల పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు

సీనియర్ జర్నలిస్ట్ నంద్యాల వాసుదేవ్ అనారోగ్యంతో బాధపడుతుండగా బిజెపి జిల్లా నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్తల సేకరణలో జర్నలిస్టులు ఒత్తిడికి గురవుతూ ఉంటారని, రిపోర్టర్లు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బీరవెల్లి సురేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ జిల్లా నేత వెలుకూచి నాగయ్య శాస్త్రిలు విలేకరులకు సూచించారు. మండలానికి చెందిన జర్నలిస్టు పంజాల వాసుదేవ్ హార్ట్ వ్యాధితో తీవ్ర అనారోగ్యానికి గురై ఇటీవల చికిత్స పొంది వచ్చిన క్రమంలో బుధవారం చిన్ననాగరంలోని వాసుదేవ్ స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్యం పట్ల వారు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొత్త సమ్మిరెడ్డి, ఇనుగుర్తి మండల అధ్యక్షులు పి.దేవరాజు గౌడ్, గీతా సెల్ మండల అధ్యక్షులు గుండ్లపల్లి రాములు గౌడ్ పాల్గొన్నారు.



24 గంటల్లోనే బర్త్ డోసెస్ ఇప్పించాలి

వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ-ములుగు

బిడ్డకు పుట్టిన 24 గంటల్లోనే బర్త్ డే ఇప్పించి వ్యాధులు రాకుండా కాపాడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య పిలుపు నిచ్చారు. జిల్లాలోని వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ సార్వత్రిక టీకాల వారోత్సవాలు 24 ఏప్రిల్ నుండి 30 ఏప్రిల్ వరకు నిర్వహిస్తున్న సందర్భంగా అవగాహన ర్యాలీ, సమావేశము ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెంకటాపూర్ వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ అధ్యక్షతన బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ సార్వత్రిక టీకాల వారోత్సవాల్ని ఉద్దేశించి వైద్య సిబ్బందికి, ప్రజలకు పలు రకాల సూచనలు చేశారు. బిడ్డకు పుట్టిన వెంటనే బర్త్ డోసెస్ 24 గంటల్లో ఇప్పించాలని, బిడ్డకు వ్యాధులు రాకుండా కాపాడాలని తెలిపారు. బిడ్డకు టీకాలు ఇప్పించడం వలన వ్యాధులు రాకుండా టీకాలు పిల్లల్ని రక్షిస్తాయని తెలిపారు. ప్రతీ బుధ, శనివారం వారిని టీకా కేంద్రానికి తీసుకురావాలని ఇది వారి ప్రధాన బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ ములుగు గ్రామ సర్పంచ్ మేడబోయిన అశోక్, వైద్యాధికారి డాక్టర్ రిషిత, వైద్యాధికారి డాక్టర్ మహబూబ్ పాషా ఆయుష్,జిల్లా కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య, సిహెచ్ఓ దుర్గారావు, సంపత్ రావు సదానందం, హెచ్ ఈ సంపత్ పీహెచ్ఎన్ శోభ, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ములుగు

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాపయ్యపల్లి గ్రామ ఉపసర్పంచ్ జానపట్ల సంపత్ పిలుపు నిచ్చారు. వెంకటాపూర్ మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలోకంటి వెలుగు కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంపత్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రిషిత, గ్రామస్తులు లావుడియా సమ్మయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ మేకల ఇందిరా రవి, బిఆర్ఎస్ కార్యకర్తలు గాజుల రాజ నర్సయ్య, గుండారం రమేష్, బండారి చుక్కయ్య, దండే రాజయ్య, కంప్యూటర్ ఆపరేటర్ శోభ, సుమ, డిఈఓ అఫ్రిన్, ఏఎన్ఎం ఫాతిమా, ఆశ వర్కర్ రామలీల, భాగ్యలక్ష్మి, గ్రామస్తులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు.బుధవారం మండలంలోని కంఠయపాలెం, కొమ్మన్నపల్లి తండా గ్రామాలలో డిఆర్ డిఏ సెర్ప్ ఐకెపి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక సర్పంచులు నరెడ్ల శ్రీపాల్ రెడ్డి,పాడ్యా రమేష్ నాయక్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారుల మోసాలకు పాల్పడకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యంను అమ్ముకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ శ్యామ్ సుందర్ రెడ్డి, మండల కో ఆప్షన్ షేక్ అంకూస్, ఎంపీటీసీ పల్లె దేవమ్మ, ఉప సర్పంచ్‌లు గజ్జి రామ్మూర్తి, గుగులోతు మంగి, ఏపిఎం ఉపేందర్, నాయకులు భూక్య బాసు, గుగులోతు జాదు, శ్రీధర్ రెడ్డి, సీసీలు వెంకటయ్య, ఉషారాణి, సాయి మల్లు, జితేందర్, మల్లయ్య, ఎల్లయ్య, మంగమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం అందించడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-తొర్రూరు

వడగాళ్ల వానలతో నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు విమర్శించారు. బుధవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వడగాళ్ల వర్షాలతో వివిధ రకాల పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ జిల్లాకు వచ్చి రైతులను పరామర్శించారని, పంట నష్టపోయిన రైతుల ఖాతలో నష్టపరిహారం వేస్తామని నేటికీ ఖాతాలో వేయకుండా రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కందాడి అచ్చిరెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు కోటగిరి సుదర్శన్, తాళ్లపల్లి బిక్షం గౌడ్, బీసీ సెల్ నాయకులు నల్లమాస సమ్మయ్య, కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బచ్చలి లక్ష్మణ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ధారావత్ దేవేందర్ నాయక్, నాయకులు తూనం శ్రావణ్ కుమార్, రాయిపల్లి రాజు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితురాలికి లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఇనుగుర్తి మండలం అయ్యగారిపల్లికి చెందిన గాజుల పావని క్యాన్సర్‌తో బాధపడుతుండగా ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం కేసముద్రం లయన్స్ క్లబ్ సభ్యుడు మామిడి అశోక్ రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కేసముద్రంలో బుధవారం ఈ నగదును క్లబ్ పాస్ట్ జడ్పీ చిర్ర యాకాంతంగౌడ్, చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.చంద్రశేఖర్, కార్యదర్శి లక్కాకుల సత్యనారాయణ చేతుల మీదుగా బాధితురాలికి అందజేశారు. క్లబ్ పాస్ట్ జడ్పీ చిర్ర యాకాంతంగౌడ్ తన పెళ్లి రోజు సందర్భంగా రూ.2వేలు బాధితురాలికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా పాస్ట్ జడ్పీ చిర్ర యాకాంతంగౌడ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని గుర్తించి ఆర్థికంగా ఆదుకున్న మామిడి అశోక్‌ను అభినందించారు. లయన్స్ క్లబ్ స్ఫూర్తితో మరింత మంది స్పందించి బాధితురాలికి వైద్య ఖర్చుల కోసం సహాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో క్లబ్ పాస్ట్‌ప్రెసిడెంట్ బోగోజు నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులు బెజ్జం ప్రేమ్ కుమార్, చింతా కరుణాకర్, పరాంకుశం శ్రీహరి, మంచెన సతీష్, బింగి శంకర్, బాధితురాలు గాజుల పావని భర్త యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎకరాకు 50 వేల నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-కొత్తగూడ

అకాల వర్షాల కారణంగా పంటలు నేలరాలి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఎంపీపీ బానోత్ విజయ రూప్ సింగ్, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాల కారణంగా మండలంలోని మోకాళ్ళపల్లి గ్రామానికి చెందిన రైతు భూపతి రమేష్ ఇల్లు పూర్తిగా నేలమట్టం కావడంతో ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం గ్రామానికి చేరుకొని నేలమట్టమైన ఇంటిని పరిశీలించారు. అనంతరం ఇంటి యజమాని భూపతి రమేష్‌కు 2000 రూపాయల ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ విషయం ఎమ్మెల్యే సీతక్క దృష్టికి తీసుకుపోగా ఇల్లు లేదని రంది పెట్టుకోవద్దని ప్రభుత్వ పరంగా నూతనగృహం మంజూరుకై సాంక్షన్ చేయిస్తామని భరోసా కల్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర బోయిన మొగిలి, పిఎసిఎస్ డైరెక్టర్ బోనగిరి యాకయ్య, సర్పంచ్ బంగారి భారతి కిషన్ రావు, బుర్క లక్ష్మయ్య, భూపతి నారాయణ, వంక రామయ్య, ఈక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

వివిధ శాఖల అధికారులకు సీపీఆర్ పై శిక్షణ

నవతెలంగాణ-గూడూరు

వివిధ శాఖల్లో విధులు వేస్తున్న అధికారులకు సిపిఆర్ పై తీగలలేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాంబాబు, అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి యమున శిక్షణ కల్పించారు. బుధవారం మండలంనీ భూపతిపేట రైతు వేదికలో శిక్షణ ఇచ్చారు. గుండెపోటు వచ్చినప్పుడు కింద పడిపోగానే వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి క్షుణ్ణంగా వివరించారు. పడిపోయిన వ్యక్తిని ఎలా రక్షించాలో కూడా కృత్రిమ బొమ్మ ద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం.అశోక్ కుమార్, ఎంపీడీవో రోజా రాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పాబోజు రాములమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని వారి కుటుంబాన్ని పార్టీ నాయకులు, ఎఐసిసి ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ బెల్లయ్య నాయక్ వేరువేరుగా పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాములమ్మ కుటుంబానికి క్వింటా బియ్యం 12,600 నగదును ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నునావత్ రమేష్, మండల పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి, మండల యూత్ నాయకులు బుడిగ సతీష్ గౌడ్, బ్రాహ్మణపల్లి సర్పంచ్ యాకయ్య, బత్తుల రామన్న, సమ్మెట శీను, డోనీకల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-నల్లబెల్లి

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఎంసిపిఐయు మండల కార్యదర్శి దామ సాంబయ్య ఆధ్వర్యంలో బుధవారం తహసిల్దార్‌కు వినతి పత్రం అందించారు. మండలంలో గత మూడు నాలుగు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న, వరి, పంటలను మామిడి తోటలు ధ్వంసం కావడం జరిగిందని ప్రత్యక్షంగా పంట పొలాలను పరిశీలించి ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని గ్రామాలలో ఇండ్లు కూలిపోయాయని ఇండ్లు కూలిపోయిన వారికి ప్రభుత్వం పక్క ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి 50,000 నష్టపరిహారం ప్రభుత్వం అందించి ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి మార్తా నాగరాజు, కొమురయ్య, రాజశేఖర్, బోళ్ల సుదర్శన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలే బలవర్ధక పోషకాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

చిరుదాన్యాలే బలవర్ధక పోషకాలు అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసూన అన్నారు. మండలంలోని ముచ్చర్ల హెల్త్ సబ్ సెంటర్‌లో ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సమితి ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలకు, అంగన్‌వాడీ టీచర్లకు, మహిళలకు చిరుదాన్యాల మీద, బాల్య వివాహాల మీద అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుదాన్యాలు తినడం వల్ల కలిగే లాభాలతో పాటు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం మండల కోఆర్డినేటర్ ఈసంపెల్లి సుదర్శన్, డాక్టర్ కీర్తి, మెడికల్ సూపర్వైజర్ రమేష్, ఏఎన్ఎం సత్యవతి, ఆశా కార్యకర్తలు కవిత, అంగన్‌వాడి టీచర్లు ఉమారాణి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతున్న యువత

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి




నవతెలంగాణ-ఆత్మకూర్

బిఆర్ఎస్ ప్రభుత్వంలో అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతున్న యువత,ప్రజలు పార్టీలో చేరుతున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వంగాల భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుంచి యువకులు బిఆర్ఎస్ లో చేరాగా వారందరికీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పార్టీ కండువా కప్పి స్వాగతించారు. అనంతరం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతు ముఖ్యంత్రి కెసిఆర్ అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలను అందుకుంటున్న ప్రజలు యువత బిఆర్ఎస్ పార్టీకి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. పరకాల నియోజకవర్గంలో ప్రభుత్వం నుండి కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నానని.. అభివృద్ధిని చూసి పార్టీలో చేరేందుకు వస్తున్నారని అన్నారు. వారందరికీ అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి అన్ని విధాలుగా ఆదుకుంటానని అన్నారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని ఎవరికీ ఎవసరం వచ్చిన నేరుగా వచ్చి నన్ను కలిస్తే వెంటనే మీ సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి భరోసానిచ్చారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అందించానని నియోజికవర్గ ప్రజలకు కూడా అందిస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో వైస్ రేవూరి ఎంపీపీ సుధాకర్ రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షులు పాపని రవీందర్,బిఆర్ఎస్ నాయకులు దేవేందర్, ఉప్పుల వెంకటేష్, ఉప్పుల రాజేష్, ఉప్పుల శ్రీకాంత్, బొచ్చు రేవంత్, చాపర్తి రాజ్ కుమార్, రామ్మూర్తి , వంగాల సీతారాం రెడ్డి, మండల ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి




నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని గ్రామాలలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మక్కజొన్న, వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయ కులు చిలుకల కొమురయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో బుధవారం ఎంసిపిఐ (యు), సిపిఐ(ఎం) నాయకులు సంయుక్తంగా నేల వాలిన మొక్కజొన్న, వరి పంట క్షేత్రాలను సందర్శించి పరిశీ లించారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పంటసాగుచేయగా పంట చేతికి అందివస్తుందనుకున్న తరుణంలో అకాల వర్షాలతో పంట నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ, వ్యవసాయ అధికారులు సమగ్ర సర్వే చేసి పంట నష్టం పై ప్రభుత్వానికి నివేదిక సమర్పించి, నష్టపోయిన రైతులకు పరిహారం అందించేలా చూడాలని కొమరయ్య కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు పెంట తిరుపతి, చిలుకల రాజయ్య, మాదం శ్రీకాంత్, రవి, సతీ ష్, సమ్మయ్య పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ కింద మెరుగైన వైద్యం

70 మందికి రూ.19.52లక్షల విలువైన చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-నర్సంపేట

ఆపదలో ఉండి వైద్యం చేయించుకొనే స్తోమత లేని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ప్రభుత్వం మెరుగైన అందిస్తూ ఆదుకుంటుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో 70 మందికి రూ.19.52లక్షల విలువజేసే చెక్కులను పంపిణీ చేశారు. నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్, వరంగల్, నర్సంపేట ప్రాంతాలలో అందుబాట్లో వైద్యం అందించడానికి సీఎం సహాయ నిధిని ఇస్తుందన్నారు. ఆపద సమయంలో వైద్యం అందడానికి తక్షణమే ఎల్‌వోసీలను జారీ చేస్తుందని తెలిపారు. వైద్యం చేయించుకున్న తర్వాత కూడా సీఎం రిలీఫ్ ఫండ్ కింద సహాయం అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ ప్లీనరీని విజయవంతం చేసినందుకు పార్టీ శ్రేణులకు, ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు చెప్పారు. రూ.2 కోట్లతో ఏర్పాటు చేయనున్న బీఆర్ఎస్ కార్యకర్తల సంక్షేమ నిధి కోసం విరాళాలను అందజేసిన దాతలను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్ రావు, బీఆర్ఎస్ నాయకులు గుంటి కిషన్, వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, కడారి కుమారస్వామి పాల్గొన్నారు.

విలేకరుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రానికి చెందిన సీనియర్ విలేకరి సయ్యద్ అహ్మద్, కనుకుంట్ల సతీష్ మాతృమూర్తులు అనారోగ్యంతో మృతి చెందారు. మృతి విషయం తెలిసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట ఆత్మ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, మండల పార్టీ అధ్యక్షుడు బండి రజినీకుమార్, మార్కెట్ డైరెక్టర్లు వీసం సురేందర్ రెడ్డి, చకిలం రాజేశ్వర్ రావు, సీనియర్ నాయకులు పిట్టల కుమారస్వామి, ఇమ్మడి రాజేందర్, పెదమ్మ శ్రీనివాస్, గౌరిశెట్టి కష్ణమూర్తి, వీసం కరుణాకర్ రెడ్డి, యూత్ నాయకులు తదితరులున్నారు.

మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ పరామర్శ

మండల కేంద్రానికి చెందిన విలేకరులు సయ్యద్ అహ్మద్, సతీష్ కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట స్థానిక కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్, మారపల్లి రాంచద్రారెడ్డి, మేకల హరిశంకర్, తాళ్ల మధు, మట్టెడ శ్యాంలు ఉన్నారు.

సత్యం స్కూల్‌లో విద్యార్థుల కాన్వకేషన్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హన్మకొండ సత్యం పబ్లిక్ స్కూల్, వరంగల్ సత్యం ప్రి స్కూల్ లో విద్యార్థుల కాన్వొకేషన్ కార్యక్రమం బుధవారం ఆయ పాఠశాలల ప్రిన్సిపాల్ లు ఘనంగా నిర్వహించారు.వరంగల్ లోని సత్యం ప్రి స్కూల్ ప్రిన్సిపాల్ చెరుకు సరిత స్కూల్ విద్యార్థులకు ఉత్తీర్ణత పత్రాలతో పాటు కాన్వకేషన్ క్యాపులు అందజేసి విద్యార్థు లను దీవించారు. సత్య పబ్లిక్ స్కూల్ హన్మకొండ ప్రిన్సిపాల్ ప్రవళిక రెడ్డి పాఠశా ల విద్యార్థులకు ఉత్తీర్ణత పత్రాలతో పాటు కాన్వకేషన్ క్యాపులు అందజేసి వారిని దీవించారు. 2020-23 విద్యా సంవత్సరం ముగింపు వేడుకలు ఘనంగా ఒక పండగ వాతావరణంలో ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ , హనుమకొండ సత్యంస్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైల్వే పరిశ్రమల ఏర్పాటులో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు




నవతెలంగాణ-కాజీపేట

నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరుకుతాయని కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఉద్యోగ నియామకాలు జరగాక, ప్రజలకు ఉపాధి లేక, రైల్వే పరిశ్రమల ఏర్పాటులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీఎల్పీ నేత, ఏఐసీసీ మెంబర్ మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

పీపుల్ మార్చ్ పాదయాత్ర బుధవారం మడికొండ మెట్టుగుట్ట ప్రాంతం నుంచి మొదలైంది. మడికొండ లో అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసరు. పాదయాత్రలో మార్గమధ్యంలో ప్రజలతో భట్టి విక్రమార్క మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు మల్లు భట్టి విక్రమార్క కు మంగళహారతులను ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా సోనియా గాంధీ యూపీఏ చైర్ పర్సన్ గా ఉన్నప్పుడు విభజన చట్టంలో తెలంగాణ కాజీపేట ప్రాంతానికి కోచ్ ఫ్యాక్టరీ అంశాన్ని చేర్చారు. కానీ రాష్ట్ర ఏర్పాటైన తర్వాత అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు పది సంవత్సరాలు గడుస్తున్న రైల్వే పరిశ్రమ మాట మరిచారన్నారు. వేలాదిమంది నిరుద్యోగులకు రైల్వే పరిశ్రమ ఏర్పాటు అయితే ఉపాధి అవకాశాలు దొరుకుతాయి అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాకపోవడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు.యూపీఏ చైర్పర్సన్ సోనియా గాంధీ ఉన్నప్పుడు పార్లమెంట్ సభ్యుడుగా ఉన్న సిరిసిల్ల రాజయ్య కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైల్వే వ్యాగన్ ఫ్యాక్టరీ తీసుకురావడానికి ప్రయత్నించి మంజూరు చేయించారని ఈ విషయం జీవోతో సహా బయటికి చెప్పడం జరిగిందని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు కావలసిన 160 ఎకరాల భూమిని రైల్వేకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించాల్సి ఉండగా 150 ఎకరాలు ఇచ్చి పది ఎకరాలు ఇవ్వడానికి కాలయాపన చేయడం, పది ఎకరాల కేటాయింపును ఆసరాగా చేసుకుని కేంద్రం పనులు ప్రారంభించకపోవడం చేస్తుందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు వ్యాగన్ కోచ్ ఫ్యాక్టరీ వ్యాగన్ వర్క్ షాప్ సంబంధించి పనులు ప్రారంభం చేయడం లేదని ఉద్యోగాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రాష్ట్ర ప్రజలకు ఉద్యోగాలు రాకుండా బిఆర్ఎస్ బిజెపిల పార్టీలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి అన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడానికి ప్రజలందరూ ఏకం కావాలని, ఇందిరమ్మ రాజ్యంతోనే రాష్ట్ర అభివద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే పోడెం వీరయ్య, జిల్లా అధ్యక్షులు జిల్లా నాయిని రాజేందర్ రెడ్డి, నాయిని రవీందర్‌రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అంకుష్, వస్కుల శంకర్, బైరి వరలక్ష్మి లింగం గౌడ్, రాజారపుస్వామి, నీలం రజిని వేణు యాదవ్, వరల ఎంకన్న, పెళ్లికిష్టమూర్తి, బిల్లా రవీందర్, దువ్వ విజయ్, నాగరాజు, శివ, కొప్పుల నవీన్, ఆరె రమేష్, చంటి, సంతోష్, కుమార్, శంకర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుని కుటుంబానికి పీఆర్‌టీయూ ఆర్థిక సహాయం




నవతెలంగాణ-నడికూడ

కేవలం ఉపాధ్యాయ సమస్యల సాధన మాత్రమే కాదు...ఉపాధ్యాయులకు వ్యక్తిగత సమస్యలు వచ్చినప్పుడు కూడ కన్నతల్లి లా కాపాడు కుంటుందని పిఆర్టియు శాఖ సంఘం మరోసారి నిరూపించింది. పిఆర్ టియు టిఎస్ హనుమకొండ జిల్లా నడికూడ మండల శాఖ ప్రధాన కార్యదర్శి అచ్చ సుదర్శన్ కుమారుడు చిరంజీవి నేతాజీ ప్రమాదానికి గురై రెండు కాళ్లు విరిగి కోమాలోకి వెళ్ళాడు. వైద్యానికి ఎక్కువ మొత్తంలో ఖర్చు అవుతుందని హాస్పిటల్ సిబ్బంది తెలుపడంతో విషయం తెలుసుకున్న పిఆర్ టియు టిఎస్ హనుమకొండ జిల్లా శాఖ, నడికూడ పరకాల మండల శాఖ ల ఆధ్వర్యంలో మెడికల్ ఖర్చులకోసం ఉపాధ్యాయుల నుండి స్వచ్ఛందంగా రూ.9,34,910ల చెక్కును పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా అచ్చ సుదర్శన్ కు అందజేశారు . ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్ టియు సంఘం సభ్యులకు ఎటువంటి కష్టం వచ్చినా అండగా ఉంటుందని, వారి కష్ట నష్టాలలో పాల్గొంటుందని చెప్పారు. గతంలో కూడ ఎంతో మంది పిఆర్ టియు సభ్యులకు ఆపద వచ్చినప్పుడు పిఆర్ టియు సంఘం ద్వారా సహాయం అందించామని. ఇక ముందు కూడ సంఘ సభ్యులకు ఏ ఆపద వచ్చిన సంఘం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుల వెంట హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మందల తిరుపతిరెడ్డి, పలీత శ్రీహరి, వరంగల్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈదునూరి రవీందర్ రెడ్డి, సామల పట్టాభి, భూపాలపల్లి జయశంకర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేగూరి సుభాకర్ రెడ్డి, కుసునపు కిరణ్ కుమార్, రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు ఎడ్ల ఉపేందర్ రెడ్డి, దగ్గు తిరుపతిరావు, ఆకుల శ్రీనివాస్, బండ రమేష్,రొండ్ల భాను ప్రసాద్‌రెడ్డి, మిట్టపల్లి నగేష్, ఆడేపు కిషోర్, హనుమకొండ, వరంగల్, జిల్లాల మండల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గౌరిశెట్టి శ్రీధర్, మోడెం రాజేందర్‌బాబు, గోల్ల రాజ్ కుమార్, చెప్యాల శ్రీనివాస్ రెడ్డి, అనిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కేతిరి దామోదర్ రెడ్డి, సిద్దోజు లక్ష్మణ చారి, గుర్రపు రాజు, జూలూరి చంద్రమోహన్, పటేల్ శ్రీనివాస్ రెడ్డి, శీలం ప్రకాష్‌బాబు, తోట రాజ యుగెందర్,బానోత్ సుధాకర్ రాథోడ్, యెన్నం రవీందర్ రెడ్డి, నక్కిరెడ్డి మహేందర్ రెడ్డి, ఉడుత రాజేందర్, కటకం రఘు, నడికూడ మండల శాఖ అసోసియేట్ అధ్యక్షులు సతీష్ బాబు, దుస్స సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పూలే అంబేద్కర్ జన జాతరను విజయవంతం చేయాలి





నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుల జయంతుల వేడుకలను పురస్కరించుకుని నిర్వహించే జన జాతరను విజయవంతం చేయాలని కేవీపీఎస్ హన్మకొండ జిల్లా కార్యదర్శి మంద సంపత్ అన్నారు. బుధవారం హన్మకొండ రాంనగర్ లోని కార్యాలయంలో సామాజిక సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ హన్మకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, గిరిజన సంగము కార్యదర్శి వకుడొతు వీరన్న లు మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ కనుసన్నల్లో బీజేపీ ప్రభుత్వం మన రాజ్యాంగాన్ని రద్దు చేసి మూడువేల సంవత్సరాల క్రితం నాటి మనుస్మృతిని భారత రాజ్యాంగంగా ప్రవేశ పెట్టడం కోసం చూస్తుందన్నారు. స్వతంత్ర ఉద్యమం తో ఏ మాత్రం సంబంధం లేని, జాతీయ జెండాను వ్యతిరేకించి, భారత రాజ్యాంగం ఈ దేశానికి పనికిరానిదాని ప్రకటించిన ఆరెస్సెస్ బీజేపీ దేశభక్తి డ్రామా ఆడుతుందన్నారు. కాబట్టి బీజేపీ వల్ల రాజ్యాంగానికి ప్రమాదం పొంచిఉందన్నారు. దానికోసం ఆరెస్సెస్ బీజేపీ కి వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. అలాగే ప్రభుత్వరంగ సంస్థ లను ప్రయివేట్ పరం చేయడం, దళిత, గిరిజన బలహీన వర్గాల రిజర్వేషన్లు గండి కొడుతుందన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో 300శాతం దాడులు, దౌర్జన్యాలు పెరిగాయన్నారు. జిల్లాలోని అన్ని సామాజిక సంఘాలు ఏప్రిల్ 28న హన్మకొండ పబ్లిక్ గార్డెన్ నెరేళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో నిర్వహించే పూలే అంబేద్కర్ జన జాతర కార్యక్రమన్నీ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు కంచర్ల కుమరస్వామి, ఒరిగంటి సాంబయ్య, నోముల కిషోర్, పల్లకొండ శ్రీకాంత్, ఎండి అలీ, అలకుంట్ల యకయ్య, దూడపాక రాజేందర్, లింగన్న, జంపాల రమేష్, జగన్, తిరుపతి, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

మట్టెవాడ : ఏప్రిల్ 27న గవిచర్ల క్రాస్ రంగశాయిపేట వరంగల్‌లో సాయంత్రం 4 గంటలకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న పూలే, అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయాలని కేవీపీఎస్, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో శివనగర్ వీధుల్లో ప్రచారం నిర్వహించారు. ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి వలదాసు దుర్గయ్య, కేవీపీఎస్ శివనగర్, ఖిలా వరంగల్ ఏరియా కార్యదర్శి ఆవుల ఉదయ్ కుమార్‌ల ఆధ్వర్యంలో వీధుల్లో జన జాతర ప్రాముఖ్యతను తెలియజేస్తూ పూలే, అంబేద్కర్ జన జాతరలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముల అరవింద్, వల్లందాస్ రామకష్ణ, సాంబరాజు, ములుగు రవి, కోటేశ్వరమ్మ, వెంకటేశ్వరమ్మ, సతీష్, వెంకటమ్మ, సుజాత, మనుహరి తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 27న సాయంత్రం 4 గంటల నుండి రాత్రి వరకు రంగశాయిపేట గవిచర్ల క్రాస్ రోడ్డులో లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో నిర్వహించనున్న పూలే, అంబేద్కర్ జన జాతర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కెవిపిఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పొడేటి దయాకర్ పిలుపునిచ్చారు. పర్వతగిరి మండల కేంద్రంలో బుధవారం ప్రజాసంఘాల ముఖ్య నాయకుల ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన సమావేశంలో దయాకర్ మాట్లాడారు.

పూలే అంబేద్కర్ జన జాతర కార్యక్రమం సామాజిక వత్తి ప్రజాసంఘాలైన కెవిపిఎస్ ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెవిపిఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు, రాష్ట్ర నాయకులు మేధావులు వివిధ దళిత సామాజిక సంఘాల నాయకులు వక్తలుగా తమ సందేశాన్ని అందిస్తారని, కవులు, కళాకారులు తమ ఆట,పాటలతో సాంస్కతిక కార్యక్రమాలు వినూత్నంగా ప్రదర్శిస్తారని తెలిపారు. పూలే అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అను లక్ష్యంగా జరుగుతున్న ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి మేధావులు యువజనలు మహిళలు కవులు కళాకారులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. ఈ సమావేశం లో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మాదాసి యాకూబ్, సిఐటియు మండల కన్వీనర్ జిల్లా రమేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు కలగవద్దు

వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య




నవతెలంగాణ-రాయపర్తి

రాయపర్తి మండలంలో ఐకేపీ ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేం ద్రంలో బుక్స్ నిర్వహణ, తేమ శాతం చూడటం గన్నిస్ బ్యాగులు, ధాన్యం కేం ద్రా ల్లో ఉండాలిసిన వసతులపైన కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూ చనలను ఇచ్చారు. అలాగే ధాన్యం తెచ్చే రైతులు పాటించాలిసిన అంశాల పైన అధికారులు వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదన పు కలెక్టర్ శ్రీ వాత్స, పీడీ డిఆర్డిఓ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీడీఓ, తహసీల్దార్ పాల్గొన్నారు.

రాయపర్తి పోస్ట్ ఆఫీస్‌లో తనిఖీలు...

వివిధ రకాల పెన్షన్ లను ఇస్తున్న తీరును బుధవారం కలెక్టర్ పి. ప్రావీణ్య ఆకస్మికంగా పరిశీలించారు. ఏయే క్యాటగిరి లో ఎంత మందికి ఈ పోస్ట్ ఆఫీస్ పరిధిలో పెన్షన్ లను ఇస్తున్నారని...సబ్ పోస్ట్ మాస్టర్ మహమ్మద్ మౌలానాని అడగగా 1051 వివిధ రకాల పెన్షన్ లను ఇస్తున్నటుగా అయన తెలిపారు. అనారోగ్యంతో రాలేని వారికి ఎలా పెన్షన్ ని ఇస్తున్నారు, అలాంటి వారు ఎంత మంది ఉన్నారని కలెక్టర్ అడగగా వారికి గ్రామ కార్యదర్శి అతేంటికేషన్ తో అందిస్తున్నామని, 80మంది కి ఈ పోస్ట్ ఆఫీస్ పరిధిలో ఇస్తున్నట్టుగా సబ్ పోస్ట్ మాస్టర్ తెలియజేశారు. వృద్దులు, వికలాంగులు వచ్చినపుడు వారిని ఎక్కువసేపు వెయిటింగ్ చేపించకుండా.. త్వరగా పెన్షన్ డబ్బులు ఇచ్చి పంపించాలని కలెక్టర్ అన్నారు.

జన జాతరను జయప్రదం చేయాలి

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అరురి కుమార్



నవతెలంగాణ-వరంగల్

జన జాతరను జయప్రదం చేయాలని కే వీ పీ ఎస్ జిల్లా కార్యదర్శి ఆరురి కుమార్ అన్నారు.భారత రాజ్యాంగ ఫ లాలను,ప్రయోజనాలను, ప్రజలకు చాటి చెప్పడమే పూలే అంబేద్కర్ జన జాతర లక్ష్యం అరూరి కుమార్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పోచం మైదాన్, ఏకశిలా నగర్ ప్రాంతంలో ముఖ్య కార్యకర్తల సమావేశం మేకల లింగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ హాజరై మాట్లాడుతూ దేశంలోనే పౌరులందరూ సమానమని, సమ భావంతో జీవించాలని చాటి చెప్పిన భారత రాజ్యాంగం యొక్క ఫలితాలను ప్రయోజనాలను ప్రజలకు చాటి చెప్పడమే పూలే అంబేద్కర్ జన జాతర యొక్క ముఖ్య ఉద్దేశమని, అదేవిధంగా వేల ఏళ్లుగా దేశంలో మనిషిని మనిషిగా చూడని దురాచారాలు,కుల అసమానతలకు అనిచివేత లకు మూలమైన మనుధర్మ శాస్త్రపు విధానాలను ఎండకట్టడమే, మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారల ప్రధాన ఆశయమని, ఆశయ సాధన కోసమే ఏప్రిల్ 27న పూలే అంబే ద్కర్ జన జాతర నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమం జీ కే లక్ష్మి కన్వెన్షన్ హాల్, గవిచర్ల క్రాస్ రోడ్ రంగశాయిపేట వరంగల్ లో సాయంత్రం నాలుగు గంటలకు జరుగునున్నదని ఈ పూలే అంబేద్కర్ జన జాతరకు ముఖ్య అతిథులుగా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు, మరియు రాష్ట్ర,జిల్లా సామాజిక ప్రజా సంఘాల నాయకులు కవులు కళాకారులు పాల్గొం టున్నా రని ఈ కార్యక్రమాన్ని ప్రజలు ప్రజా తంత్ర వాదు లు, పాల్గొని పెద్ద ఎత్తున జయ ప్రదంచేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవుల ఉదయ్ కుమార్ విజయ్ సుంచు శంకర్, జొన్నల గడ్డ శ్రావణి, వంగూరి భాగ్య వడ్డేపల్లి మార్తా, అంబాల రవి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో మృతి చెందిన పాడి గేదె

నవతెలంగాణ-ధర్మసాగర్

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ఆరుబయట కట్టేసిన గేదె మతి చెందిన ఘటన బుధవారం జరిగింది. గ్రామపంచాయతీ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన పుట్ట సంజీవ తండ్రి ఎల్లయ్య అనే రైతుకు చెందిన పాడి గేద మంగళవారం యధావిధిగా ఆరుబయట కట్టి వేయడం జరిగిందని, ఆరోజు రాత్రి కురిసిన వర్షానికి పిడుగుపాటుకు గురై మతి చెందడం జరిగిందని స్థానిక పశువైద్యాధికారి నిర్ధారించడం జరిగిందని అన్నారు. వారి ఆదేశాల మేరకు ధ్రువీకరించడం జరిగిందని తెలిపారు.

రైతును రాజు చేయడమే బీఆర్ఎస్ లక్ష్యం

ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య



నవతెలంగాణ-ధర్మసాగర్


రైతును రాజు చేయడమే టిఆర్ఎస్ పార్టీ లక్ష్యం అని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతుల పక్షపాతీయ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నివేళలా ఆదుకుంటున్నారని అన్నారు. రైతు సంక్షేమం కోసం ఉచిత ఎరువులు, ప్రమాదవశాత్తు రైతు చనిపోతే ఐదు లక్షల రూపాయల బీమా పథకం రైతు బంధు, రైతు బీమా వర్తించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పండించిన పంటను రైతులు దళారులను ఆశ్రయించకుండా రైతులు నేరుగా వరి కొనుగోలు కేంద్రాలను ఆశ్రయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మ కవిత రెడ్డి, ఎంపీడీవో జోహార్ రెడ్డి, ఎల్ పద్మ, వైస్ ఎంపీపీ బండారు రవీందర్, ఎంపీటీసీ బొడ్డు శోభా సోమయ్య, మండల రైతు కన్వీనర్ సోంపల్లి కరుణాకర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సర్పంచ్ మునిగేల రాజు, బొడ్డు ప్రభుదాసు, మాచర్ల రవీందర్, బొడ్డు బాలు, పుట్ట నవీన్ పాల్గొన్నారు.

ఉద్యోగ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-వరంగల్

మహిళా శిశు దివ్యాంగుల, వయోవద్ధుల శాఖ వరంగల్ కాంట్రాక్టు పద్ధతి, ఉద్యోగ నియమకానికి దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఎం శారద ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా సంక్షేమ అధికారి మహిళా శిశు వికలాంగుల, వయోవద్ధుల శాఖ వరంగల్ జిల్లా భారత ప్రభుత్వం వారు జారీ చేసిన కొత్త మిషన్ శక్తి నియమ,నిబంధనలు ప్రభుత్వ స్పెషల్ ,సెక్రటరీ మహిళా శిశు, వికలాంగుల వయోవ ద్ధుల సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేయనున్న డిస్టిక్ హబ్ ఫర్ ఏం పవర్ మెంట్ ఆఫ్ ఉమెన్ నందు కాంటాక్ట్ బేసిక్ (మార్చ్ 2026) వరకు పని చేయుటకు దరఖాస్తులను ఎకనామిక్స్, బ్యాంకింగ్ రంగంలో డిగ్రీ గ్రాడ్యుయేట్ ఉత్తీర్ణత కలిగి ఉండాలి.వయసు 21నుండి 40 ఏళ్ల లోపు ఉన్న మహిళలు మాత్రమే అర్హులు, మల్టీ టాస్కింగ్ ఉద్యోగానికి ప్రభుత్వం గుర్తింపు పొందిన బోర్డు నుండి పదవ తరగతి ఉత్తీర్ణత కలిగిన వారు 28 ఏప్రిల్ 2023 నుండి 7 మే 2023 సాయంత్రం 5:00 లోపు జిల్లా సంక్షేమ అధికారి మహిళా శిశు వికలాంగ వయోవద్ధుల శాఖ కార్యాలయం ఇంటి నెంబర్ 6-1-8ఎల్ పబ్లిక్ గార్డెన్ ఎదురుగా, టీ టీ డీ కళ్యాణ మండపం, పక్కన హనుమకొండ, నందు అన్ని ధ్రువపత్రాలను ఎడ్యుకేషన్ సర్టిఫికెట్, రెసిడెన్షి యల్ ప్రూఫ్స్,ఫోటో ఐడీ పై గెజిటెడ్ ఆఫీసర్లతో ధ్రువీకరణ చేయించి సమర్పించాలని,ఆలస్యంగా వచ్చిన దరఖాస్తులు స్వీకరింపబడనీ ఇట్టి పోస్టులకు గాను మౌలిక ఇంటర్వ్యూ ,సర్టిఫికెట్ వెరిఫికేషన్ వరంగల్ జిల్లా కలెక్టర్,కార్యాలయంలో తేదీ 11మే2023న ఉదయం 11 గంటలకు నిర్వహిస్తామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-నర్సంపేట

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని 10వ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ అన్నారు. బుధవారం పట్టణంలోని 10వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని కౌన్సిలర్ ప్రారంభించారు. సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ కంటి జబ్బుల బారిన పడిన వారందరికి చికిత్స అందించడానికి సంకల్పించారన్నారు. కంటి చూపు మందగించిన వారికి తక్షణమే కంటి అద్దాలు అందజేస్తున్నారని, శస్త్ర చికిత్స అవసరం అయ్యే వారిని గుర్తిస్తున్నారని వారికి తగిన చికిత్సను అందిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని వార్డు ప్రజలు తప్పని సరిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అభివృద్ధి సభ్యులు ఎదురబోయిన రామస్వామి, మామిడాల బిక్షపతి, వల్లా జనార్ధన్, వలుస సత్యనారాయణ, నాగిశెట్టి ప్రవీణ్, శేర్ల శ్రీనివాస్, దోర్నాల రవి, పస్తం కృష్ణ, కటకం లక్ష్మీనారాయణ, మామిడాల రమేష్, మద్దెల సత్యం, రాజు, శ్రీను, ఆవుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విప్లవ చైతన్యానికి కొమురం భీమ్ నిలువెత్తు నిదర్శనం



నవతెలంగాణ-నర్సంపేట

ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీక, విప్లవ చైతన్యానికి కొమురం భీమ్ నిలువెత్తు నిదర్శనమని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని పాకాల రోడ్డు జంక్షన్‌లో ఏర్పాటు చేసిన కొమురం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీలైన అడవీ బిడ్డల విముక్తికై కొమురం భీమ్ వీరోచిత పోరాటాలను చేశారన్నారు. ఆయన అందించిన స్ఫూర్తితో ఆదివాసులు చైతన్యవంతులుగా ఆర్థికంగా ఎదుగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్, పలువురు కౌన్సిలర్‌లు వేల్పుగొండ పద్మరాజు, ఆదివాసీ సంఘం నాయకులు గొంది నాగేశ్వరావు, ఈసం స్వామి, పొదెం రాణి, వాసం కుమారస్వామి, బీఆర్ఎస్ నాయులు శివరాత్రి స్వామి, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆర్చరీ ప్రపంచకప్ ఫైనల్‌కు జ్యోతి సురేఖ అర్హత

అంటల్యా(టర్కీ): ఆర్చరీ ప్రపంచకప్ ఫైనల్‌కు భారత స్టార్ ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ అర్హత సాధించింది. బుధవారంతో ముగిసిన ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్-1 పోటీల అనంతరం జ్యోతి సురేఖతోపాటు పెన్నె హీలో, డన్ ఒలారు, జోసెఫ్ సెప్టెంబర్‌లో మెక్సికోలో జరిగే ఆర్చరీ ప్రపంచకప్ ఫైనల్‌కు నేరుగా అర్హత సాధించారు. మిగిలిన బెర్త్‌ల భర్తీకి షాంఘై(మే), మెడెల్లిన్(జూన్), పారిస్(ఆగస్ట్)లలో పోటీలు జరనున్నాయి. ఈ అర్హత టోర్నమెంట్‌లు ముగిసిన అనంతరం అగ్రస్థానంలో ఉన్న ఆర్చర్లు నేరుగా ప్రపంచకప్ ఆర్చరీ ఫైనల్ పోటీలకు అర్హత సాధించనున్నారు. నేడు జరిగిన మిక్స్‌డ్ టీమ్ విభాగంలో జ్యోతి సురేఖ-ఓర్షూ జోడీ చైనీస్ తైపీకి చెందిన హి-హుయాన్, ఛీ-లున్-చెన్‌పై 158-154పాయింట్లతో గెలిచారు. ఇక మెక్సికోలోని హెర్మోసిల్లో వేదికగా సెప్టెంబర్ 9, 10న ప్రపంచకప్ ఆర్చరీ పోటీలు జరగనున్నాయి.



టాప్‌లోనే సూర్యకుమార్ యాదవ్

ఐసిసి టి20 ర్యాంకింగ్స్ విడుదల

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) తాజా టి20 ర్యాంకింగ్స్‌లోనూ సూర్యకుమార్ యాదవ్ తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఐసిసి బుధవారం ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో సూర్యకుమార్ యాదవ్ 906పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. పాకిస్తాన్ వైస్ కెప్టెన్, వికెట్ కీపర్ మహ్మద్ రిజ్వాన్ 811పాయింట్లతో రెండోస్థానానికి ఎగబాకాడు. న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరిగిన ఐదు టి20ల సిరీస్‌లో భాగంగా చివరి టి20లో 98పరుగులతో రాణించిన రిజ్వాన్ ఖాతాలో 13పాయింట్లు జమ అయ్యాయి. దీంతో రిజ్వాన్ 798పాయింట్ల నుంచి 811పాయింట్లకు చేరుకొని 2వ స్థానాన్ని నిలబెట్టుకోగా... పాక్ కెప్టెన్ బాబర్ అజామ్ 756పాయింట్లు మూడో స్థానంలో ఉన్నాడు. ఇక దక్షిణాఫ్రికాకు చెందిన మార్‌క్రమ్ 758పాయింట్లు, రేస్ షా 724పాయింట్లు టాప్-5లో కొనసాగుతున్నారు. ఇక పాకిస్తాన్‌తో జరిగిన టి20 సిరీస్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ విజేత ఛాప్మన్(527పాయింట్లు) కెరీర్ బెస్ట్ 35వ ర్యాంక్‌లో నిలిచాడు. ఇక బ్యాటర్ల జాబితాలో విరాట్ కోహ్లి(612పాయింట్లు) 12వ ర్యాంక్‌లో ఉన్నాడు.

రైతులు ఆందోళన చెందొద్దు

- ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- అన్నదాతల్లో భరోసా కల్పించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కె తారకరామారావు తెలిపారు. దురదృష్టవశాత్తు రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు ఎదురవుతున్న ఇబ్బందుల పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఆందోళన చెందొద్దని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కష్టకాలంలో రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులంతా రైతులకు భరోసా కల్పించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితులను పర్యవేక్షించాలని కోరారు. ఈ మధ్యనే కురిసిన అకాల వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు భరోసా ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. రైతుల విషయంలో అత్యంత సానుకూలంగా ఉండే రైతు ప్రభుత్వమని తెలిపారు. వారు ధైర్యం



కోల్పోవద్దని, వారికి అండగా కేసీఆర్ ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. రానున్న ఒకటి, రెండు రోజులపాటు భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలోని అధికారులంతా క్షేత్రస్థాయిలో ప్రజలు, రైతులకు అందుబాటులో ఉండాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

రాహుల్ పిటీషన్ విచారణ నుంచి తప్పుకున్న జడ్జి

అహ్మదాబాద్ : కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటీషన్ విచారణ నుంచి గుజరాత్ హైకోర్టు జడ్జి ఒకరు తనకు తానుగా తప్పుకున్నారు. 'మోడీ ఇంటిపేరు' కేసులో



కింద కోర్టు తనకు విధించిన రెండేళ్ల శిక్షను ఛాలెంజ్ చేస్తూ గుజరాత్ హైకోర్టును రాహుల్ గాంధీ ఆశ్రయించిన సంగతి తెలిసిందే. బుధవారం ఈ పిటిషన్ విచారణ జరగాల్సి ఉంది. అయితే ఈ పిటీషన్ విచారణ నుంచి జస్టిస్ గీతాగోపి తప్పుకున్నారు. ఈ విషయాన్ని రాహుల్ గాంధీ తరుపున న్యాయవాది పిఎస్ ఛాంపనేరి తెలిపారు. జస్టిస్ గీతా గోపి క్రిమినల్ రివిజన్ కేసులను విచారిస్తుంటారని, ఈ కారణంతోనే ఆమె ఈ కేసు విచారణ నుంచి తప్పుకున్నట్టు న్యాయవాది తెలిపారు. దీంతో ఈ పిటిషన్‌ను వేరే ధర్మాసనానికి లిస్ట్ చేయాలని ప్రధాన న్యాయమూర్తికి విజ్ఞాపన పంపినట్టు చెప్పారు.

రెండోరౌండ్‌కు సింధు, శ్రీకాంత్

- ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

దుబాయ్: ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత షట్లర్లు పివి సింధు, కిదాంబి శ్రీకాంత్ శుభారంభం చేశారు. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతక విజేత పివి సింధు 21-15, 22-20తో చైనీస్ తైపీకి చెందిన హు-వెన్-ఛిపై వరుససెట్లలో నెగ్గింది. తొలి గేమ్‌ను సునాయాసంగా గెలిచిన సింధు.. రెండో గేమ్‌లో ప్రత్యర్థినుంచి గట్టి పోటీని ఎదుర్కొని 22-20తో ఆ గేమ్‌ను ముగించింది. ఇక మహిళల డబుల్స్‌లో ట్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్ జోడీ 177-21, 21-17, 21-18తో ఇండోనేషియాకు చెందిన మయసరి-సుగియార్తోపై, మిక్స్‌డ్ డబుల్స్‌లో సిక్కిరెడ్డి-రోహన్ కపూర్ జోడీ 21-12, 21-16తో మలేషియా జోడీపై నెగ్గి రెండోరౌండ్‌లోకి ప్రవేశించారు. ఇక పురుషుల సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్ 21-13, 21-8తో బహ్రెయిన్‌కు చెందిన ఇబ్రహీంపై గెలుపొందగా.. కామన్వెల్త్ క్రీడల స్వర్ణ పతక



విజేత లక్ష్యసేన్ 7-21, 21-23తో మాజీ ప్రపంచ ఛాంపియన్ లో-కెన్-యు(సింగపూర్) చేతిలో అనూహ్యంగా ఓటమిపాలయ్యాడు. మరో పోటీలో మాళ్విక బన్సోద్ 23-25, 19-21తో ప్రపంచ నంబర్ వన్ క్రీడాకారిణి అకానే యమగుచి(జపాన్) చేతిలో పోరాడి ఓడింది.



12వ గేమ్‌లో డింగ్ లెరెన్ గెలుపు

- ఫిడే ప్రపంచ ఛెస్ ఛాంపియన్‌షిప్

అస్టానా(కజకిస్తాన్): ఫిడే ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ 12వ రౌండ్ పోటీలో చైనాకు చెందిన డింగ్ లెరెన్ సంచన విజయం సాధించాడు. రష్యా గ్రాండ్‌మాస్టర్ ఇయాన్ నెపోంనియంచితో జరుగుతున్న టైటిల్ పోరులో చైనా గ్రాండ్ మాస్టర్ అద్భుతంగా పుంజుకున్నాడు. డింగ్ లెరెన్ 1.డి4తో గేమ్‌ను ప్రారంభించగా.. నెపోంనించి ఎన్ఎఫ్6తో గేమ్‌ను ప్రారంభించాడు. 34వ ఎత్తులో ఇయాన్ తప్పిదం చేయడంతో డింగ్ లెరెన్‌కు కలిసొచ్చింది. ఈ గేమ్‌లో డింగ్ లెరెన్ 38వ ఎత్తు తర్వాత ఇయాన్ ఓటమిని అంగీకరించారు. 14రౌండ్‌లపాటు సాగే ఫైనల్లో 12వ రౌండ్ ముగిసిన అనంతరం ఇరువురు 6పాయింట్లతో సమంగా ఉన్నారు. మరో రెండు గేమ్‌లు మిగిలి ఉన్నాయి.

చర్చలే పరిష్కారం

- ఉక్రెయిన్ సంక్షోభంపై జిన్‌పింగ్

బీజింగ్ : ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించడానికి చర్చలు, సంప్రదింపులే ఏకైక మార్గమని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ బుధవారం అన్నారు. అణు యుద్ధంలో ఎవరికీ విజయం లభించదని అన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీతో ఫోన్లో మాట్లాడుతూ జిన్‌పింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. చైనా-ఉక్రెయిన్ సంబంధాలపై, ఉక్రెయిన్



సంక్షోభంపై ఉభయ పక్షాలు పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నాయి. యురేసియన్ వ్యవహారాలపై చైనా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిని ఉక్రెయిన్‌లో, ఇతర దేశాల్లో పర్యటించడానికి పంపనున్నట్లు జిన్‌పింగ్ చెప్పారు. ఉక్రెయిన్ సంక్షోభానికి రాజకీయ పరిష్కారంపై అన్ని పక్షాలతో కూలంకషమైన చర్చలు జరిపేందుకే పంపుతున్నట్లు చెప్పారు. ద్వైపాక్షిక సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేరాయని పేర్కొన్నారు. చైనాతో సహకారానికి సంబంధించి, అలాగే ఇరు దేశాల సంబంధాల అభివృద్ధిపై జెలెన్‌స్కీ పదే పదే చేసిన వ్యాఖ్యలను జిన్‌పింగ్ ప్రశంసించారు. సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత పట్ల పరస్పర గౌరవం అనేది ద్వైపాక్షిక సంబంధాలకు రాజకీయ పునాది వంటిదని అన్నారు. భవిష్యత్‌పై దృష్టి కేంద్రీకరించాల్సిందిగా ఇరు పక్షాలను ఆయన కోరారు. ఉక్రెయిన్‌తో సంబంధాలను అభివృద్ధిపరుచుకోవడానికి చైనా సుముఖతతో వుందన్నారు.

వినూత్నమైన ఫీచర్లతో సరికొత్త బోలెరో

- ఎంఎఎస్ఎక్స్ పిక్ అప్ శ్రేణి వచ్చేసింది

నవతెలంగాణ-వరంగల్: మహీంద్రా అండ్ మహీంద్రా (ఎం అండ్ ఎం) కంపెనీ తన పూర్తిగా సరికొత్త బొలెరో ఎంఎఎక్స్ఎక్స్ శ్రేణిని నేడు మార్కెట్లోకి విడుదల చేసింది. రూ. 7.85 లక్షల (ఎక్సోరూమ్) ధరతో ప్రారంభమై పూర్తి సరికొత్త బొలెరో ఎంఎఎస్ఎక్స్ శ్రేణి శక్తివంతమైన ఫీచర్లు, పనితీరును అందించేలా కస్టమర్లు, ఆపరేటర్ కు సాటిలేని విలువ ఆధారిత ప్రయోజనాల్ని కలిగిస్తుంది. తేలికైన, మరింత ధ ఢంగా, బహుళ ప్రయోజనాల.. పూర్తిగా సరికొత్త బొలెరో ఎంఎఎస్ఎక్స్ శ్రేణి పేలోడ్ సామర్థ్యం, ఇంధన సామర్థ్యం, భద్రత మొత్తం డ్రైవింగ్ అనుభవాలకు సంబంధించి కొత్త మైలురాళ్లను స ఎష్టిస్తుంది. ఇది మునుపెన్నడూ లేనంత ఎక్కువ విలువను అందించడానికి స్మార్ట్ ఇంజనీరింగ్ ను కూడా మేళవించింది. కొత్త బొలెరో ఎంఎఎస్ఎక్స్ శ్రేణిని కనీసం రూ.24,999 డౌన్ పేమెంట్లు తో క్ చేసుకోవచ్చు, అడ్డంకులు లేని కొనుగోలు, యాజమాన్య అనుభవం కోసం ఆకర్షణీయమైన ఫైనాన్సింగ్ పథకాలను కూడా మహీంద్రా అందిస్తోంది.

ఎంఎస్ఎంఈలకు సాధికారత కొనసాగిస్తున్న అమేజాన్ బిజినెస్

నవతెలంగాణ హైదరాబాద్ : ప్లాట్ ఫాంపై సుమారు 6.5 లక్షల మంది విక్రేతలతో, 16 కోట్ల జీఎస్టీ సదుపాయం గల ఉత్పత్తులతో, అమేజాన్ బిజినెస్ హైదరాబాద్ లో వ్యాపార కస్టమర్స్ కోసం ప్రధానమైన వేదికగా నిలిచింది. 2017లో ఆరంభమైన అమేజాన్ బిజినెస్ హైదరాబాద్



నుండి నమోదవుతున్న కస్టమర్స్ 12శాతం పెంపుదల సహా టైర్ 2 పట్టణాలలో అభివృద్ధి సాధించింది. ఈసందర్భంగా అమేజాన్ బిజినెస్ డైరెక్టర్ సుచిత్ సుభాశ్ మాట్లాడుతూ... వినియోగదారుల పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి ఎంఎస్ఎంఈలు డిజిటల్ పరిష్కారాలను ఆరంభించా యన్నారు. ఉ త్ప త్తు ల న ు విక్రయించడమైనా లేదా వ్యాపార సరఫరాలు కోసమైనా, డిజిటలీకరణ అనేది అభివృద్ధిని కలిగించే చర్య అన్నారు. పూర్తి ఏడాదంతటా తమ బిజినెస్ కస్టమర్స్ నుండి సానుకూలమైన స్పందన వస్తోందని తెలిపారు. ఎంఎస్ఎంఈ రంగానికి సానుకూలంగా తోడ్పడటానికి తాము చేస్తున్న ప్రయత్నాలకు తమ అభివృద్ధి అనేది ఒక నిదర్శనంగా నిలిచిందన్నారు.

నవచిత్రం



అనిల్ సుంకర

భిన్న స్పై యాక్షన్ థ్రిల్లర్

అఖిల్ అక్కినేని, దర్శకుడు సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో వస్తున్న స్పై యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఏజెంట్'. ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్ 2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఈనెల 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది.

ఈ నేపథ్యంలో నిర్మాత అనిల్ సుంకర మీడియాతో మాట్లాడుతూ, 'ఈ సినిమా మాకు చాలా ప్రతిష్టాత్మకం. అందుకే దీని విషయంలో ఎగ్జైట్‌మెంట్ ఉంది. అలాగే ఒత్తిడి కూడా ఉంది. అయితే ఒత్తిడి మాత్రం ఫలితం గురించి కాదు. గత నెల రోజులుగా రాత్రి, పగలు యూనిట్ అంతా పని చేస్తోంది. చాలా పెద్ద సినిమా. గంటన్నర సీజీ వర్క్. ప్రతి ఫ్రేమ్‌లో సీజీ ఉంటుంది. పైగా ఇది భారీ స్పాన్ ఉన్న సినిమా. స్పై సినిమా అనగానే అవుట్ డోర్ ఉంటుంది. అన్నీ ఫారిన్ లోకేషన్స్. యాక్షన్ సీన్స్ కొరియోగ్రఫీ షూటింగ్, ఎడిటింగ్ చేసిన తర్వాత మార్పులు వస్తే చాలా కష్టం. మామూలు ఎంటర్‌టైనర్స్, డ్రామా మూవీలలో చిన్న చిన్న తప్పులు ఉంటే సర్దుకుపోవచ్చు. కానీ ఏజెంట్‌లాంటి మూవీకి అది కుదరదు. ఈ సినిమా కథ అందరికీ నచ్చే పాన్ ఇండియా కంటెంట్. పాన్ ఇండియా విడుదలకు కనీసం మూడు నెలలు సమయం ఉండాలి. కాబట్టి మొదట తెలుగుపై ఫోకస్ చేసి, సెకండ్ వీక్ నుంచి అటు వైపు ప్లాన్ చేసే అలోచన ఉంది. ఇప్పటికే డబ్బింగ్ అంతా పూర్తయింది. ఇదొక యాక్షన్ ఫిల్మ్. కథ భిన్నంగా ఉంటుంది. ముగ్గురు రా ఏజెంట్స్ మధ్య జరిగే కథ. ఎమోషన్స్ కూడా బలంగా ఉంటాయి. అఖిల్‌కి.. బిఫోర్ ఏజెంట్, ఆఫ్టర్ ఏజెంట్‌లా ఉంటుంది. విజువల్స్ చాలా గ్రాండ్‌గా, ఆశ్చర్యపరుస్తాయి. గొప్ప థియేటర్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే చిత్రమిది. అంతేకాదు ఏజెంట్ క్యారెక్టర్‌లో ఫన్ ఉంటుంది. ట్రైలర్‌లో చూసే ఉంటారు. ప్రతీది ఎంజాయ్ చేస్తుంటాడు. ప్రస్తుతం దర్శకుడిగా ఓ స్పై జోనర్ సినిమా చేస్తున్నాను. అలాగే మా 14 రీల్స్‌లో ఈ ఏడాది బిగ్గెస్ట్ అనౌన్స్‌మెంట్స్ ఉంటాయి. భోళా శంకర్‌కి సంబంధించి యాక్షన్ పార్ట్ చిత్రీకరణ జరుగుతోంది. ఆగస్ట్ 11న విడుదల చేస్తాం' అని తెలిపారు.

అద్భుతమైన మ్యూజికల్ జర్నీ



శ్రియా

శ్రియా ప్రధాన పాత్ర ధారిణిగా నటించిన చిత్రం 'మ్యూజిక్ స్కూల్'.

ముంబైలో ఈ చిత్ర ట్రైలర్ వేడుక ఘనంగా జరిగింది. దర్శక, నిర్మాత పాపారావు బియ్యాల, శ్రియా శరణ్, శర్మన్ జోషి, గ్రేసీ గోస్వామి, ఓజు బారువా ఈ వేడుకకి హాజరయ్యారు. ట్రైలర్‌ని హీరో విజయ్ దేవరకొండ డిజిటల్‌గా ఆవిష్కరించారు. ట్రైలర్ చూసిన ప్రతి ఒక్కరూ అద్భుతంగా ఉందని ప్రశంసిస్తున్నారు. ఇళయరాజా సంగీతం అందించిన సినిమా ఇది. చక్కటి సంగీతం, ఆసక్తికలిగించే డ్రామా, కడుపుబ్బ నవ్వించే సన్నివేశాలు, వినోదాన్ని పంచే దృశ్యాలతో ట్రైలర్ అందర్నీ అలరిస్తోంది. ఈ సినిమాలో శ్రియా శరణ్, శర్మన్ జోషి సంగీత, నృత్య టీచర్లుగా నటించారు. నేటి తరం విద్యార్థుల మీద తల్లిదండ్రులు, గురువులు, సమాజం మోపుతున్న ఒత్తిడిని సున్నితంగా, అర్థవంతంగా, సంగీత ప్రధానంగా చెప్పే ప్రయత్నమే 'మ్యూజిక్ స్కూల్'. ఈ సినిమాలో పదకొండు పాటలున్నాయి. భారతీయ ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా ఇందులోని మూడు పాటలను, అత్యద్భుతమైన సౌండ్‌తో డిజైన్ చేశారు. అత్యద్భుతమైన ప్యాషన్‌తో ఫిల్మ్ మేకర్‌గా మారిన ఐఏయస్ ఆఫీసర్ పాపారావు బియ్యాల ఈ సినిమాను స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. యామిని ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రాన్ని హిందీ, తెలుగులో తెరకెక్కించారు. తమిళంలోకి అనువదించారు. మే 12న పీవీఆర్ ద్వారా హిందీలో విడుదల చేస్తున్నారు. అలాగే తెలుగులో దిల్‌రాజు రిలీజ్ చేస్తున్నారు.

పండగ లాంటి సినిమా



గోపీచంద్, డింపుల్ హాయతి

'లక్ష్యం', 'లౌక్యం' వంటి బ్లాక్ బస్టర్స్ తర్వాత గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ 'రామబాణం'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గోపీచంద్ సరసన డింపుల్ హయతి కథానాయికగా నటిస్తోంది. మే 5న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో హీరో గోపీచంద్ మాట్లాడుతూ,'నిర్మాత విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల ఎక్కడా రాజీ పడకుండా సినిమాకి కావాల్సిన ప్రతీదీ సమకూర్చి, సినిమాని గ్రాండ్‌గా నిర్మించారు. శ్రీవాస్‌తో 'లక్ష్యం', 'లౌక్యం' చేశాను. మూడో సినిమా చేద్దామని అనుకున్నప్పుడు 'లక్ష్యం', 'లౌక్యం'లా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చేయాలని అనుకున్నాం. దీనికి తగ్గట్టుగా భూపతి రాజా దగ్గర ఉన్న కథ వినగానే చాలా నచ్చింది. మధు, అబ్బూరి రవి కూడా ఈ కథకు చాలా హెల్ప్ చేశారు. డింపుల్ చాలా చక్కగా నటించింది. మిక్కీ జే మేయర్‌తో చేయడం ఇదే మొదటిసారి. చాలా అద్భుతమైన పాటలు ఇచ్చారు. ఇప్పటికే పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. మే 5న రామబాణం మీ ముందుకు వస్తోంది. అందరూ థియేటర్‌కి వెళ్లి చూడండి. మీ అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది' అని అన్నారు. 'గోపీచంద్, నేను సినిమా చేస్తున్నామని తెలిసినప్పటి నుంచి హ్యాట్రిక్ కాంబో అనే పాజిటివ్ వైబ్ అందరి నుంచి వచ్చింది. స్క్రిప్ట్ వర్క్, హార్డ్ వర్క్, టీం వర్క్ అన్నీ కలిపి సినిమా ఎక్స్‌ట్రార్డినరీగా వచ్చింది. ఈ సినిమా అవుట్ పుట్ చూశాక చాలా నమ్మకం కలిగింది. ఎంటర్‌టైన్‌మెంట్, సెంటిమెంట్, ఎమోషన్స్ అన్నీ అద్భుతంగా కుదిరిన సినిమా ఇది. ఈ సమ్మర్‌కి మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా అలరిస్తుంది' అని దర్శకుడు శ్రీవాస్ చెప్పారు.'గోపీచంద్ యాక్షన్‌ని ఇష్టపడే ప్రేక్షకులకు కూడా రామబాణం ఒక పండగలా ఉంటుంది. మంచి విజయం సాధిస్తుంది' అని సహ నిర్మాత వివేక్ కూచిభొట్ల చెప్పారు.

కాంబినేషన్లు నమ్ముకుంటే నష్టాలే..



బెక్కెం వేణుగోపాల్

'టాటా బిర్లా మధ్యలో లైలా' చిత్రంతో నిర్మాతగా ప్రస్థానం మొదలుపెట్టి అభిరుచి గల నిర్మాతగా పేరు తెచ్చుకున్నారు బెక్కెం వేణుగోపాల్. 'సత్యభామ, నేను లోకల్, పాగల్, ప్రేమ ఇష్క్ కాదల్, సినిమా చూపిస్తా మామ, హుషారు' వంటి విజయవంతమైన చిత్రాలతో సక్సెస్‌ఫుల్ నిర్మాతగా గుర్తింపు పొందిన ఆయన బర్త్‌డే నేడు (గురువారం).

ఈ సందర్భంగా ఆయన మీడియాతో ముచ్చటించారు.

'నిర్మాతగా బిజీగా ఉండటమే ఈ పుట్టినరోజు ప్రత్యేకత. 2006లో అక్టోబర్ 12న నిర్మాతగా నా తొలిచిత్రం 'టాటా బిర్లా మధ్యలో లైలా' విడుదలై, సక్సెస్‌ను అందుకున్నాను. అక్కడి నుంచి ఈ 16 సంవత్సరాల్లో నిర్మాతగా 12 సినిమాలు, వేరే బ్యానర్లతో కలిసి 4 సినిమాలు నిర్మించాను. దిల్‌రాజుతో నా ప్రయాణం కంటిన్యూ చేస్తాను. ఆయన జడ్జిమెంట్‌పై నాకు ఎంతో నమ్మకం ఉంది. సినిమా పరిశ్రమలో నిర్మాత పరిస్థితి ఎప్పుడూ క్లిష్ట పరిస్థితే.. సినిమా మీద నాలెడ్జ్ వున్న వాళ్లు, అనుభవం వున్న నిర్మాతలు తీసిన సినిమాల్లో సక్సెస్ రేట్ ఎక్కువ. అనుభవంతో పాటు సినిమా మీద అంకితభావం ఉండాలి. అప్పుడే నిర్మాతగా సక్సెస్ సాధిస్తారు. అయితే ప్రస్తుతం తెలుగు సినీ పరిశ్రమలో కథ కంటే కాంబినేషన్ నమ్ముకుని ఎక్కువ సినిమాలు చేస్తున్నారు నిర్మాతలు. దాని వల్ల సినిమా సూపర్‌హిట్ అయినా లాభాలు రావడం లేదు. కాంబినేషన్ నమ్ముకుని పారితోషికాలు భారీగా పెంచడం వల్ల సినిమాల బడ్జెట్ కూడా ఊహించని స్థాయికి పెరిగిపోతోంది. ప్రస్తుతం 'రోటి, కపడ, రొమాన్స్', నిర్మాత చంద్రశేఖర్ రెడ్డి, సుడిగాలి సుధీర్‌తో ఓ సినిమా, అవికాగోర్‌తో ఓ క్రేజీ థ్రిల్లర్ చేస్తున్నాం. 'విరూపాక్ష' దర్శకుడు కార్తీక్ దండుతో సినిమా చేస్తాను' అని చెప్పారు.

అరంగేట్రం.. పక్కా కమర్షియల్ చిత్రం

రోషన్, ముస్తఫా అస్కరి, శ్రీనివాస్ ప్రభన్, అనిరుధ్, పూజ, లయ, ఇందు, సాయిశ్రీ, శ్రీవల్లి, కీర్తన, సత్తిపండు, కోటేష్ మానవ తదితరులు నటీనటులుగా రూపొందుతున్న చిత్రం 'అరంగేట్రం'. మహి మీడియా వర్క్స్ బ్యానర్‌పై శ్రీనివాస్ ప్రభన్ దర్శకత్వంలో మహేశ్వరి కె. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మే 5న రిలీజ్ కాబోతున్న ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ బుధవారం ప్రసాద్ లాబ్స్‌లో జరిగింది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, 'ఇది పక్కా కమర్షియల్ మూవీ. అయితే సైకో బేస్డ్ కాన్సెప్ట్‌తో సాగుతుంది. అలాగే మంచి ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్, లవ్ స్టోరీ కూడా ఉంటుంది. వీటిని లింక్ చేసేలా క్రైమ్ ఎలిమెంట్ అందర్నీ సర్‌ప్రైజ్ చేస్తుంది. పాటలు, ఫైట్స్, కామెడీ అన్నీ ఉంటాయి. ఆరుగురు అమ్మాయిలు, ముగ్గురు అబ్బాయిల మధ్య ప్రధానంగా సాగే సినిమా. ఇందులో నేనూ నటించాను. ఒక్కొక్క క్యారెక్టర్ చాలా కొత్తగా ఉంటుంది. చిన్న సినిమానే అయినప్పటికీ మేకింగ్‌లో ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. మా సినిమాను ఆదరించండి' అని తెలిపారు. 'మా సినిమా చాలా బాగా వచ్చింది. మే 5న థియేటర్స్‌లో మీ ముందుకు వస్తున్నాం' అని నిర్మాత మహేశ్వరి.కె అన్నారు. సహ నిర్మాత విజయ లక్ష్మి మాట్లాడుతూ, 'మంచి కాన్సెప్ట్‌తో చేసిన మా సినిమాను ఆదిరిస్తారనే నమ్మకం ఉంది. తప్పకుండా మా సినిమా అందరికీ నచ్చుతుంది' అని చెప్పారు. రోషన్ మాట్లాడుతూ, "విరూపాక్ష' సినిమాలో లాగానే ఇందులోనూ డిఫరెంట్ రోల్ చేశాను. సినిమా అలరిస్తుంది' అని తెలిపారు.



'అరంగేట్రం' చిత్ర బృందం

మదర్‌థెరిస్సా అండ్ మీ విడుదలకు సిద్ధం

'మదర్ థెరిస్సా అండ్ మీ' శక్తిమంతమైన ఈ కథ, ఆశ, కరుణ, ప్రేమలతో సమ్మిళితమైన ముగ్గురు అసాధారణ మహిళల జీవితమని మేకర్స్ తెలిపారు.

తాజాగా ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ను చిత్ర బృందం రిలీజ్ చేసింది. విడుదలైన అతి తక్కువ సమయంలోనే ఈ చిత్ర ఫస్ట్‌లుక్ సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. ఈ చిత్రం ఇంగ్లీష్, హిందీలో విడుదలై తరువాత స్పానిష్‌లో అనువాదం చేశారు.

'క్రీ వెస్టన్', 'మిలియన్స్ కెన్ వాక్' వంటి చిత్రాల దర్శకుడు కమల్ ముసలే ఈ సినిమాను తెరకెక్కించారు. ఇందులో ఇక తన పాత్ర కవిత గురించి బనితా సంధు మాట్లాడుతూ, 'నిజ జీవితంలో కవిత పాత్రకు నాకు చాలా దగ్గరి పోలికలు ఉన్నాయి. కవిత తనలో తాను వెతుక్కునే అమ్మాయి' అని తెలిపారు.

మదర్ థెరిస్సా పాత్రలో నటించిన జాక్వెలిన్ ఫిట్జి-కోర్నాజ్ మాట్లాడుతూ, 'ఈ చిత్రం క్రౌడ్ ఫండింగ్ ద్వారా రూపొందించారు. విడుదల తర్వాత ఈ చిత్రానికి వచ్చే లాభాలను అనాథాశ్రమాలకు, ఆరోగ్యం, విద్య వంటి సంక్షేమశాలలకు అందజేస్తాం' అని అన్నారు. క్రీ వెస్టన్ మూవీస్, లెస్ ఫిల్మ్స్ డు లోటస్, కవితా థెరిస్సా ఫిల్మ్ బ్యానర్‌పై సంయుక్తంగా నిర్మితమైంది. ఈ సినిమాలో బనితా సంధు, జాక్వెలిన్ ఫ్రిట్జి-కోర్నాజ్, దీప్తి నావల్ ప్రధాన పాత్రల్లో నటించారు. సినీపోలిస్, పెన్ మరుధర్ ఈ చిత్రాన్ని దేశవ్యాప్తంగా మే 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.



బనితా సంధు

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.